ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, ఆగస్టు **11, 2009**

**13** వ శా. స. II స. వాల్యూం -- III నంబరు -- 1

శక సంవత్సరము – **1931,** శ్రావణం – **20**

**TUESDAY, THE 11th AUGUST, 2009**

13 L.A. II S. VOL-- III No. - 1

*20 - Sravan, 1931 - S.E.*

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి పై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )
(రెండవ సమావేశము : పదమూడవరోజు)

మంగళవారము, ఆగస్టు **11, 2009**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   (వాయిదా తీర్మానముల గురించి)
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
3. సభా కార్యక్రమము
   (శాసనసభలో మీడియాపై ఆంక్షలు విధించడం గురించి)
4. ప్రభుత్వ తీర్మానము
   తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి
5. సభా కార్యక్రమంఞ
   (తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ ఎత్తివేయటానికి సంబంధించి)
6. ప్రభుత్వ తీర్మానము
   (ప్రతిరోజూ ప్రధాన ప్రతిపక్షం సభా కార్యక్రమాలకు అంతరాయం కల్గించడాన్ని ఖండిస్తూ)
7. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)(అనుబంధము-1)
8. జీరో అవర్
9. లఘు చర్చ
   నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి(మంత్రిగారి జవాబు)
   (కొనసాగింపు)
10. వివరణ
   (రాష్ట్రంలో ప్రతికూల రుతుపవనాల పరిస్థితిపై గౌ.ముఖ్యమంత్రిగారి వివరణ)


....

## సభా కార్యక్రమము
## (వాయిదా తీర్మానముల గురించి)

MR. SPEAKER: First, let me read out the notices given for Adjournment Motions.

1) **An Adjournment Motion given notice of by Sri Dr. Nagam Janardhan Reddy Garu and others regarding "Alleged imposition of Restrictions on media in Assembly."**

2) **An Adjournment Motion given notice of by Sri B. Satyananda Rao Garu and others regarding "Need to bring pressure on the Central Government to stop illegal constructions of projects at Babli by the Maharastra Government."**

3) **An Adjournment Motion given notice of by Sri E. Rajender Garu and others regarding "Alleged imposition of Restrictions on media by the Government in the premises of Legislative Assembly."**

4) **An Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu and others regarding "Alleged increase in the activities of Terrorist Organizations in and around Hyderabad and the return of Badminton players from England."**

All the above Adjournment Motions have been disallowed.

**(At this juncture, Telugu Desam Party Members stood up from their seats and started pleading with the Chair to allow the Adjournment Motion given by them)**

MR. SPEAKER : You can not question the decision of the Chair. బి.ఎ.సి. మీటింగులో స్పష్టంగా ఏం నిర్ణయాలు తీసుకుంటున్నామో చెప్పడం జరిగింది. ఏదైతే హౌసులో డిస్కషన్ పెట్టబోతున్నామో అది ఫంక్షనింగ్ ఆఫ్ ద హౌస్‌లో మెన్షన్ చేయండి. It will be clarified

(పత్రికా స్వేచ్ఛను కాపాడండి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి, ప్రజాస్వామ్యమా నియంతృత్వమా, మూడో కన్నును మూస్తున్న ప్రభుత్వం, అసెంబ్లీయా వైఎస్ జాగీరా – అని నినాదాలు రాసిన ప్లకార్డులను చూపిస్తూ ప్రతి పక్షాలకు చెందిన పలువురు సభ్యులు తమ తమ స్థానాలను విడిచి ముందుకు వచ్చి నినాదాలు చేయసాగేరు.)

**MR. SPEAKER : Question No. 519 (111).**

**(Amidst Interruptions, the Minister started reading the answer)**

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

సుబాబుల్ రైతులకు సహాయం

ప్రశ్న నెం.**111(519)**

**Sri Devineni Uma Maheswara Rao(Mailavaram),Sri Sreeram Rajagopal(Jaggayyapeta)** - Will the Minister for marketing and Ware Housing, be pleased to state:

a) Whether there is any proposal with the Government to establish Paper Industry in Nandigama Region where Subabul is being cultivated on a large scale.
**b)** The steps being taken by the Government to provide assistance to Subabul Ryots who are facing severe hardships?

**MINISTER FOR MARKETING (SRI DAMODAR RAJA NARASIMHA):**

a) No Sir.
b) The Subabul is a notified commodity under Section-3 of the Markets Act, 1966 and trade is being regulated as per the said Act.

The following steps are taken.

i) To identify operationally convenient dumping yards on available Agriculture Marketing Committees/Government/Private Lands on lease basis.
ii) Establishment of Weighbridges wherever necessary.
iii) Strengthening of flying/vigilance squads to eliminate leakages, if any and to ensure fairness of the transactions.

('మీడియాపై ఆంక్షలు ఎత్తివేయాలి ' అంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగేరు.)

MR. SPEAKER: I think you should realize about what you are doing. It is not proper. This behaviour is not proper. This is not the way. It is clearly against the rules. I will not allow such things to happen here. I am very clear on this. Rules are very clear on this and conventions are very clear on this. If you want to continue like this, it is left to you. But I do not allow such things to happen in this House.

## సభా కార్యక్రమము
## (శాసనసభలో మీడియాపై ఆంక్షలు విధించడం గురించి)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారేదైనా ప్రస్తావించదలచున్న విషయం వుంటే తమతో మాట్లాడి టైము తీసుకుని పర్మిషన్ తీసుకుని వారు మెన్షన్ చేయవచ్చు. కాని తాము అడ్జర్నుమెంటు మోషన్ను డిసెలవ్ చేశాక కూడా సభ నడవటానికి వీలు లేని వాతావరణాన్ని కల్పిస్తున్నారు. దీని అర్థం ఏమిటంటే వారికి ప్రజా సమస్యల చర్చకు గాని, వాటి పరిష్కారానికి గాని ఆసక్తి లేదు. వారి ఉద్దేశ్యం స్పీకరు గారిని అదిలించో, బెదిరించో బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రయత్నం తప్ప వేరొకటి కానే కాదు. ప్రజాస్వామ్య చరిత్రలో ఎక్కడా స్పీకరు ఇచ్చిన రూలింగును ఇలాగ ఒక అడ్జర్నుమెంటు మోషను ద్వారా క్వశ్చన్ చేసే సంప్రదాయం గాని, సందర్భంగాని ప్రజాస్వామ్య దేశాలలో ఎక్కడా లేదు. అలాంటిది అన్నీ తెలిసి కూడా కేవలం స్పీకరు గారిని బ్లాక్‌మెయిల్ చేయాలనే లక్ష్యం పెట్టుకుని ప్రజా సమస్యలు ప్రస్తావన రాకుండా వుండాలని వారి ప్రయత్నం. మూడవది, వర్షం రాకుండా వుండాలని కోరుకున్నారు. చినుకులు పడుతున్నాయి. అదొక బాధ. ఈ బాధలన్నిటితో కూడి ఇలాంటి ప్రదర్శన చేస్తున్నారు. వారికి సభ నడిపించాలన్న ఉద్దేశ్యం లేకపోయినా, గవర్నమెంటుకి ప్రజా సమస్యల ప్రస్తావన, గవర్నమెంటుకి బిజినెస్ తీసుకోవాల్సిన అవసరమూ ఉన్నాయి. వారిని సహకరించమని కోరుతున్నాను. లేదా నిరశన తెలియజేసి, బయట ఏ ప్రదర్శన చేసుకుంటారో అది చేసుకోవచ్చును.

MR. SPEAKER: No protest is allowed on this. No protest is allowed on Speaker's ruling. Once I disallowed the Adjournment Motion there will not be any protest on that.

SRI NAGAM JANARDHAN REDDY(Nagarkurnool): Sir, we are not protesting. We only want to make a submission.

MR. SPEAKER: You can not have your Members standing around you, when asking for a submission.

**(Telugu Desam Party Members who were standing, then resumed their seats)**

MR. SPEAKER: Ashok Gajapathi Raju garu, what is your submission?

SRI P ASHOK GAJAPATHI RAJU(Vizianagaram): Sir, I would like to draw your attention to Page No.1083 of Kaul and Shakdhar, which says that " Press is the standing vehicle for the dissemination of public opinion. It is again the press which is a popular medium that conveys to the people….

MR. SPEAKER: Raju garu, one minute. I had very clearly disallowed the Adjournment motions given to me. It is Speaker's decision and I need not give any

reason for that. You can raise this issue when there is going to be a discussion in the House about the functioning of the House. At that time, this topic can be taken up. You have personally met me and explained about the whole thing. I said I will certainly look into the matter. The Leader of the Opposition had written a letter to me and I am also going to give reply on that. Once a decision was taken to discuss about the same during the discussion on the procedures to be followed in the House, there is no reason why you should insist on this now. I think I have made myself very clear on this.

ఉ.8.40

SRI P ASHOK GAJAPATHI RAJU : Sir, since you have asked me to discontinue about Parliament and Press angle, with an assurance that it can be explained later, I would like to draw your attention to page No.122 on Parliamentary Functions. It says that "the Speaker has only those powers which are given to him by the House or the Rules. He can not start a new procedure on his own."

SRI DANAM NAGENDER: Sir, he is questioning the ruling of the Speaker.

SRI P ASHOK GAJAPTHI RAJU: © ★★

**(Protests from Treasury Benches)**

MR. SPEAKER: One minute.

SRI P ASHOKA GAJAPTHI RAJU : Sir again it says " The Speaker's supreme authority inside the House is based on his capacity to inspire Members confidence about his sincere efforts to give rulings to the best of his ability and judgement, uninfluenced by passion or prejudice unwearied by their impact on his personal ambition. All the powers vested in him are intended to enable him to ensure the smooth functioning of the House. In no case, would it be justified for the Speaker to use his power arbitrarily or in such a manner as to prevent the House from functioning. "Sir, my submission here is…

MR. SPEAKER : Kindly take your seat. Kindly refer to Page No.515. I would also like to appraise you about some more rules.

© Expunged as ordered by the Chair.

SRI P ASHOKA GAJAPATHI RAJU : Sir, it is the people who have elected us as representatives of this augustHouse. It is their right to know ★★as to what is happening in this august House. ★★

**(Loud protests from Treasury Benches)**

MR. SPEAKER : One minute. I would also like to draw your attention to Page No.515…

**(At this Juncture, amidst protests, Sri P Ashoka Gajapathi Raju tried to quote a procedure from the Book on Parliamentary Practices)**

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఉదయం రాగానే మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ని డిజ్ అలౌచేసినట్లు ప్రకటించారు. డిజ్ అలౌ చేసిన తరువాత, స్పీకర్ గారి రైట్స్‌ని వారు ఎక్సర్‌సైజ్ చేయడం పై Can there be a discussion on that? Sir, I want ruling on that. Sir, here I am quoting from the book of Sri PC Malhotra, Page No.120, pertaining to Rulings of the Speaker. It says that "**a Member who protests against the rulings of the Speaker commits contempt of the House and the Speaker.**" నేను ఒకటే అడుగుతున్నాను. మీరు డిస్కషన్ అలౌ చేశారు, కాబట్టే నేను దీన్ని కోట్ చేశాను. లేకపోతే నేను లేచి నిలబడడం కానీ, మాట్లాడడం కానీ ఉండదు. Sir, in this Hosue, the ruling of the Speaker is final one. ఇంకేమైనా ఉంటే Members got the options. They can come in a different form అంతేకానీ డిజ్ అలౌ చేసిన తరువాత, మీ రూలింగ్ పై మరలా డిబేట్ గానీ, వేరే చర్చ గానీ ఉండకూడదు. మేము వ్యతిరేకిస్తున్నాము.

MR. SPEAKER : Here, I would like to draw the attention of the House to Page No.515 of Kaul and Shakdhar, which says that " When the Speaker withholds his consent on moving of the adjournment motion in his chamber, it is neither obligatory to read out the motion to the House, nor give the reason for refusing his consent. After the Member is informed of the Speaker's decision to withhold the consent, no question is permitted to raise in the House either on the subject matter of the notice or the reason for disallowing thereof. However, if a Member would like to make a submission to the Speaker to reconsider his decision, he can do so either in person to the Speaker in his Chamber or later during the day, or submitting a written representation to the Speaker in that behalf."

Therefore, it is very clear. I have already taken a decision. I need not explain the reasons to the House or need not supposed to read them in the House. Inspite of that, I read them in the House, because the people of the State have to know as to what decisions have been taken here. But I allow a discussion on this, when the procedures to be followed in the House are going to be discussed. We have been deviated enough. Now, it is Question Hour.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): But Sir, derogatory remarks were against the Chair. Those words should be expunged. During the previous Assembly also they did like that.

**MR. SPEAKER: No. That will not go into record. That will not go into record.**

SRI AKBARUDDIN OWIAISI : Sir, Hon'ble Raju Saab, used certain words which are objectionable. Sir, he used the words ★★ Sir, these words can not be used against the Chair. Sir, it became a regular habit with the main opposition. Sir, during previous Assembly also they did like that. During the previous Assembly, they had moved a No-Confidence Motion against the Speaker. Yesterday also they made remarks against the Deputy Speaker. It became a habit with them. Sir, the Leader of the Opposition was Chief Minister for 9 years. He should educate his party Members on addressing the Chair.

ఉ.8.50

MR. SPEAKER: They will not be part of the record especially what Mr. Raju said on the Speaker. Other things will be part of the record.

Let us now go into Question Hour. Question No. 519.

(At that juncture Dr. Nagam Janardhan Reddy was on his legs attempting to speak)

(INTERRUPTIONS)

MR. SPEAKER: No. No. That is enough. People are watching about what is happening. It will not be allowed.

(అంతరాయం )

ప్రశ్న. 519. ఉమామహేశ్వర్ గారూ, ...... నో ... నో ఐ విల్ నాట్ ఎలవ్. దటీజ్ ఇనఫ్ .

( తెలుగు దేశం సభ్యులు అందరూ తమ తమ స్థానాలలో నిలబడి ' ' పత్రికా స్వేచ్ఛను కాపాడాలి' , ఇది ' ప్రజాస్వామ్యమా? నియంతృత్వమా? ' అనే ప్ల కార్డులను ప్రదర్శించారు . )

(అంతరాయం )

You are not serious about functioning of the House. You don't want to discuss the public issues. You don't want Question Hour. There is nothing I can do. Members

are the custodians of the time here. You don't want to use it properly. It is nothing I can do about it.

ఈ హౌస్‌లో ఈ విధంగా చేయడం మంచిది కాదు. ఈ సభలో చర్చించ వలసిన అంశాలు చాలా వున్నాయి. ప్రతి రోజూ యిలా చేయడం మంచి పద్ధతి కాదు. I appeal to all of you. ఈ హౌస్‌ను సజావుగా సాగనీయాలి. ప్రజా సమస్యల చర్చకు యిది వేదిక. ఈ వేదిక ప్రజా సమస్యల కోసం వున్నది. హౌస్ లో ఈ విధంగా చేయడం మంచిది కాదు. You don't want to discuss the public issues.

శ్రీ ఇ. రాజేందర్ (హుజూరాబాద్): అధ్యక్షా, మా అభిప్రాయాన్ని తెలిపేందుకు మాకు అవ కాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్ : అభిప్రాయాలన్నిటిపై చెప్పేటందుకు కుదరదండీ. ప్లీజ్ కూర్చోండి I have made it amply clear. No more discussion will be allowed. I am very clear about the rules. I am very clear about the conventions.

( తెలుగు దేశం సభ్యులందరూ పోడియంలోకి వచ్చి నిలబడి ' పత్రికా స్వేచ్ఛను కాపా డండి,' 'ఇది ప్రజాస్వామ్యమా? నియంతృత్వమా? 'అంటూ నినాదాలు చేయసాగారు. )

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నేను క్లియర్‌గా రూల్స్, రెగ్యులేషన్స్, పొజిషన్ ,ప్రొసీజర్సును చెప్పాను. ప్రతి రోజూ హౌస్‌ను నడవనీయకుండా ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదు. You have to be a very reasonable Opposition. You have to be a constructive Opposition. We can't run the House like this. First Hour Question Hour. మెంబర్స్ అవర్ దీనిని ఈ విధంగా ప్రతి రోజూ చేయడం మంచి పద్ధతి కాదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రభుత్వానికి ప్రజలకు జవాబుదారీ తనం వుంది. ఇవేళ ముఖ్య మంత్రి గారు ...................

(అంతరాయం )

MR. SPEAKER: I appeal to you. Take your seats. Let the Question Hour go on. Please take your seats. No opportunity will be given. I have already given the opportunity to your Deputy Leader. No more opportunity will be given. Let the Question Hour go on. I appeal to you. Don't waste time of the House. Please, ఈ హౌస్‌ను సజా వుగా నడవనీయండి. ప్రజా సమస్యలు చర్చించడానికి దీనిని వేదికగా చేసుకోండి. ప్రజా సమస్యలు చర్చించకుండా వుంటే ప్రజలు మనని క్షమించరు. ఈ వేదిక ప్రజా సమస్యలను చర్చించేందుకే వుంది. It is not for other aspects. క్వశ్చనవర్ మెంబర్స్ అవర్. ప్లీజ్ టేక్ యువర్ సీట్స్. క్వశ్చనవర్ అన్నిటికంటే ముఖ్యం దీనిని యిలా చేయడం మంచిది కాదు. ఎన్ని సార్లు అపీల్

చేసినా కూడా మీరు ఈ విధంగా హౌస్‌ను నడవనీయకుండా వుంటే, there is no alternative. We have to see that the Question Hour goes on.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రభుత్వం ప్రజలకు సంజాయిషీ , ప్రభుత్వానికి ప్రజలపై బాధ్య తున్నది. ఇవ్వాళ రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై శాసన సభలో ఒక ప్రధానమైన ప్రకటన చేయాలని కూడా ప్రభుత్వం తయారుగా వున్నది. ముఖ్యమంత్రి గారు తమ అనుమతి కూడా కోరారు.

అధ్యక్షా, ప్రతి నిత్యం కూడా హౌస్‌లో బిజినెస్ జరగకుండా చేస్తూ, మేం చెప్పినట్లే జరగాలి అనే మొండి వైఖరి ప్రదర్శించి, లక్షలాది రూపాయల ప్రజా ధనాన్ని ప్రతిపక్షాల వారు దుర్వినియోగం చేయడమే కాకుండా, ప్రజా సమస్యలు చర్చకు కూడా రానీయకుండా అడ్డుతగులుతున్న టువంటి సభ్యులను సభనుంచి బయటకు పంపవలసిందిగా కోరుతూ నేను ఈ మోషన్ మూవ్ చేస్తున్నాను.

## ప్రభుత్వ తీర్మానము

## తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

Speaker sir, with your permission, I beg to move:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for three days – today, tomorrow and day after tomorrow.

01. Sri Vooke Abbaiah
02. Sri N. Ananda Babu
03. Smt. D. Anasuya
04. Smt. A. Annapurna
05. Sri P. Ashok Gajapathi Raju
06. Sri Ambati Brahmanaiah
07. Sri V. Chander Rao
08. Sri Ravula Chandra Sekar Reddy
09. Sri Errabelli Dayakar Rao
10. Sri K. Dayakar Reddy
11. Sri B. Durga Prasada Rao
12. Sri Bojjala Gopala Krishna Reddy
13. Sri G. Govardhan
14. Sri M. Hanumanth Rao
15. Sri K. Harishwar Reddy
16. Smt. H. Hemalatha
17. Sri G. Jaipal Yadav
18. Dr. Nagam Janardhan Reddy
19. Sri V. Jogeswara Rao
20. Sri G. Kamalakar
21. Sri Payyavula Keshav
22. Sri M. Kishan Reddy

23. Smt. K. Lalitha Kumar
24. Sri P. Mahender Reddy
25. Sri B. Masthan Rao
26. Sri K. Meenakshi Naidu
27. Sri Gali Muddukrishnama Naidu
28. Sri G. Nagesh
29. Sri K. Narayana Reddy
30. Sri D. Narendra Kumar
31. Sri M. Narasimhulu
32. Sri Ch. Prabhakar
33. Sri T. Prabhakar Rao
34. Sri T. Prakash Goud
35. Sri R. Prakash Reddy
36. Sri P. Pulla Rao
37. Sri Palle Raghunatha Reddy
38. Sri S. Rajagopal
39. Sri V. Ramakrishna Babu
40. Sri K. Ramakrishna
41. Sri Ch. Ramakotaiah
42. Sri L. Ramana
43. Sri J. Ramanna
44. Sri T.V. Rama Rao
45. Sri Chandana Ramesh
46. Sri Ch. Ramesh
47. Sri G. Ramanaidu
48. Sri K.S. Ratnam
49. Sri P. Ramulu
50. Sri A. Revanth Reddy
51. Smt. Seetha Dayakar Reddy
52. Sri V.V. Siva Rama Raju
53. Sri S. Soma
54. Sri K. Sreedhar
55. Sri Y Srinivasa Rao
56. Sri Pocharam Srinivas Reddy
57. Smt. Suman Rathod
58. Smt. A. Uma Madhava Reddy
59. Sri Devineni Uma Maheswara Rao
60. Smt. T. Vanita
61. Dr. P. Venkata Rathnaiah
62. Sri G. Venkata Seeta Ramanjaneyulu
63. Sri S. Venkata Veeraiah
64. Sri M. Venkateshwara Rao
65. Sri Ch. Vijaya Ramana Rao

I have moved the Motion requesting the House to suspend these Members for three days, but I leave it to the discretion of the Hon'ble Speaker. I can't go against wishes of the Hon'ble Speaker. My proposal is for three days – today, tomorrow and day-after-tomorrow. Otherwise, we can't go on like this wasting public money every day without transacting any business.

MR. SPEAKER: Motion moved. The question is:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for the day."

01. Sri Vooke Abbaiah
02. Sri N. Ananda Babu
03. Smt. D. Anasuya
04. Smt. A. Annapurna
05. Sri P. Ashok Gajapathi Raju
06. Sri Ambati Brahmanaiah
07. Sri V. Chander Rao
08. Sri Ravula Chandra Sekar Reddy
09. Sri Errabelli Dayakar Rao
10. Sri K. Dayakar Reddy
11. Sri B. Durga Prasada Rao
12. Sri Bojjala Gopala Krishna Reddy
13. Sri G. Govardhan
14. Sri M. Hanumanth Rao
15. Sri K. Harishwar Reddy
16. Smt. H. Hemalatha
17. Sri G. Jaipal Yadav
18. Dr. Nagam Janardhan Reddy
19. Sri V. Jogeswara Rao
20. Sri G. Kamalakar
21. Sri Payyavula Keshav
22. Sri M. Kishan Reddy
23. Smt. K. Lalitha Kumar
24. Sri P. Mahender Reddy
25. Sri B. Masthan Rao
26. Sri K. Meenakshi Naidu
27. Sri Gali Muddukrishnama Naidu
28. Sri G. Nagesh
29. Sri K. Narayana Reddy
30. Sri D. Narendra Kumar
31. Sri M. Narasimhulu
32. Sri Ch. Prabhakar
33. Sri T. Prabhakar Rao
34. Sri T. Prakash Goud
35. Sri R. Prakash Reddy
36. Sri P. Pulla Rao
37. Sri Palle Raghunatha Reddy
38. Sri S. Rajagopal
39. Sri V. Ramakrishna Babu
40. Sri K. Ramakrishna
41. Sri Ch. Ramakotaiah
42. Sri L. Ramana
43. Sri J. Ramanna
44. Sri T.V. Rama Rao
45. Sri Chandana Ramesh
46. Sri Ch. Ramesh
47. Sri G. Ramanaidu
48. Sri K.S. Ratnam
49. Sri P. Ramulu
50. Sri A. Revanth Reddy
51. Smt. Seetha Dayakar Reddy
52. Sri V.V. Siva Rama Raju
53. Sri S. Soma
54. Sri K. Sreedhar
55. Sri Y Srinivasa Rao

56. Sri Pocharam Srinivas Reddy
57. Smt. Suman Rathod
58. Smt. A. Uma Madhava Reddy
59. Sri Devineni Uma Maheswara Rao
60. Smt. T. Vanita
61. Dr. P. Venkata Rathnaiah
62. Sri G. Venkata Seeta Ramanjaneyulu
63. Sri S. Venkata Veeraiah
64. Sri M. Venkateshwara Rao
65. Sri Ch. Vijaya Ramana Rao

(PAUSE)

The Motion was carried and the Members were suspended from the service of the House for the day.

MR. SPEAKER: I request the Members suspended to leave the House.

ఉ.9.00

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు గౌరవసభాపతి పోడియంవద్ద మరియు వెల్‌లో నిలబడి "ప్రజాస్వేచ్ఛను కాపాడాలి", "సభ్యుల హక్కులను కాపాడాలి", "ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి", "ప్రజాస్వామ్యాన్ని రక్షించండి", "పత్రికా స్వేచ్ఛను కాపాడాలి" అని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినదించారు.)

(ఈ సందర్భంగా గౌరవసభాపతి ఆదేశాలమేరకు మార్షల్స్ సభలోపలకు ప్రవేశించి తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు ఒక్కొక్కరినే సభనుండి వెలుపలికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా గౌరవసభ్యులు "ప్రభుత్వ దౌర్జన్యం అరికట్టాలి" అని నినదించారు. శ్రీ కె. రామకృష్ణ, వెంకటగిరి శాసనసభ్యులు ఈ సందర్భంగా మైక్‌ను విరిచేశారు.)

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు అందరూ సభనుండి వెలుపలకు వెళ్లినప్పటికీ శ్రీ పి. కేశవ్ సభలోనే నిలబడి ఉన్నారు. గౌరవసభ్యుని చుట్టూ మార్షల్స్ నిలబడి ఉన్నారు. గౌరవసభాపతి మైక్ ఇవ్వనప్పటికీ శ్రీ పి. కేశవ్ మాట్లాడసాగారు.)

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): ఒక చిన్న సబ్‌మిషన్ సర్, సభలో లేని వ్యక్తులను ఎట్లా సస్పెండ్ చేస్తారు సర్? సర్, ఇక్కడ మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోవచ్చా? సభలో లేని వ్యక్తులను ఎట్లా సస్పెండ్ చేస్తారు? ఇదేమైనా రోశయ్యగారి జాగీరా? Speaker Sir, you have to come to the rescue of the Member. స్పీకర్ సర్, రోశయ్యగారి జాగీరు కాదు సర్. సభలో లేని వ్యక్తులను సస్పెండ్ చేస్తే you have to come to the rescue. ఇది రోశయ్యగారి జాగీరు కాదు సర్, చెప్పండి సర్. Now only I am coming to the House. How can I be suspended? Sir, I am not in the House. When I am not in the House, the Government has no right

to suspend me. How can I be suspended? స్పీకర్ సర్, ఈ దుర్మార్గాన్ని మీరు చూస్తూ కూర్చున్నదానికి నేను నిరసన తెలియచేస్తున్నాను. ఈ దుర్మార్గ ప్రభుత్వాన్ని మీరు కూడా కాపాడు తున్నారు. ఈ వైఖరికి నిరసనగా ఈ సభనుండి నేను బయటకు పోతున్నాను.

(ఈ సందర్భంగా గౌరవసభ్యులు శ్రీ పి. కేశవ్ సభనుండి వెలుపలికి వెళ్లారు.)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, సభకు ఒక నియమావళి ఉన్నది. వాటిని అనుసరించి సభను జరుపుకోవటం క్షేమకరం, శ్రేయోదాయకం. ప్రతి ఒక్కరూ దానినే వాంఛిస్తారు. ఆవిధంగా చేయ కుండా సభ ప్రారంభం కాగానే ప్రతి నిత్యం సభా సాంప్రదాయాలను ప్రక్కనపెట్టి, స్పీకర్‌గారి డైరెక్ష న్స్‌ను ఖాతరు చేయకుండా నేరుగా వివాదానికి దిగటం, వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ సభా కార్యక్రమాలకు భంగం కలిగిస్తున్నారు. అంతేకాకుండా ఒకానొక గౌరవసభ్యుడు శ్రీ కె. రామకృష్ణ , వెంకటగిరి శాసనసభ్యులు మైక్‌ను కూడా విరిచేశారు. మనకు ఉన్న బిజినెస్ రూల్స్‌లో రూల్ నంబ ర్.351, పేజ్ నంబర్.132ను తమరు ఒక్కసారి చూడమని కోరుతున్నాను, "The Speaker shall have power to regulate the conduct of business in the Assembly in all matters not specifically provided for in the Constitution, or the rules." అదేవిధంగా రూల్ నంబర్.365, పేజ్ నంబర్.134 కూడా ఒక్కసారి చూడమని కోరుతున్నాను, "When a Member deliberately causes damage to the property of the House, the value thereof as determined by the Speaker or an Officer authorized by him shall be recovered from the Member." నేను ఈ ప్రొవిజన్‌క్రింద సంబంధిత గౌరవసభ్యునినుండి ఆ మైక్ రిపేర్‌కు సంబంధించిన ఛార్జెస్ లేక డ్యామేజ్ ఛార్జెస్‌ను రికవర్ చేయాలని కోరుతూ సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

MR. SPEAKER: I will take a decision on that.

## సభా కార్యక్రమము

## (తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ ఎత్తివేయటానికి సంబంధించి)

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, మీద్వారా ఒక విషయం మనవిచేస్తున్నాను. మీడియాపై నియంత్రణ జరుగుతోంది. మీరేమో నియంత్రణ ఉండటంలేదని చెబుతున్నారు.

ఉ. 9.10

మిస్టర్ స్పీకర్: రాజేందర్‌గారూ, రూల్ పొజిషన్ మరియు నేను తీసుకున్న నిర్ణయాన్ని క్లియర్‌గా ఎక్స్‌ప్లెయిన్ చేసి చెప్పాను. మీకు మాట్లాడటానికి అవకాశం కూడా ఇస్తానని చెప్పాను. ప్రొసీజర్స్‌గురించి మనం డిస్కస్ చేసే రోజు మీకు అవకాశం ఇస్తాను. దీనిపైన మీరు అప్పుడు రియాక్ట్ అవ్వండి. Why I have taken that decision అనేది మీకు చెప్పవలసిన అవసరం లేదు. In spite of that, హౌస్‌కు మరియు ప్రజలకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నాను కాబట్టి తప్ప

కుండా ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను. బి.ఎ.సి.లో తీసుకునే ప్రతి నిర్ణయం మీకు ఎక్స్‌ప్లెయిన్ చేసి తీసుకోవటం జరుగుతోంది. Please don't go into all those details. If you want to talk in relevance to the present issue, please talk.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, రూల్స్ అన్నీ నాకు తెలియవు. అందరినీ కన్‌సల్ట్‌చేసి నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. Mood of the House పరిగణనలోకి తీసుకోకపోవటం చాలా బాధాకరం. పార్లమెంట్, అసెంబ్లీలకంటే ప్రజాస్వామ్య విలువలు వర్ధిల్లే స్థానం ప్రజాస్వామ్య వ్యవస్థలో మరొకటి ఉండదు. ఆ పవిత్రమైన కర్తవ్యాన్ని నిర్వహించే బాధ్యత మీ భుజాలపైన ఉన్నది. మా సభ్యుల స్వేచ్ఛను గౌరవించడమంటే మమ్మల్ని ఎన్నుకున్న ప్రజలను కాపాడటమే. మీరే మా స్వేచ్ఛను కాపాడకపోతే ఎవరు కాపాడతారు? ఈరోజు పాలక పక్షం ప్రతిపక్షానికి చెందిన వారందరినీ బయటకు పంపించి సభను నడుపుకోవటం హుందాగా ఉండదు.

ఉ.9.20

రెండోది, దీని వెనుక ఉన్న సమస్యల మీద నిన్ననే మనం మాట్లాడాము కాబట్టి టీ విరామ సమయంలో మీరు అన్ని పార్టీల శాసనసభ పక్ష నాయకులను సంప్రదిస్తామని మీరు ఒక మాట చెబితే అందరూ కూర్చొనేవారు. దయచేసి ఇప్పటికైనా ఆ పని చేయాలని కోరుతున్నాను. అంతేగాక, ప్రతిపక్ష సభ్యులను ఒక రోజు కాకుండా మూడు రోజులు సస్పెండ్ చేయడం భావ్యం కాదు.

మిస్టర్ స్పీకర్ : రాజేందర్ గారూ, ఒక్క రోజుకే సస్పెండ్ చేయడం జరిగింది.

శ్రీ ఈటెల రాజేందర్ : దయచేసి ఇప్పటికైనా ఆ సభ్యుల సస్పెన్షన్‌ను ఎత్తివేసి సభను సజావుగా నడిపించాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని తమరిద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి.మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, ప్రతి రోజూ మనం శాసనసభ నిర్వహణ పద్ధతి చూస్తున్నాం. ఇవాళ సజావుగా చర్చలు జరగాలి, ప్రభుత్వంనుంచి సమాధానాలు రావాలనే పాయింట్‌తో నూటికి నూరు పాళ్లు నేను ఏకీభవిస్తున్నాను. ఈరోజు సభలో కరవుపై చర్చ జరగాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా సభలో సజావుగా చర్చ జరగాలనే ఉద్దేశంతో సీపీఐ, సీపీఐ(యం) పార్టీలు వాయిదా తీర్మానాలను ఇవ్వలేదు. కానీ, ఇవాళ పత్రికా స్వాతంత్ర్యానికి, మీడియాకు సంబంధించిన సమస్యలు తమరికి తెలియనివి కావు. వారి ............

మిస్టర్ స్పీకర్ : మల్లేష్‌గారూ, ఒక్క నిమిషం. మీడియాకు సంబంధించినవారు నన్ను రెగ్యులర్‌గా కలుస్తున్నారు, వారి సమస్యలను చర్చిస్తున్నారు. అవి పరిష్కారమవుతున్నాయి. ఆ విషయాలను మీరు చెప్పాల్సిన అవసరం లేదు. I know my responsibility as a Speaker. On what has to be done, I will take a decision. నేను క్లియర్‌గా చెప్పాను. దానిలోకి వెళ్లవలసిన అవసరం లేదు.

శ్రీ జి.మల్లేష్ ః అధ్యక్షా, సభా సమయం ఈ విధంగా వృథా అవుతున్నప్పుడు మీరు అందరినీ పిలిచి పది నిమిషాలు మాట్లాడాలి. టీ విరామంలో ప్రతిపక్ష పార్టీల శాసనసభా పక్ష నాయకులను పిలిచి, వారితో సంప్రదించి వారిని కూడా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటే బాగుంటుంది. ఇప్పటికైనా మీరు ఆ పని చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ ః బీఏసీలో తీసుకున్న నిర్ణయాలను మీకు వివరించడం జరిగింది. ఆ నిర్ణయాలు ఎందుకు తీసుకున్నామో స్పష్టంగా కూడా వివరించడం జరిగింది.

శ్రీ జి.మల్లేష్ః కరవుమీద చర్చ జరిగే సమయంలో వారు కూడా సభలో ఉంటే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ ః కరవుమీద మాట్లాడడానికి ముఖ్యమంత్రిగారు నాకు రెక్విజిషన్ పెట్టారు. He wants to make a statement. వారి నుంచి లెటర్ వచ్చింది. ఇంకా చాలా ముఖ్యమైన అంశాలు చర్చకు ఉన్నాయి. Let us go to the subject.

SRI AKBARUDDIN OWAISI : Hon'ble Speaker. I would like to straight the record first about live telecast or press media or media point every thing. This issue was discussed in BAC and a few decision have been taken and they were brought to the notice of all the political parties. In that BAC, TDP and all other parties were present and all parties agreed upon and said 'OK'. What was said was that this would be continued for fifteen days. After fifteen days, we all will come back and review. This was decided. It is not that the decision is taken by the Chair. It was decided and it was agreed upon by all political parties. Now, the major Opposition Party and other political parties are making a hue and cry and they are playing for gallery and wanted to see that they get some coverage. It has become a regular habit.

I would like to continue reading one more sentence where you have read about 'contempt'. 'A member cannot criticize directly or indirectly inside or outside the House any ruling given, opinion expressed or statement made by the Speaker.' It is very clear. Not only this, they have been in the habit of going outside and speaking to Media about decisions taken by the Chair. It is very sad. It is important to note that the rule says that the Speaker's authority is the final within the four walls of the House and also outside the House. How can a decision of the Hon'ble Speaker be questioned.

Such a senior Member and Opposition Leader and Deputy Leader – how can they question the Hon'ble Speaker. Yesterday also the same thing happened. I have a strong objection for it. Hon'ble Deputy Speaker was in the Chair. Leader of Opposition – the way of his behaviour, the way of his speaking was very very bad.

I would like to read the rule 117 which clearly says, …….

MR. SPEAKER: I will give you an opportunity when they are here.

SRI AKBARUDDIN OWAISI: The reason for my quoting the rule is that they go out and that they speak less in the House and they speak more to the Media. People should know what is right and what is wrong and how they are wasting time of the House and how they are criticizing.

MR.SPEAKER : Not now. I will give you an opportunity when they are in the House.

SRI AKBARUDDIN OWAISI: With due respect, I request you to give me two minutes.

Yesterday – about yesterday's episode. He questioned about the time given to a Member. He can't impose a time limit on other Members. The discretion of the Chair is final. Hon'ble Speaker can allot time. Hon'ble Speaker can fix time. It is his authority. The Leader of Opposition is creating uproar. People have given mandate to one political party and made them ruling party. They have the right to take a decision how to rule the State. Right or wrong – Opposition has the right to agitate. But the Opposition including me can't dictate terms to the Hon'ble Speaker and say that the Government should do this and should do that. If they don't listen, people are the judges who will decide finally. But here they want to dictate terms to the Chair. It is not right. They are just wasting time of the House. We want all the issues to be taken up. Leader of Opposition should be serious towards the issues of the people. I believe that he is just playing to the gallery. For these reasons, I wish to set the record straight.

శ్రీ కె.కన్నబాబు (కాకినాడ-రూరల్)ః అధ్యక్షా, ఈసారి కొత్త సభ వచ్చినపుడు ముందుగా తీసుకున్న నిర్ణయాలలో మీడియాను సభలో ఎట్లా ఉంచాలనే దానిపైన చర్చ జరిగి కొన్ని నియంత్రణలు అవలంబించాలని నిర్ణయం తీసుకున్న మాట వాస్తవం. అదే విధంగా బీఏసీలో చర్చించడం జరిగింది. కానీ మీడియా పరంగా గానీ, పార్టీల పరంగా గానీ, ఇతర సభ్యుల మనోభావాల ప్రకారం చూస్తే దీనివలన ఇబ్బందులున్నాయని, సమీక్షించండనే డిమాండ్ కాని విజ్ఞప్తిగానీ వస్తున్నది. దానిమీద రెవ్యూ చేయమని కోరుతున్నాను. దానిమీద హెజిటేట్ చేయడం కరెక్ట్ కాదేమోనని నేననుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః అక్బరుద్దీన్ కొంచెం కరెక్షన్. సభ పదిహేను రోజులు నడచిన తరువాత మీనుంచి ఏమేమి ఇన్‌పుట్స్ వస్తాయో, వాటిని తీసుకుని రెవ్యూ చేసి కావాలంటే మార్చుకొందామని బీఏసీలో నిర్ణయం చేశాం. మీనుంచి వచ్చిన సజెషన్స్ తీసుకొని మనం ఒక కొత్త విధానం చేస్తున్నాం . ఆ విధంగా మీనుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకొంటాం. పదిహేను రోజులు కానివ్వండి. మీడియానుంచి వారికున్న ఇబ్బందులను వారినుంచి తీసుకొని, మీనుంచి తీసుకొని సమీక్షిద్దాం. ఆ విషయాన్ని బీఏసీలోనే స్పష్టంగా చర్చించడం జరిగింది, ఆ నిర్ణయాలను సభకు తెలియజేయడం జరిగింది. బీఏసీ నిర్ణయాలు కొందరికి తెలియకపోవచ్చు. నేను కూడా మాట్లాడినప్పుడు it is under my consideration అని చెప్పడం జరిగింది. Let us leave it here. Let us go to the subject.

శ్రీ ఈటెల రాజేందర్ ః అది మనం అనుకున్నాం స్పీకర్ సార్.

శ్రీ కె.కన్నబాబు ః అధ్యక్షా, ఇపుడు సమీక్షించవలసిన సమయం వచ్చింది. లేదు అంటే అన్ని విషయాలలాగ ఇది కూడా రాజకీయమైపోతుంది.

MR.SPEAKER : I will review it.

శ్రీ కె.కన్నబాబు ః అధ్యక్షా, పంతాలకు, పట్టింపులకు పోవడంతో సభా సమయం వృథా అవుతున్నది. కొన్ని అంశాలు హైజాక్ అవుతున్నాయి. దయచేసి వెంటనే తగు చర్య తీసుకోమని మావైపునుంచి విజ్ఞప్తి చేస్తున్నాం .

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట)ః అధ్యక్షా, మీడియా విషయంలో మీకందరికీ తెలుసు. ఎమర్జెన్సీ సమయంలో కూడా మా పార్టీ పోరాటం చేసింది. మా పార్టీ సభ్యులు అనేకమంది జైలుకు వెళ్లారు. చంద్రబాబునాయుడుగారు కాంగ్రెస్ పార్టీలో ఉండి ఇందిరాగాంధీ బ్రిగేడ్ పేరుమీద అప్పుడు ఎమర్జెన్సీకి అనుకూలంగా, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పనిచేశారు. నేనొకటే ఇపుడు కోరుతున్నాను. మీడియా విషయంలో మీ కారణంగా ప్రతిపక్ష సభ్యులు సస్పెండ్ కావడం చాలా దురదృష్టకరం. వారు మిమ్మల్ని టార్గెట్‌చేసి సస్పెండ్ కావడాన్ని మనమందరం ఆలోచించాలి. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన అంశంమీద సస్పెండ్ అయితే ఫర్వాలేదు. మీరు మీడియాకు నిబంధనలు పెట్టారని, మీడియాని నియంత్రిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు మిమ్మల్ని టార్గెట్ చేసిన కారణంగా సస్పెన్షన్‌కు గురయ్యామని బయట వారు మీడియాకు చెప్పుకుంటారు. అది సభకు వన్నె తేదు.

ఉ 9.30

నేను ఏమంటున్నానంటే అధ్యక్షా ఆ రోజు మీరు చెప్పింది బిఏసిలో మేము లేవనెత్తగానే డెసిషన్ తీసు కున్నాను కాబట్టి కొన్ని రోజులు అబ్జర్వ్ చేద్దామని మీరు అన్నారు. ఇప్పుడు తీసుకున్నటువంటి నేపథ్యంలోనే మళ్లీ వెంటనే ఒకసారి రివ్యూ చేస్తే బాగుంటుందని మా అందరి తరపున మేము కోరుతున్నాము, ఇందులో వేరే కాదు కాబట్టి మీరు చేయాలి. ఈ రోజు మీడియా వ్యవహారం, ఎందుకంటే ఈ రోజు రిపోర్టర్స్ గానీ, ఎలక్ట్రానిక్ మీడియా గాని వారు నేరస్తులు కారు. మనకు, ప్రజలకు మధ్య అనుసంధానం చేసేవాళ్లు. ఈ రోజు శాసనసభ కార్యక్రమాలు గానీ, ప్రభుత్వ కార్యక్రమాలు గానీ, ప్రతిపక్ష అభిప్రాయాలు గానీ వెల్లడించడంలో ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఈ విషయంలో మనమందరము కూడా ........

( అంతరాయం )

MR. SPEAKER :As a Speaker, it is very difficult for me because once you level an allegation , I cannot defend myself. As a Speaker, the decisions why we have taken, I said, we will talk in the next meeting.

SRI AKBARUDDIN OWAISI : (Without mike): (Addressing the Ruling Party): You move a resolution, we will all support it, because a private member cannot move a resolution.

MR.SPEAKER;మనం మాట్లాడి మనం చేయడం జరుగుతుంది. కిషన్ రెడ్డి గారూ, వన్ మినిట్ ఇంకొకటి చెప్పాను నేను. MR. Akbaruddin owaisi , please take your seat. హౌస్ ప్రొసీడింగ్స్ ఎట్లా జరుపుకోవాలో, మనం ఎట్లా చర్చ చేస్తున్నామనే దానిపైన ఆ రోజు ఈ సబ్జెక్ట్ కూడా మీరు తీసుకోండి. అన్ని స్పోక్స్ మీరు తీసుకొని We will take a correct decision. Even though my decision cannot be questioned, I have given you the liberty so that you can take the House into confidence. అని చెప్పడం జరిగింది. హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి, ప్రజలకు తెలియజేయాలి అనే ఉద్దేశ్యంతోనే ఆ నిర్ణయం కూడా చెప్పాను. ఇప్పుడు అడ్జర్న్‌మెంట్ మోషన్ రిజెక్ట్ చేస్తూనే I have asked you, when we are discussing the procures o the House, we will discuss that also.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః ఇప్పుడు మీరందరూ మీడియాకు స్నేహితులు, మేము కాదని కాదు. ఈ ప్రజా స్వామ్యం పట్ల, పత్రికా స్వేచ్ఛ పట్ల మాకు పూర్తి విశ్వాసం వుంది. దాని కోసం అహర్నిశలూ పోరాటం చేశాము. మేము చాలామందిమి జైలుకు వెళ్లాము. భవిష్యత్తులో కూడా పత్రికా స్వేచ్ఛ కోసం మేము పోరాటం చేస్తాము. కానీ ఈ రోజు స్పీకరుగా మీమీద నిందారోపణలు చేసి ఈ రకంగా చెయ్యడం ఈ సభకు శోభ తీసుకురాదు.

కాబట్టి మీరు కానీ, మేమందరమూ కానీ పునరాలోచన చేసి వెంటనే ఒక సమావేశం ఏర్పాటుచెయ్యాలని కోరు తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): సర్, ఇప్పుడు మీడియా విషయంలో తమరు స్పీకరు అయిన తరువాత కొన్ని మార్పులు తీసుకువచ్చారు. ఈ మార్పులు తీసుకు రావడం వల్ల కొంతమందికి అన్యాయం జరుగుతుందని చెప్పి ఆ విషయాలను అన్నీ కూడా నిన్న ఫ్లోర్ లీడర్స్‌మందరమూ కలసి తమరికి చెప్పడం జరిగింది. మీరు కూడా పునరాలోచించి ఎవరికీ అన్యాయం జరగకుండా అందరికీ న్యాయం జరిగే పద్ధతిలో నిష్పక్షపాతంగా నడిపిస్తామని చెప్పారు. ఈ రోజు ప్రత్యేకంగా ఆ సమస్య పైన వాయిదా తీర్మానం ఇచ్చారు. మేమనేదేమంటే మీరు నిజంగా స్పీకరుగా అయిన తరువాత కాస్త మీ ఫేస్‌లోనే కళ తగ్గుతా వస్తుంది. అక్కడ కూర్చున్నప్పుడు ఎప్పుడూ మీరు హుషారుగా నవ్వుతూ వుండేవారు. ఎందుకో బాధతో సభ నడిపిస్తున్నట్లుగా అనిపిస్తుంది. అందుకనే మీ పేరుతోటి ఈరోజు కరువు సమస్య పైన రాష్ట్రం మొత్తంలో ప్రజలు ఎదురు చూస్తున్నారు.

MR. SPEAKER : C.M. also.going to make a statement on that.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అందుకొరకే దయచేసి మేము రిక్వెస్ట్ చేసేదేమంటే మీరు టీ బ్రేక్‌లో మళ్లీ అందరినీ ఒకసారి పిలవండి. దయచేసి కరువు సమస్య పైన చర్చిస్తున్నప్పుడు ఇంపార్టెంట్ సమస్య పైన ప్రధాన ప్రతిపక్షం లేకుండా వుండడం కూడా లోటుగా వుంటుంది. ప్రభుత్వ సస్పెన్షన్‌ను ఎత్తివేయండి. టీ బ్రేక్‌లో అందరినీ పిలవండి. మీరు దయతో ఆలోచించి ఆ నిర్ణయం తీసుకొని దీనికి ఫుల్‌స్టాప్ పెడదాం.

( అంతరాయం )

MR. SPEAKER: Question no. 519.

( అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి : మీరు సస్పెన్షన్ ఎత్తివేసి టీ బ్రేక్‌లో అందరినీ పిలవండి.

MR. SPEAKER:Ranga Reddy garu, Don’t make a mistake again . You are making a request. Leave it there. Whether I will accept it or not, it is left to me. నా నిర్ణయం కూడా మీరే తీసుకుంటే ఎట్లా? What I want to do is also you want to tell. How I should function, you wants to tell. What is this? It is not proper. You have requested. Leave it there. Your request stands with me. That is all. నేను ఏమి చెయ్యాలో మీరే చెప్పేది, నేను ఏమి నిర్ణయం తీసుకోబోతున్నానో దాని పైన ప్రొటెస్ట్ చేస్తామంటే ఏమిటిది? This is not good practice.

శ్రీ డి. నాగేందర్ : సర్, ఈరోజు జరిగిన విషయాలు మీకు తెలుసు. గతంలో ఒక ఎథిక్స్ కమిటీ ఫార్మ్ చెయ్యడం జరిగింది. దీనికి సంబంధించి పలు సందర్భాలలో ఎప్పుడు అవకాశం వచ్చినా ఎప్పుడూ కౌల్ అండ్ షక్దర్ రూల్స్ కోట్ చేసే వ్యక్తులే ఈ రోజు ఈ రకంగా రూల్స్‌ను ఉల్లంఘించి మాట్లాడడం గానీ, ప్రత్యేకంగా స్పీకరు గారిని టార్గెట్ చెయ్యడం అనేది It is very unfortunate sir. ఆ ఛైర్‌ను ఎవరు, ఎప్పుడు అడ్రస్ చేసినా కూడా With due respect to the Chair, మనం మాట్లాడుతున్నాము సర్. Unfortunately ఏమి చేస్తాము సర్. ప్రతి సందర్భంలో కూడా ఇక్కడ ప్రతిదానినీ మీరు ఇప్పుడు చెప్పడం జరిగింది. డ్రౌట్ మీద సియెం గారు

ఒక స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పి మీకు ఇవ్వడం జరిగింది. నిజంగా వాళ్లకు చిత్తశుద్ధి వుండి వుంటే ఈ రోజు ఖ్వశ్చన్ అవర్ అయిన తరువాత డ్రౌట్ మీద ముఖ్యమంత్రి గారు ఏమి స్టేట్‌మెంట్ ఇస్తారో, ఏం సందేశం ఇస్తారో వినాల్సిన అవసరం వుంది. అలా కాకుండా కేవలం రాజకీయాలలో వుండే ఉద్దేశ్యంతోనే అందుకనే అక్బరుద్దీన్ గారు కొన్ని కోట్ చేయడం జరిగింది. కౌల్ అండ్ షక్దర్‌కు సంబంధించి గౌరవనీయులైన లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరు గారు చేయవలసిన అవసరం వుంది. ఇది ఒక్కసారి కాదు, పలు సందర్భాలలో మీరు రూలింగ్ ఇచ్చిన తరువాత మీరు ఒకసారి అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిజ్‌ఎలౌ చేశారు, చేసిన తరువాత వారి ప్రవర్తన మార్చుకోకుండా కేవలం ఉద్దేశ్యపూర్వకంగా ఈ సభ నడవవద్దు, ఏదో మీడియాను ఇది చెయ్యాలని. మీడియా విషయంలో కిషన్ రెడ్డి గారు చెప్పడం జరిగింది. మీడియా అంటే వాళ్లకు ప్రేమ వుంది, మాకు ప్రేమ లేదా? మీడియా అంటే మాకు కూడా అంతే ఇంట్రస్ట్ వుంది. ఎందుకంటే మీడియా ద్వారానే ఒక సమాచారం పోతుందనేది మేము కూడా చెబుతున్నాము. కానీ సబ్జెక్ట్ మీద మీరు ఒకసారి రూలింగ్ ఇచ్చిన తరువాత మీ ఛాంబర్‌లో ఏం డెసిషన్ తీసుకున్నా మేము కోరేది ఒక్కటే. మీడియా అంటే మాకు అంతే రెస్పక్ట్ వుంది. మేము కూడా దానికి .........

( అంతరాయం )

MR. SPEAKER : Let there be no doubt. Media is the link between the Assembly and the people. No one has disrespect for them. We have taken some decisions only for better functioning. We will discuss it in length when time comes. అనేది చాలా ముఖ్యం. ఇక్కడ జరిగేది ప్రజలకు తీసుకుపోయేదానికి It is the link or bridge between the Assembly and the people. There is no second thought about it, neither I am thinking in that way. Nor you have to think in that way. We are only here to see that only facts should go to the people వాస్తవాలు ప్రజలకు తెలియజెయ్యాలి. ఇక్కడ జరిగేది పూర్తిగా ప్రజలకు తెలిసేదానికి ఏవైతే మనం నిర్ణయాలు తీసుకున్నామో when the time comes, we will discuss it. Let there not be any doubt about anyone
మీడియాని మనం ఇక్కడ కించపరిచే విధంగా వాళ్లకు ఇన్‌ఫర్‌మేషన్ లేకుండా చేసే విధంగా చేస్తున్నారనేది totally wrong. This House has got total respect . It is the Fourth Estate. Constitution లో ప్రజలకు మనం తీసుకొనిపోయే దానిలో మీడియా పెద్ద రోల్ ప్లే చేస్తుంది. I am ceased of that. I know that. I respect it. మీడియా అంటే నాకు కూడా పూర్తి గౌరవం వుంది. Mr. Rosaiah Garu,

డా కె. రోశయ్య : అధ్యక్షా, తమరు మీడియా పైన వెలిబుచ్చిన అభిప్రాయాలతో ప్రభుత్వం నూటికి నూరుపాళ్లు ఏకీభవిస్తుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసే వాళ్లని ఒక రకంగా చూద్దామని కాదు. ఎవరైనా అనుకూలంగా రాస్తారని కూడా కాదు. మీడియా ప్రభుత్వానికి కళ్లు, చెవులు లాంటివి. ప్రొద్దుటే నాలుగున్నరకు లేచిన తరువాత ముఖ్యమంత్రి గారికి ఫస్ట్ మీడియా కటింగ్స్ చూసే సాంప్రదాయంవుంది. మరీ నెగటివ్‌గా గవర్నమెంట్ లాప్సెస్ ఎక్కడైనా వుంటే ఇమ్మీడియట్‌గా వాటిని టిక్ చేసి సంబంధిత కలెక్టరుతో మాట్లాడి అఫీషియల్స్‌ను పంపించడం పరిపాటిగా పెట్టుకున్నాము. తరువాత మీడియా పట్ల ఏ మాత్రం కూడా వ్యతిరేక భావం లేదు. ఇన్ని మాటలు మాట్లాడారు ప్రధాన ప్రతిపక్షం నిన్న మీడియా పైన. నేషనల్ మీడియా విలేకరి ఒకరు ఎదురొస్తే మీకేమన్నా దమ్ము లేదటయ్యా, ఏమేమి మాట్లాడారో నేను నోటితో వల్లించను. ఇవాళ పత్రికలన్నీ తిరగవేయండి. తరువాత రంగారెడ్డి గారూ, మీరు పెద్దలు, మీరు సమానమైనటువంటి దృష్టితో చెబితే ఫరవాలేదు. రోజూ వాళ్ల ప్రవర్తన ఎట్లా వుంటుందో మీరు ఒక్క మాట అనరు, అనొద్దు, కండెమ్ చెయ్యవద్దు. కానీ ఇలాంటి నిష్పాక్షికమైన మాట చెప్పేటప్పుడు అయినా వారు కూడా బిహేవియర్ మార్చుకోవాలని చెప్పవచ్చు కదా మీరు. అది వదిలిపెట్టి ఎంతసేపూ స్పీకరు గారు........

( అంతరాయం )

శ్రీ టి. హరీష్‌రావు ః సస్పెండ్ చేసేటప్పుడు మాకు ఒక్క మాట చెబితే మేము చెప్పేవాళ్లము.

డా. కె. రోశయ్య ః హరీష్ రావు గారూ, సస్పెండ్ చేసేటప్పుడు మిమ్మల్నందరినీ, కలిసి వున్నటువంటి, కలిసి పనిచేస్తున్నటువంటి మిమ్మల్నందరినీ విడగొట్టాలని మాకేమీ లేదు.

( అంతరాయం )

ఉ.9.40

నేను వారి అభిప్రాయాలను తెలుసుకోవలసిన అవసరం లేదు. మీరంతా కలిసి పనిచేస్తున్నప్పుడు ఏముంది? Sir, with your permission I beg to move that--

## అధికార తీర్మానము

## (ప్రతిరోజూ ప్రధాన ప్రతిపక్షం సభా కార్యక్రమాలకు అంతరాయం కల్గించడాన్ని ఖండిస్తూ)

" This House resolves condemning the behaviour of the main Opposition Party i.e., Telugu Desam Party, continuously obstructing the business of the House every day and every day this House takes special exception to their attack on the Chair"

MR.SPEAKER: Motion moved. The question is that--

" This House resolves condemning the behaviour of the main Opposition Party i.e., Telugu Desam Party, continuously obstructing the business of the House every day and every day this House takes special exception to their attack on the Chair"

(Pause)
The motion was adopted.

( టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

కిషన్‌రెడ్డి గారు, ఒక్క విషయం ఆలోచించండి. రోజూ ఈ విధంగా జరుగుతుంటే , ఇలాగే మీరు, మేమూ కూర్చొని ప్రేక్షకుల్లాగ చూస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం పద్ధతా? ఎవరైనా మెంబర్ తప్పు చేస్తే అతనిని బయటకి ఎందుకు పంపించాలి? హౌస్‌లో బిజినెస్‌ని అబ్‌స్ట్రక్ట్ చేయడమే కాక, స్పీకర్‌ని (ఛైర్‌లో ఉన్నటువంటి వారిని) వేలు పెట్టి చూపించి, నోటికి వచ్చినట్లు మాట్లాడుతుంటే ఎట్లా? నిన్న డిప్యుటి స్పీకర్ గారితో ఏ విధంగా మాట్లాడారో మీరు చూశారా లేదా?

( టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: Please take your seats. I will take a decision later on. Let us go into question hour. Question No. 519 …..

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, మనం బి.ఏ.సిలో మీడియా నియంత్రణ గురించి చర్చించాము. కాని, ఇక్కడ మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చేటప్పుడు.... ఇవన్నీ నియంత్రించడం కాదు. మీరు ఒకసారి పరిశీలించండి. మేము మాట్లాడుతున్న మాటలు కట్ అయిపోతున్నాయి. ఎవరివీ రావడం లేదు. మేము ప్రజా సమస్యలు ఈ గోడల కోసం చెబుతున్నామా? మా ప్రజలు వినాలనే కదా మేము చెబుతున్నాము. వారి గోడు

తెలపాలి కదా. దానిని కూడా అనుమతించకపోతే ఇంకేముంటుంది? దయచేసి మీరు రీథింక్ చేయండి. ఇది మంచి సాంప్రదాయం కాదు. కొత్త సాంప్రదాయాలను పెట్టి ప్రజాస్వామ్య విలువలను కాపాడకపోతే మీకే చెడ్డపేరు వస్తుంది మాకు కాదు. దయచేసి ఒకసారి ఆలోచించండి. మీరు రిజల్యూషన్ పెడుతున్నారు. ఇది తప్పు సార్. ఇది మంచి సాంప్రదాయం కాదు. దయచేసి వాళ్లను పిలవండి. వాళ్ల సస్పెన్షన్‌ని ఎత్తివేయమని మేము కోరుతున్నాము. మేము ఎంత చెప్పినా కూడా విననందుకు మేము నిరశన తెలుపుతున్నాము. రెండవది సార్ ..

MR. SPEAKER: The Government has moved a Resolution. You are protesting against the Government's Resolution.

శ్రీ ఇ. రాజేందర్: ఆ రిజల్యూషన్‌ని ప్రధాన ప్రతిపక్షాలు లేకుండా మూవ్ చేయడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్: అది కాదండి. Suspension Resolution has been moved by the Government for their suspension. I am trying to enlighten the Member that it is the Government that has moved the resolution for suspension and the House has accepted it. You are talking on that only.

శ్రీ ఇ. రాజేందర్: సస్పెన్షన్‌ని ఎత్తివేయమని మేము అడుగుతున్నాము. ఆ రిజల్యూషన్‌ని వాపసు తీసుకోమని అడుగుతున్నాను. దానికి నిరశనగా మేము ప్రొటెస్ట్‌ని తెలియజేస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య: సార్, రాజేందర్ గారు మాట్లాడారు. వారిని సస్పెండ్ చేయడం బాగాలేదని అన్నారు. నేను వారి సలహాను అంగీకరిస్తున్నాను. సహృదయంతో తీసుకుంటున్నాను. వారు లోపల, బయట వ్యవహరిస్తున్న తీరు పైన ఒక్క మాటైనా మాట్లాడారా? ఇది ఉచితమేనా? ఒక న్యాయమూర్తిగా , ఒక మధ్యవర్తిగా మీరు మాట్లాడింది న్యాయామా? మేము రిజల్యూషన్ మూవ్ చేయడాన్ని తప్పుబట్టారు. ఓ.కె. కాని, అవతల వారి ప్రవర్తన ఏ విధంగా ఉంది? హరీష్‌రావు గారు, రాజేందర్ గారు మీరు ఆలోచించండి. ఇద్దరికీ సూచన చేసే విధంగా ఆలోచన చేస్తే చేయండి. మాకు ఒక్కరికే అంటే అది మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం. 519 ......

(అంతరాయం)

ఏమిటండీ ఇది? What is this?

శ్రీ జి. మల్లేష్: సార్, శాసనసభలో ఇలాంటి సమస్యల మీద ఉద్రిక్త పరిస్థితి రావడం దురదృష్టకరం. మేము పదే పదే చెబుతున్నాము. మీరు, సభ్యుల గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని, పత్రికా స్వేచ్ఛను దృష్టిలో పెట్టుకొని, ఫ్లోర్ లీడర్స్‌ని టీ బ్రేక్‌లో పిలిచి సమస్యను పరిష్కరించండి. మేము దీని గురించి పదే పదే చెబుతున్నప్పటికీ విననందువల్ల , రిజల్యూషన్ మూవ్ చేసినందుకు మేము వాకవుట్ చేస్తున్నాము.

(ఈ దశలో సి.పి.ఐ పార్టీకి చెందిన శాసనసభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

(అనంతరం తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి సభలోకి ప్రవేశించారు)

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

MR. SPEAKER: Revanth Reddy garu, you have been suspended from the service of the House. Please leave the House.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (మైక్ లేకుండా) (కొడంగల్): సార్, నేను హౌస్‌లోకి ఇప్పుడే వస్తున్నాను. నేను హౌస్‌లో లేనప్పుడు నన్ను ఎట్లా సస్పెండ్ చేస్తారు? రికార్డ్స్ తీయండి. నన్ను సస్పెండ్ చేయడానికి అవకాశం లేదు.

MR. SPEAKER: Please leave the House.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి సభలోనే ఉండి అంతరాయం కలిగిస్తూనే ఉన్నారు)

MR. SPEAKER:We have to follow the practices and conventions. Please leave the House.

(Continuous interruptions)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, Point of Clarification . మెంబర్ కానటువంటి అతను who stands suspended can he come and sit in the House and participate in the debate? I want a Ruling from the Chair. He was suspended and his name is 63. I have the record.

(Continuous interruptions)

MR. SPEAKER: Mr. Revant Reddy, Please leave the House, you have been suspended for to-day. Please leave the House.

(Continuous interruptions)

If you are not serious of the business of the House, I am sorry, this is not the way you should function here. As a Public Representative ఈ విధంగా చేయడం it is not proper.

ఉ.9.50

MR.SPEAKER: You have been suspended Revanth Reddy.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: నన్నెందుకు సస్పెండ్ చేశారో చెప్పండి.

MR.SPEAKER: There is a signature against your name.

శ్రీ డి. నాగేందర్: తీసుకువెళ్లి బయట వదలండి.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: ఆ మంత్రికి కొంచెం © ★★పెట్టండి సర్. ఏ మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు.

శ్రీ డి. నాగేందర్: ★★ఒళ్లు దగ్గర పెట్టుకో.

© Expunged as ordered by the Chair

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః నన్నెందుకు సస్పెండ్ చేశారో చెప్పండి. సభ నుండి ఇలా పంపించడం మంచి పద్ధతి కాదు.

(ఈ దశలో శ్రీ ఎ.రేవంత్ రెడ్డిని సభ నుండి మార్షల్ సాయంతో బయటకు పంపడం జరిగింది.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

### గిరిజనులకు అటవీ భూమి కేటాయింపు

ప్రశ్న నెం .166(112)

శ్రీ జి. వెంకటరమణా రెడ్డి (భూపాలపల్లె)– గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

అ. ప్రభుత్వం వద్ద ఎన్ని ఎకరాల అటవీ భూమి ఉంది?

ఆ. గిరిజనులకు కేటాయించిన అటవీ భూమి విస్తీర్ణం ఎంత? దాని లబ్దిదారుల సంఖ్య ఎంత?

ఇ. రాష్ట్రంలోని గిరిజనులకు అటవీ భూమిని కేటాయించడం కోసం ఏదైనా కాలపరిమితిని నిర్ణయించడమయిందా?

**అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖామాత్యులు ( శ్రీ పి. రామచంద్రారెడ్డి):**

అ. ఒకకోటి యాభైఏడు లక్షల అరవై ఎనిమిది వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది ఎకరాలు (1,57,68,439) లేదా అరవై మూడు లక్షల ఎనభై ఒకవేల నాలుగు వందల (63,81,400) హెక్టార్ల అటవి భూమి ప్రభుత్వం వద్ద లభ్యంగా ఉంది.

ఆ. తే.31.7.2009 నాటికి 2006 అటవీ హక్కుల గుర్తింపు (ROFR) చట్టం క్రింద 1,24,179 మంది గిరిజనులకు 3,48,009 ఎకరాల అటవీ భూమిని కేటాయించడమయింది.

ఇ. లేదండీ.

శ్రీ జి. వెంకట రమణా రెడ్డిః అధ్యక్షా, ఈ అటవీ హక్కుల చట్టం తీసుకురావడం వల్ల 60 సంవత్సరాల నుండి పోడు వ్యవసాయం చేసే గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పకడ్బందీగా ఈ చట్టాన్ని అమలు చేసింది. వచ్చిన అప్లికేషన్సులో స్క్రూటినీ చేసి కొన్నిటిని రిజెక్ట్ చేసినట్టుగా మా దృష్టికి వచ్చింది. అటువంటి వారికి కూడా ఈ భూమి హక్కు చట్టం కల్పించడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రతిపాదనలున్నాయా? భూ పంపిణీ జరిగిన వారికి,అడవులలో ఉన్న వారికి, పోడు వ్యవసాయం చేసే వారికి మామూలు రైతులు ఏ రకంగా వ్యవసాయం చేస్తున్నారో అదే రకంగా వారికి కూడా ప్రభుత్వ సదుపాయాలు కల్పించడానికి ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? ఆ ప్రతిపాదనలను మీ ద్వారా తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి(శ్రీశైలం)ః అధ్యక్షా, ప్రభుత్వం వద్ద ఎన్ని ఎకరాల అటవీ భూమి ఉందంటే 1,57,68,439 ఎకరాలు అన్నారు. దానిలో వ్యవసాయ యోగ్యమైన భూమి ఎంత? ఈరోజు ఎంతమందికి ఇచ్చారు? ఇంకా ఎంతమంది లబ్ధిదారులున్నారు? నా నియోజక వర్గంలో బండి ఆత్మకూరు, మహానంది మండలాలలో వందలాది ఎకరాల భూమి వ్యవసాయానికి యోగ్యమైన పొలం ఉంది. అది అన్యాక్రాంతమైంది.

ఆ విషయం మీ దృష్టికి వచ్చిందా? నా దగ్గర సర్వే నెంబర్స్, అవైలబుల్ ల్యాండ్ వివరాలు ఉన్నాయి. మీకు పంపిస్తాను. దానిని వెంటనే సర్వే చేయించి అక్కడున్న ఎస్‌టిలకు అర ఎకరం నుండి ఎకరం వరకు ఇస్తే వారు అరటి తోటలు వేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అక్కడ మూడు వేల నుండి నాలుగు వేల మంది ఎస్‌టిలున్నారు. వారికి ఇస్తారా? ఎప్పటిలోగా చేయిస్తారు? వారి జీవితాలు మారిపోతాయని మీ ద్వారా తెలియ చేస్తున్నాను.

శ్రీ పి. రామ చంద్రారెడ్డిః తే.10.8.09 నాటికి పంపిణీ కార్యక్రమం ఈ విధంగా ఉంది. 18,12,998 ఎకరాలకు గాను 3,27,978 అభ్యర్థనలు స్వీకరించబడ్డాయి. వాటిలో 14,65,800 ఎకరాలకు గాను 2,12,700 అభ్యర్థనలు ఆమోదించబడ్డాయి. అటవీ హక్కుల పత్రాలు ఇప్పటి వరకు 12,71,729 ఎకరాలను 1,81,919 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. 4,71,888 ఎకరాలను 1,12,738 మంది అభ్యర్థులకు ఇంకా పత్రాలు పంపిణీ చేయవలసి ఉంది. పాడేరు మండలంలో కాఫీ, మిరియాల తోటల పెంపకానికి రు.350కోట్లు ముఖ్యమంత్రిగారు మంజూరు చేయడం జరిగింది. రంపచోడవరంలో రబ్బరు తోటల పెంపకానికి రు.150కోట్లు, ఇతర జిల్లాల్లో భూముల అభివృద్ధి, ఉద్యానవన తోటల పెంపకానికై ఆదిలాబాద్‌లో రు.160 కోట్లు, ఖమ్మం జిల్లాలో రు.128 కోట్లు, వరంగల్ జిల్లాలో రు.48 కోట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో రు.28 కోట్లు మంజూరు చేయడం జరిగింది. దీనికి అదనంగా రు.1200కోట్లు ప్రాజెక్ట్ రిపోర్టు తయారు అవుతుంది. ముఖ్యమంత్రిగారు 9 వ తేది నాడు ఈ హామీ ఇవ్వడం జరిగింది.

గిరిజనులకు సంబంధించిన 2,756 వనసంరక్షణ సమితులు ఉన్నాయి. అటవీ శాఖ ద్వారా రు.167.36 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది. ప్రతాపరెడ్డిగారు ఇచ్చిన సమాచారం మా దగ్గర లేదు. ఆ సమాచారం పంపిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. సర్వే చేయిస్తాము. అక్కడ అర్హులైన లబ్దిదారులుంటే వారికి కూడా పంపిణీ చేయడం జరుగుతుంది.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి(తాడిపత్రి)ః అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్. ఈ అటవీ భూములు ఎస్‌టి వారికి ఇస్తున్న కార్యక్రమం చాలా మంచిది. దానితోబాటు 70 సంవత్సరాలుగా కండ్లగూడూరు గ్రామంలో ఎస్‌సిలు అరఎకరం, ఎకరం భూములలో వ్యవసాయం చేసుకుంటున్నారు. వారికి అక్కడున్న అటవీ శాఖ వారికి అప్పుడప్పుడు ఘర్షణలు జరుగుతున్నాయి. దయచేసి ఎస్‌టి వారికిచ్చిన ఫెసిలిటీస్‌ను ఎస్‌సిలకు కూడా వర్తింప చేస్తే బాగుంటుంది. అటువంటివి మా ఒక్క నియోజకవర్గంలోనే కాదు, రాష్ట్రంలో చాలా చోట్ల ఉంది. దానిని ముఖ్యమంత్రిగారు కన్సిడర్ చేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

ఉ.10.00

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి ః అధ్యక్షా, గిరిజనులంటే ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులే గుర్తుకు వస్తారు. కానీ మా కర్నూలు జిల్లాలో, మిగతా చోట్ల ప్లెయిన్ ఏరియాల్లో ఉన్న గిరిజనులు వాళ్లకు గుర్తుకు రారు. వాళ్ల గురించి ఏమి చర్యలు తీసుకొంటున్నారో ఒకసారి చూడండి. కోట్లాది రూపాయలు గిరిజనుల కొరకు కేటాయిస్తున్నా అవన్నీ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకే కేటాయిస్తున్నారు తప్ప మా దగ్గర ఉన్న ప్లెయిన్ ఏరియాల్లో ఉన్న గిరిజనులను ఈరోజు ఇక్కడకు తీసుకొని వచ్చాను. వాళ్లకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది. వాళ్ల కొరకు కూడా ఒక ప్రాజెక్టు చేయమని చెప్పండి.

శ్రీ పి.రామచంద్రారెడ్డి : అధ్యక్షా, ఈ కార్యక్రమం ఏదో ఒక జిల్లాకో, ఒక ఏజెన్సీకో సంబంధించింది కాదు. రాష్ట్రం మొత్తానికి సంబంధించింది. ఈ రాష్ట్రంలోనే భారతదేశం లోని అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ భూమిని ఇప్పటిదాకా ఇవ్వడం జరిగింది. అటవీ చట్టం, 2006 ప్రకారం 13.12.2005 నాటికి ఎవరైతే గిరిజనులు ఆ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్నారో వాళ్లందరూ అర్హులు. అదే విధంగా గిరిజనేతరుల విషయంలో వాళ్లు మూడు తరాలుగా అక్కడ వ్యవసాయం చేసుకుంటూ ఉంటే వాళ్లు కూడా అర్హులు. ఆ విధంగా మన రాష్ట్రం మొత్తం మీద 22 జిల్లాల్లో 1,21,111 ఎకరాలకు గాను 38,115 అభ్యర్థనలు స్వీకరించబడ్డాయి. కానీ ఈ అభ్యర్థనలన్నీ మూడు తరాల వారసత్వాన్ని సంతృప్తికరంగా నిర్వహించక పోవడం వల్ల వాళ్ల అభ్యర్థనలు తిరస్కరించడం జరిగింది. దివాకరరెడ్డి గారు అడిగినట్లుగా ఎస్సీలకు గానీ గిరిజనేతరులకు ఎవరికైనా ఇవ్వాలంటే 75 సంవత్సరాలు గానీ లేకపోతే ఏజెన్సీ ప్రాంతంలోఅంటే గిరిజనేతరులకు ఎల్‌టిఆర్ యాక్టు ఉంటుంది. దాని ప్రకారం మూడు తరాల నుంచి ఉన్నా ఇవ్వడానికి అర్హులు కాదు.

శ్రీ జి.వెంకట రమణారెడ్డి : అధ్యక్షా, గిరిజనేతరులు ముఖ్యంగా ఎవరైతే ఎస్సీలు ఫారెస్ట్ ఏరియాల్లో ఉన్నారో వాళ్లకు మూడు తరాల నుంచి ఉన్నట్లు ప్రూవ్ చేయడం సాంకేతిక పరంగా ఇబ్బంది ఉంది కాబట్టి మానవతా దృక్పథంతో ఎవరైతే అడవుల్లో హరిజనులున్నారో ముఖ్యంగా నైక్‌పాడ్ అంటారు. అటువంటి వారికి కూడా ఈ చట్టం ద్వారా భూమిని ఇస్తే తప్ప న్యాయం జరుగదు. ఎందుకంటే రెండు, మూడు తరాల నుంచి కూడా వాళ్లు భూమిని సాగు చేసుకొంటున్నారు. కానీ అలాంటి వాళ్లకు ఇవ్వకపోతే అన్యాయం జరుగుతుంది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఈ సభలో ఉన్నారు కాబట్టి మానవతా దృక్పథంతో ఈ చట్టంలో చిన్న సవరణలు చేసి వారికి భూమి ఇస్తే తప్ప వారికి న్యాయం జరగదని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.రామచంద్రారెడ్డి : అధ్యక్షా, ఇది మన రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టం కాదు. కేంద్రప్రభుత్వం చేసిన చట్టం. ఈ చట్టం ప్రకారం అన్ని రాష్ట్రాల్లో కూడా భూమి పంపిణీ జరుగుతున్నది. కానీ మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి గారి చొరవతో ఎక్కువగా చేస్తున్నాం. ఈ చట్టం చేసిన తరువాత 30.10.2008కి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. హైకోర్టులో స్టే ఉత్తర్వుల వల్ల చేయలేకపోయాము. 01.05.2009 నాడు ఆ స్టే రద్దు చేయడం జరిగింది. తరువాత ముఖ్యమంత్రి గారు 31.07.2009 లోపల ఇవ్వమని చెప్పడం జరిగింది. కానీ కొంత ఆలస్యం జరుగుతున్నది. కాబట్టి మూడు నెలల లోపల ఈ ప్రక్రియ పూర్తి అవుతుంది. 31.12.2009 లోపల ఈ మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలని ప్రధానమంత్రి గారు కూడా అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కానీ మన రాష్ట్రంలో ఈ దేశంలో ప్రప్రథమంగా పూర్తి చేస్తున్నాము. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మహారాష్ట్రలో 5 వేల ఎకరాలు మాత్రమే ఇచ్చింది. గుజరాత్‌లో ఏమీ ఇవ్వలేదు. మధ్యప్రదేశ్‌లో 1 లక్ష 42 వేల ఎకరాలు ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం 3 లక్షల ఎకరాలు ఇచ్చింది. ఒరిస్సాలో హైకోర్టు స్టే ఉండటం వల్ల అక్కడ కూడా ఏమీ ఇవ్వలేదు. గిరిజనేతరులకు అటవీ భూములు ఇవ్వాలంటే తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం చట్టం చేయవలసి ఉంటుంది తప్ప రాష్ట్ర ప్రభుత్వం కాదు.

## గుంటూరు జనరల్ ఆస్పత్రిలో డాక్టర్లు, నర్సుల కొరత

ప్రశ్న నెం. 113(247)

శ్రీ షేక్ మస్తాన్ వలి (గుంటూరు-ఈస్ట్)- గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గుంటూరులోని జనరల్ హాస్పిటల్ అతి దయనీయ స్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా ;

ఆ) సదరు హాస్పిటల్‌లో డాక్టరు, నర్సింగ్ సిబ్బంది మొదలైన వారి కొరత ఉన్న విషయం వాస్తవమేనా ;

ఇ) పారిశుద్యాన్ని సక్రమంగా నిర్వహించడం లేదన్న విషయం వాస్తవమేనా ;

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ మంత్రి (ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తరఫున) (శ్రీ అహ్మదుల్లా మొహ్మద్ సయ్యద్) :**

అ) లేదండీ. ఈ ఆసుపత్రిలో జనరల్ హెల్త్‌కేర్ సిస్టమ్ సంతృప్తికరంగా ఉంది. రోగులకు అందించే చికిత్స సంతృప్తికరంగా ఉంది.

ఆ) అవునండీ. స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత ఉంది. అయితే, నర్సింగ్ సిబ్బంది సరిపడినంత ఉంది.

ఇ) లేదండీ. పారిశుద్ధ్యం పనిని ప్రస్తుతం నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ పనిని సంతృప్తి కరంగా నిర్వహిస్తున్నది.

ఈ) ఖాళీగా వున్న డాక్టరు పదవులను, ఇతర పారామెడికల్ సిబ్బంది పదవులన్నింటిని భర్తీ చేయడానికి త్వరలోనే చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ షేక్ మస్తాన్ వలి : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో ఉన్న పరిస్థితుల గురించి మాట్లాడుతూ చాలా బాగుంది, అటువంటి పరిస్థితులు ఏవీ లేవని చెప్పడం జరిగింది. అట్లాగే డాక్టర్ల కొరత ఉందన్న మాట వాస్తవం అని ఒప్పుకున్నారు. డాక్టరు గారు వచ్చిన తరువాత గతంలో నేను రెండు, మూడు సార్లు కలవడం జరిగింది. వారు కూడా స్పందించినందుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గుంటూరు జనరల్ హాస్పిటల్ అనేది కోస్తా ఆంధ్రలోనే చాలా ప్రసిద్ధికెక్కిన, ప్రాచీనమైన గొప్ప హాస్పిటల్. ఈ హాస్పిటల్‌కు రమారమి 5 జిల్లాల నుంచి రోజుకు 3 వేల నుంచి 5 వేల మంది వైద్యం కోసం, పేషెంట్ల స్థితిగతులు చూడటానికి వచ్చే పరిస్థితులున్న హాస్పిటల్. ఇందులో దాదాపుగా 35 డిపార్టుమెంట్లతో అతి ప్రాచీనమైన హాస్పిటల్. దయచేసి మంత్రిగారిని అడుగుతున్నాను. హాస్పిటల్లో ఇంపార్టెంట్ అయినటువంటి కార్డియాలజి డిపార్టుమెంటులో ఎంత మంది డాక్టర్లు ఉన్నారు? ఫిజియో సర్జన్‌లో డాక్టర్లు ఎంత మంది ఉన్నారు? ముఖ్యంగా నెఫ్రాలజిస్ట్ విభాగంలో ఎంత మంది డాక్టర్లున్నారు? గ్యాస్ట్రోఎంటరాలజీలో ఎంత మంది డాక్టర్లున్నారు? వెంటిలేటర్లు ఎన్ని ఉన్నాయి? ఎన్ని పని చేస్తున్నాయి? డయాలసిస్ సెంటర్ గతంలో శాంక్షన్ చేయడం జరిగింది. శాంక్షన్ అయినా ఇంతవరకు ఆ డయాలసిస్ సెంటర్ పెట్టిన పరిస్థితి కనపడలేదు. అట్లానే దాంట్లో మెడిసిన్ కొనడానికి కోటి రూపాయలు బడ్జెట్ కేటాయిస్తున్నారు. అత్యవసరంగా మెడిసిన్ కొనడం కోసం ఇంకొక రు.50 లక్షలు ఖర్చు చేస్తున్న పరిస్థితి ఉంటే ఈ రోజుకు కూడా అక్కడ వైద్యం కోసం ఎవరైతే పేషెంట్లు ఉన్నారో వాళ్లు బయటకు వెళ్లి మందులు కొనుక్కోవలసిన దయనీయ పరిస్థితిలో ఉందన్న విషయాన్ని చెబుతూ దీనికి సంబంధించి మంత్రి గారిని మీద్వారా సమాధానం కోరుతున్నాను.

శ్రీ అహ్మదుల్లా మొహ్మద్ సయ్యద్ : అధ్యక్షా, గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో ప్రొఫెసర్లు 45 మంది ఉన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్లు 38 మంది ఉన్నారు. మళ్లీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్లు 160 మంది ఉన్నారు. సివిల్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు 22 మంది డాక్టర్లున్నారు. ఈ విధంగా ఆ హాస్పిటల్లో 265 మంది

డాక్టర్లున్నారు.  అదే విధంగా నర్సింగ్ విషయానికొస్తే 233 నర్సులకు గాను 220 మంది నర్సులు భర్తీ అయ్యారు. అంటే 13 మంది నర్సులు తక్కువ ఉన్నారు.
ఉ. 10.10

అధ్యక్షా, గుంటూరు జనరల్ హాస్పిటల్ ఏదైతే వుందో అక్కడ 1177 బెడ్స్ వున్నాయి. అక్కడ డెయిలీ 1600 మంది ఔట్ పేషంట్స్ వస్తున్నారు. మరి అన్ని ఎక్విప్‌మెంట్స్ వున్నాయని చెబుతున్నాను. మంత్లీ 1,919 ఆపరేషన్స్ చేస్తున్నారు. అదేవిధంగా మేజర్ ఆపరేషన్స్ మంత్లీ 150 చేస్తున్నారు. ఈ డెలివరి కేసులు 584 చేస్తే, 254 సర్జరీలు చేస్తున్నారు. ఈ హాస్పిటల్‌లో పర్సంటేజ్ బెడ్లను బట్టి చూస్తే, 95 పర్సంట్ పేషంట్లు వస్తూ వున్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయబట్టి, కొంత స్పెషలైజ్డ్ డాక్టర్స్ మనకు ఇబ్బంది వుంది. అయినా, మన ముఖ్యమంత్రి గారు మొన్న ఆదేశాలు ఇచ్చారు. తప్పనిసరిగా రిటైర్ అయిన వాళ్లను కూడా మనకు అవసరమైతే తీసుకోమని చెప్పడం జరిగింది. తప్పనిసరిగా రిటైర్డ్ అయిన వాళ్లను కూడా తీసుకుంటాము. అదేవిధంగా అది ఓల్డ్ హాస్పిటల్. దాన్ని మన ఎమ్మెల్యేగారు మా దృష్టికి తీసుకువచ్చిన తరువాత, అక్కడ కూడా డ్రైనేజ్ సిస్టం బాగుచేయడానికి ఒక కోటీ ఏడు లక్షలు కూడా ఇచ్చాము. అదేవిధంగా అక్కడ ఏదైతే మనం చేస్తున్న సేవలు గమనించి, మొన్ననే ఈ పర్సంటేజ్ ఆఫ్ పేషెంట్స్‌కు, అక్కడ చదువుకున్న పొదిలి ప్రసాద్ అనే డాక్టర్, ఎన్ఆర్ఐ రు. 5 కోట్లు విరాళం ఇచ్చారు. దానికితోడు మన ప్రభుత్వం తరపు నుంచి రు. 4 కోట్ల 75 లక్షలు గవర్నమెంట్ ఇచ్చిన తరువాత, ఒక మంచి బ్లాకు.. మిలీనియం బ్లాకు రు. 9.75 లక్షలతో కట్టిన తరువాత మొన్ననే మన జిల్లా మంత్రివర్యులు శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ గారు, అదేవిధంగా శ్రీ షేక్ మస్తాన్ వలీ ఎమ్మెల్యే గారు కూడా మొన్న 9 వ తేదీన ఫౌండేషన్ వేయడం జరిగింది. ఈ విధంగా, ఆ డాక్టర్లకు సంబంధించి కొద్దిగా స్పెషలైజేషన్ డాక్టర్లు తక్కువగా వున్నారు. తప్పనిసరిగా వాళ్లను మేము ఫిలప్ చేస్తాం. ఇంకా అక్కడేదైతే అవసరాలున్నాయో, తప్పనిసరిగా మేము సెకండ్ వీక్, థర్డ్ వీక్‌లో నేను కూడా వెళతాను. ముఖ్యమంత్రి గారు ఆదేశాలిచ్చారు – ప్రతి హాస్పిటల్‌కు వెళ్లి అక్కడేదైతే అవసరాలున్నాయో చూడమని చెప్పడం జరుగుతోంది. మేమూ, మా సంబంధిత అధికారులూ పోయి తప్పనిసరిగా చూసి, ఎక్కడైతే ఇంకా ప్రజలకు ఇబ్బందులున్నాయో, ఆ ఇబ్బందులు తొలగించడానికి తప్పనిసరిగా ప్రయత్నం చేస్తాము అధ్యక్షా.

శ్రీ షేక్ మస్తాన్ వలి : అధ్యక్షా, ఈ జనరల్ హాస్పిటల్‌కు సంబంధించిన దాంట్లో ఏ సమస్యలు వున్నా కూడా నేను ఇమిడియట్‌గా మినిస్టరు గారి దృష్టికి తీసుకురాగానే స్పందిస్తున్నారు. కానీ, హాస్పిటల్‌లో వున్న సిబ్బంది విషయంలో, సూపరింటెండెంట్ లెవల్‌లో గాని, మిగతా ఆర్.ఎం. లెవల్‌లో గాని, డాక్టర్ల లెవల్‌లో గానివ్వండి చాలా దయనీయమైన పరిస్థితులున్నాయి. నేను అడిగిన మూడు, నాలుగు డిపార్టుమెంట్లు వున్నాయి. గ్యాస్ట్రో ఎంటరాలజి డిపార్టుమెంట్లో డాక్టరున్నారా, లేరా? నెఫ్రాలజిస్టు డాక్టరున్నారా, లేరా? న్యూరో ఫిజీషియన్ డాక్టర్లకు సంబంధించిన ఈ రోజుక్కూడా వేకెన్సీలు వున్నాయి. అతి ముఖ్యమైనటువంటి డయాలసిస్ విషయంలో గతంలో నేను చెప్పడం జరిగింది. గత అసెంబ్లీలో కూడా శాంక్షన్ చేసినటువంటి పరిస్థితి, ఈ రోజుక్కూడా వేకెంట్‌గా వున్నటువంటి పరిస్థితి. అవిలేక నిరుపేదలైనటువంటి పేద ప్రజానీకం, కార్పొరేట్ హాస్పిటల్స్‌కు వెళ్లి ఆ వైద్యం అందించుకోలేక వున్నారు. ఇవాళ చాలా అదృష్టకరమైనటువంటి విషయం ఏమంటే.. రాజీవ్ ఆరోగ్య శ్రీ వచ్చిన తరువాత, మేము ఇమిడియట్‌గా హాస్పిటల్‌లోకి వెళ్లి, ఆ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రిందకు వచ్చేటువంటి కేసులను కార్పోరేట్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లి మేము దగ్గరుండి డైవర్ట్ చేస్తున్నటువంటి పరిస్థితి వుంది. కానీ, అక్కడున్నటువంటి సిబ్బంది చాలా అలసత్వం చేసి, పేదవారి పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారన్న విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ డయాలసిస్‌లు,

వెంటిలేషన్లు పూర్తిగా పనిచేయనటువంటి పరిస్థితి వుంది. దాంతోబాటు న్యూరో సర్జన్ డాక్టర్ల కొరత వుంది. ఫిజియో సర్జన్ల కొరత వుంది. వాటిని ఇమిడియట్‌గా పూర్తి చేయవలసిన బాధ్యత ఎంతైనా వుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టరు గారూ...

శ్రీ అహ్మదుల్లా మొహ్మద్ సయ్యద్ ః అధ్యక్షా, ఎమ్మెల్యే గారు కోరినట్లు, డయాలసిస్‌కు సంబంధించి ఎక్విప్‌మెంట్ ఇంకా తక్కువ పడుతుందని చెబుతున్నారు. తప్పనిసరిగా తీసుకుంటాను. అదేవిధంగా, మనం గత సంవత్సరంలో కూడా అక్కడ ఏదైతే మన దృష్టికి వచ్చిందో, అంటే డిఫరెంట్, డిఫరెంట్ ఐటెమ్స్.. 44 వుంటే 100 ఐటెమ్స్ వరకు దగ్గరదగ్గర రు. 5 కోట్ల 56 లక్షలతో కొన్నాము. ఈ విధంగా ఇంకా ఎక్కడైనా అవసరం పడితే ఈ డయాలసిస్ గాని, అదేవిధంగా డాక్టర్ల గురించి చెబుతున్నారు. తప్పనిసరిగా..

(ఈ దశలో గౌ. సభ్యులు శ్రీ షేక్ మస్తాన్‌వలి గారు, "డయాలసిస్ ఎక్విప్‌మెంట్లు ఆల్‌రెడీ శాంక్షన్ అయ్యాయి" అని మంత్రి గారికి గుర్తు చేయసాగారు)

అదే.. అదే.. తెప్పిస్తున్నాను. తప్పనిసరిగా అవన్నీ తొందరగా తెప్పించి, ఇండెంట్ వేసారనుకుంటాను. ఆఫీసర్లు కొంత రావడానికి ఇబ్బంది అయినట్లుంది. తప్పనిసరిగా అదేదన్నా ఇన్‌ఫర్మేషన్ డాక్టర్లకు సంబంధించింది వుంటే, స్పీకర్ గారి ద్వారా మీకు ఇప్పిస్తానని చెబుతున్నాను.. సిబ్బంది నిర్లక్ష్య వైఖరి విషయంలో కూడా దీని మీద సంబంధిత ఎమ్మెల్యే గారిని తీసుకువచ్చి, వాళ్ల సూపరింటెండెంట్ గారితో కూడా మాట్లాడటం జరిగింది. ఫర్దర్‌గా అటువంటివి రాకుండా చూసుకోమని చెప్పడం కూడా జరిగింది.

MR.SPEAKER : Q.No. 114(200) Minister for Municipal Administration and Urban Development.

## హైదరాబాదుకు నీటి సరఫరా

ప్రశ్న నెం. 114 (200)

సర్వశ్రీ జి. కిషన్‌రెడ్డి(అంబర్‌పేట), డి. సుధీర్ రెడ్డి(లాల్‌బహదూర్‌నగర్), అక్బరుద్దీన్ ఓవైసీ(చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్ ఖాన్(యాకుత్‌పుర), మహ్మద్ ముక్తాద ఖాన్(కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ(చార్మినార్), మహ్మద్ మోజాం ఖాన్(బహదూర్‌పుర), మహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల్(మలక్‌పేట), మహ్మద్ విరాసత్ రసూల్ ఖాన్ (నాంపల్లి)– గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) హైదరాబాదు నగరంలోని భోలక్‌పూర్ ప్రాంతంలో కలుషిత నీటిని త్రాగి 14 మంది వ్యక్తులు చనిపోయిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి;

ఇ) త్రాగునీటిని పూర్తి స్థాయిలో సరఫరా చేయడానికి 3 వ దశ క్రింద కృష్ణా నీటిని ఎప్పటిలోగా మళ్లిసారు, హైదరాబాదుకు గోదావరి జలాల మళ్లింపు కోసం చేపట్టిన పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ;

ఈ) కలుషిత నీటి సరఫరాను నిరోధించడానికి, హైదరాబాదు రోడ్డుపై మురికి నీరు పొంగిపొర్ల కుండా చూడడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?

**మున్సిపలు పరిపాలన పట్టణాభివృద్ధి శాఖామాత్యులు (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ):**

అ) అవునండీ. గ్యాస్ట్రో ఎంటరైటిస్ సమస్యల వల్ల 2009 మే మాసంలో ముషీరాబాద్ ప్రాంతంలో 13 మంది వ్యక్తులు చనిపోయినారు. ప్రశ్నలో చెప్పినట్లు 14 మంది వ్యక్తులు కాదు. అయితే, నా సమాధానంలో కూడా, రిటన్ ఆన్సర్ ఇచ్చిన దాంట్లో 12 అని అంకె తప్పు పడింది. అది 13 గా కరెక్టు చేసుకోవాల్సిన అవసరముందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఆ) i) ఈ సంఘటన జరిగిన వెంటనే పైపుల ద్వారా సరఫరా చేసే నీటిని నిలిపివేసి ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడం జరిగింది. రూ. 60.70 లక్షల అంచనా వ్యయంతో క్రొత్త పైపులైను వేసే వరకు 2009, మే 6 వ తేదీ నుండి మే 30 వ తేదీ వరకు మొత్తం 1900 ట్యాంకర్ల ట్రిప్పులతో ఈ నీటిని సరఫరా చేయడం జరిగింది.

ii) ఒక్కొక్క మృతుని కుటుంబానికి రూ. 2.00 లక్షల వంతున ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించడం జరిగింది. ఇప్పటివరకూ 12 మంది చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరిగింది. మరొక వ్యక్తికి కూడా ఆ కుటుంబానికి అందించేటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతూ వుంది.

ఇ) i) 3 వ దశ క్రింద కృష్ణా రిజర్వాయరు నుండి హైదరాబాదు నగరానికి నీటిని తీసుకువచ్చే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ప్రస్తుతం లేదు.

ii) అయితే, రూ. 3375 కోట్ల వ్యయంతో ప్రాణహిత-చేవెళ్ల నుండి గోదావరి నది నుంచి 10 టిఎంసిల నీటిని తీసుకునేందుకు ఒక దీర్ఘకాలిక ప్రణాళికను ప్రథమంగా రూపొందించడమయినది. ఈ పథకానికి "మౌలానా అబ్దుల్ కలాం అజాద్ సుజల స్రవంతి " అని గోదావరి ఫేజ్ – 1 డ్రింకింగ్ వాటర్ స్కీం అని పేరుపెట్టడం జరిగింది. ఇపిసి కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా టెండర్లు ఖరారు చేయడమయింది. 2011, డిసెంబరు నాటికి ఈ పనులు పూర్తికాగలవని ఆశిస్తున్నాము.

ఈ) i) భేద్య ప్రాంతాలను గుర్తించడానికి సవివరమైన సర్వేను చేపట్టడమయింది. రూ. 27 కోట్ల వ్యయంతో పాత ఎసి, ఆర్‌సిసి లోపభూయిష్ట పైప్‌లైన్ల స్థానే క్రొత్తవి వేయడానికి బోర్డు 475 పనులను చేపట్టడం జరిగింది.

ii) అలాగే ఈ యొక్క మంచినీటి వ్యవస్థని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ దాదాపు ప్రతిరోజు 1500 శాంపిళ్లను తీసుకోవడం జరుగుతుంది. దీనిలో ఎక్కువ భాగం మహానగర నీటి సరఫరా మురుగు పారుదల మండలి సిబ్బంది, రెండవది ఐపిఎం, మూడవది హెచ్ఐఎస్ ద్వారా ఈ శాంపిళ్లను సేకరించడం జరుగుతుంది. దీనిలో తీస్తున్నటువంటి శాంపిళ్లను దృ ష్టిలో వుంచుకుని ఎప్పటికప్పుడు ఈ మంచినీటి సరఫరాను సక్రమంగా క్రమబద్ధీకరించడం జరుగుతుంది.

iii) అలాగే, మెట్రో కస్టమర్ కేర్ టోల్ ఫ్రీ ఫోన్ నెంబరని చెప్పి 155313 అని ఒక టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ యొక్క నెంబరుకు ఎవరు కంప్లెయింట్ చేసినా దాన్ని వెంటనే పరిగణనలోకి తీసుకుని పనిచేయడం జరుగుతుంది.

iv) మునిసిపల్ కార్పోరేషన్‌లోని పది జోన్లలో రూ. 300 కోట్ల వ్యయంతో నీటి సరఫరా గ్రిడ్ అభివృద్ధి పనులను చేపట్టడమయింది. జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ క్రింద రూ. 241 కోట్ల అంచనా వ్యయంతో పంపిణీ వ్యవస్థ నిర్మాణం పని ఇందులో చేరి వుంది.

v) అదేవిధంగా, మురుగునీటి పారుదల అవసరాలను తీర్చడానికి, ఈ పెరిగినటువంటి అవసరాలను దృష్టిలో వుంచుకుని రూ.148.81 కోట్లు, రూ. 251.25 కోట్లు అంచనా వ్యయంతో 1 వ జోను, 2 వ జోను అంటే మూసీ నదికి దక్షిణ భాగాన వున్నటువంటి మురుగుపారుదల బృహత్ ప్రణాళికను చేపట్టడమయింది. ఈ పనులు వేగంగా అమలు జరుగుతున్నాయి. జెఎన్ఎన్‌యుఆర్ఎం క్రింద మంజూరు కోసం మిగతా నాలుగు జోన్లు అంటే ఉత్తర మూసీ క్రింద రూ. 700 కోట్ల అంచనా వ్యయం కాగల మురుగు పారుదల బృహత్ ప్రణాళికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడమైనది.

ఉ.10.20

MR.SPEAKER: Three questions have been clubbed. So, one person from each party will be given opportunity. Because, three different questions club చేసారు కాబట్టి, ఫస్ట్ కిషన్‌రెడ్డి గారూ......

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, చాలా దురదృష్టకరం అధ్యక్షా, ప్రభుత్వం సరఫరా చేస్తున్నటువంటి మంచినీళ్లు త్రాగి 13 మంది చనిపోయారని ఈరోజు మంత్రిగారు చెప్పారు. ఇంతకంటే దురదృష్టకరమైనది ఈ సమాజంలో మరొకటి ఉండదు. మంచినీళ్లు సరఫరా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. అటువంటిది ఈ రోజు కలుషితమైన మంచినీళ్లు ఇవ్వడంతో 13 మంది చనిపోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఇటీవల, ఈ కలుషిత నీరుకు సంబంధించి, త్రాగి చనిపోయిన తరువాత రెవ్యూ చేశారు. వారు చెప్పిన మాటలు చెబుతాను – "గ్రేటర్ హైదరాబాద్ నగరం అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండాలనేదే తన ధ్యేయమని అన్నారు. ఆ స్థాయిలో ప్రమాణాల పెంపుదల విషయంలో ఎక్కడ రాజీ ఉండబోదని, సింగపూర్, షాంగై, కౌలాలంపూర్ నగరాల్లాగ తీర్చిదిద్దుతామని, ఇందుకు ప్రభుత్వం నుంచి సహాయసహకారాలు అందజేస్తాము" అని తెలిపారు. మరి ముఖ్యమంత్రిగారి ఆలోచన ఆ రకంగా ఉంది, ఈ యొక్క భోలక్‌పూర్‌కి సంబంధించిన సంఘటన జరిగిన తరువాత పత్రికల్లో వచ్చింది. " అధికారులపై ముఖ్యమంత్రి కన్నెర్ర" కన్నెర్ర చేస్తే సమస్య పరిష్కారం కాదు, నిధులివ్వాలి. నిధులు ఇచ్చి, సమగ్రమైన ప్లానింగ్ చేసి, అందరితోటి చర్చించి ఈ పథకాలు అమలు చేస్తే, ఈ రోజు కలుషిత నీరు త్రాగి చనిపోరు. కాని, ముఖ్యమంత్రిగారు కేవలం కన్నెర్ర చేస్తే ఏం లాభం? ఈరోజు కూడా, నిన్నటిరోజున వచ్చిన స్టేట్‌మెంట్సు.. ఈరోజుకి కూడా భోలక్‌పూర్‌లో ఇంకా కలుషితమైన నీరు వస్తున్నది. ఈ రోజు గుల్షన్‌నగర్‌గాని, బడీ మసీద్‌గాని, తోళ్లమండిగాని, ఇందిరానగర్‌గాని, తాజీర్‌నగర్‌గాని అనేకమైన ప్రాంతాలలో ఇంకా కలుషిత నీరు వస్తున్నటువంటి విషయం వాస్తవం కాదా? ఈరోజు మెయిన్ రోడ్లపైన క్రొత్త పైప్‌లైన్లు వేస్తామన్నారు, మెయిన్ రోడ్డు మీద వేసారు. ఇంకా సబ్ లైన్స్ ఏవైతే, భోలక్‌పూర్‌లో సబ్‌లైన్స్ ఉన్నాయో, ఇంతవరకు వాటిగురించి పట్టించుకోలేదు. అదేవిధంగా, సాక్షాత్తు, సి.ఎం ప్రకటించిన ప్యాకేజ్ కూడా ఇంతవరకు అమలు కాలేదు. అదేవిధంగా, జిహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ ఏది అడిగినా కూడా ఆ అధికారులు ఒకటే చెబుతున్నారు. ఇది మా తప్పు కాదు రోశయ్యగారిది తప్పు అని

చెబుతున్నారు. మంచి నీరులో కలుషిత నీరు వచ్చినందుకు రోశయ్యగారిది ఎందుకు తప్పు అంటే నిధులు లేవు, బడ్జెట్లో మాకేమి కేటాయించలేదు, మేము ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నాము. ఈరోజు జిహెచ్ఎంసీగాని, వాటర్ వర్క్సుగాని ఎప్పుడు కదిలించినా.. ఒకటే చెబుతున్నారు నిధుల కొరత అని చెబుతున్నారు. నేను ఎమ్మెల్యేనై అయిదు సంవత్సరాలు దాటి ఆరవ సంవత్సరం జరుగుతోంది. ఈ ఆరు సంవత్సరాలలో నేను ఎమ్మెల్యే అయిన తరువాత ఎప్పుడు కూడా ఇంత నిధుల కొరత లేదు. ఈరోజు జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో డిపార్ట్మెంట్లు ఉన్నాయి. కాబట్టి అనేక ప్రాంతాలలో ఈరోజుక్కూడా కలుషితమైన నీరు ఉన్నాది. ఇటీవల సాక్షి పేపర్ అనేక బస్తీలు తిరిగి టోటల్గా సర్వే చేసింది. శాంపుల్ సర్వే చేస్తే, కలుషిత నీరు ఇంకా వస్తుంది. మేము 14 మంది అంటున్నాం, ప్రభుత్వం 13 మందికి ఒప్పుకున్నది. 13 మంది చనిపోయిన తరువాత కూడా హైదరాబాద్ నగరంలో ఇంకా అనేకమైన బస్తీలలో కలుషిత నీరు వస్తున్నది. అనేకమైన బస్తీలలో డ్రైనేజి పొంగిపొర్లుతున్నది. అంబర్ పేట్లో గాని, బాగ్ అంబర్ పేటలో గాని, పటేల్ నగర్లోగాని, ప్రేంనగర్లోగాని, గోల్నాకలోగాని, తిలక్నగర్లోగాని, బురుజుగల్లీలోగాని, పోచమ్మ బస్తీలోగాని, ఏ బస్తీలో చూసినా ఈరోజు కలుషితమైన నీరు వస్తున్నది. ఇటీవల ఐపిఎం వాళ్లు సర్వే నిర్వహించి 150 శాంపుల్సు ద్వారా వాటర్ సర్వే చేశారు. ఆ సర్వేలో 43 శాంపుల్సులో ఇకోలీ బ్యాక్టీరియా ఉన్నట్లు, మరో 13 శాంపుల్సులో రెసిడ్యుఎల్కొలరీ లేనట్లు అర్థమయ్యింది. ఈరోజు నారాయణగూడ గాని, శేరిలింగంపల్లిగాని, మలక్పేటగాని అనేకమైన బస్తీలలో డ్రైనేజికి సంబంధించిన ఆధునికీకరణ విషయంలో ప్రభుత్వం పట్టించుకోనటువంటి పరిస్థితి ఉన్నది. ఈరోజు మంత్రిగారు చెప్పారు.. కృష్ణ వాటర్ తీసుకురాము అని చెప్పారు. మేమందరం ఇంక్లూడింగ్ కాంగ్రెస్పార్టీ, including all the political parties సిటీలో ఉన్న 13 మంది ఎమ్మెల్యేలం, డిఆర్సీ మీటింగ్లో ఏకగ్రీవంగా తీర్మానం చేశాం. మాకు కృష్ణ వాటర్ తీసుకురావాలని అందరు ఏకగ్రీవంగా కోరారు. మరి మంత్రిగారేమో కృష్ణా వాటర్ తెచ్చే ఆలోచనే లేదంటున్నారు. అధ్యక్షా, ఇప్పటికైనా గోదావరి వాటర్ తెస్తామంటున్నారు. గోదావరి వాటర్ ఎట్లా తీసుకొస్తారు? గత సంవత్సరం అంటే తేది. 30-08-2008 నాడు జి.ఓ నెం.603 లో చెప్పారు. మేము 2008-09లో అంటే గత సంవత్సర బడ్జెట్లో జిహెచ్ఎంసీ ద్వారా రూ.384 కోట్లు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా రూ.393 కోట్లు, మొత్తం 2008-09 లో రూ.778 కోట్లు ఇస్తామన్నారు. మంత్రిగారు ఇప్పుడు చెప్పారు. ఎందుకంటే, 2011లో ఈ వాటర్ ప్రాజెక్టు తీసుకువస్తామన్నారు. కాని, ఇప్పటివరకు కూడా రూ.278 కోట్లు గత సంవత్సరం ఇస్తామన్న డబ్బులు ఎందుకివ్వలేదు? అదేవధంగా, ఈ సంవత్సరం ప్రస్తుత 2009-10 బడ్జెట్లో, మీరు 2011లో పూర్తి చేస్తామని ఇచ్చిన జిఓలో, ఇప్పుడు మంత్రిగారు చెప్పిన జిఓలో, జిహెచ్ఎంసీ ద్వారా రూ.576 కోట్లు, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ద్వారా రూ.501 కోట్లు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా రూ.393 కోట్లు ఇస్తామన్నారు. కాని, ఈ మూడింటిలో గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రూ.501 కోట్లలో రూ.250 కోట్లే ఇచ్చింది. రూ.501 కోట్లిస్తామని చెప్పి, రూ.250 కొట్లే ఇచ్చి, ఈ సంవత్సరం ఏ రకంగా పనులు ప్రారంభిస్తారు? అదేవిధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గత సంవత్సరం రూ.393 కోట్లు, ఈ సంవత్సరం రూ.393 కోట్లు, వచ్చే సంవత్సరం రూ.393 కోట్లు, మూడు సంవత్సరాల్లో ఇస్తామన్నారు. ఈరకంగా ప్రభుత్వం ఇచ్చిన హామి, ఇచ్చినటువంటి జిఓ ప్రకారం నిధులు కేటాయించకుండా, మంత్రిగారు 2011లో ఈ యొక్క గోదావరి వాటర్ హైదరాబాదుకు తీసుకొస్తామని చెప్పడం ఏదైతే ఉన్నదో, నిధులు లేకుండా ఏ రకంగా తీసుకువస్తారు? ఏదైనా మంత్రం వేస్తారా? ఈరోజు కలుషిత నీరు త్రాగి ప్రజలు చనిపోతావుంటే, కృష్ణా వాటర్ చాలా తక్కువ టైంలో, సుమారు 8 నెలల లోపల ఎందుకంటే, ఈరోజు గ్రేటర్ హైదరాబాదు పెరిగింది. సబర్బన్ మునిసిపాలిటీలు ఏవైతే ఉన్నాయో, ఆ మునిసిపాలిటీలలో రెండు రోజులకొకసారి, మూడురోజులకొకసారి వాటరిస్తున్నారు. ఆల్టర్నేటివ్ డే అంటున్నారు కాని ఎక్కడ వాటర్ లేదు. మీరు అక్కడ కూడా సబర్బన్ మునిసిపాలిటీలలో డెయిలీ వాటర్ ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

ప్రతిరోజు వాటర్ ఇవ్వాలనుకున్నప్పుడు, మీరు అతి తక్కువ ఖర్చుతోటి, అతి తక్కువ సమయంలో కృష్ణా మూడవ దశ తీసుకురావడానికి అవకాశముంది. ఏడు నుంచి ఎనిమిది వందల కోట్లలో, ఎందుకంటే సర్వే అయిపోయింది, ల్యాండ్ అక్విజిషన్ అయిపోయింది, సిబ్బంది అడిషనల్‌గా అవసరం లేదు, ఆల్‌రెడీ ఇప్పుడు అన్ని ఎక్విప్‌మెంట్స్ ఉన్నాయి. కేవలం మీరు రూ.700 కోట్లిస్తే, మూడవ దశ తీసుకువస్తే, ఈ వాటర్ ఆరు, ఏడు నెలల లోపల హైదరాబాదుకు తీసుకురావచ్చు. మీరు డెయిలీ వాటర్ ఇవ్వాలనుకుంటే, ఎందుకంటే గ్రేటర్ హైదరాబాద్‌లో అనేక మునిసిపాలిటీలు, శివారు మునిసిపాలిటీలను, శివారు గ్రామాలను కలిపారు. ఎక్కడైతే ఫ్లోరైడ్ వాటరుందో, నాగార్జున సాగర్ నుంచి ఇక్కడకు తీసుకువస్తున్న వాటర్‌లో ఫ్లోరైడ్ ఉన్నటువంటి గ్రామాలకు కూడా మంచి నీళ్లివ్వాలి, పటాన్ చెరువుకు మంచినీళ్లివ్వాలి. ఈ రకంగా మంచినీరు ఇవ్వాలంటే, మిగతా జిహెచ్ఎంసీ పరిధిలో లేనటువంటి గ్రామాలకు కూడా వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా మంచినీరు ఇవ్వాలనుకుంటే, మీరు కృష్ణా 3rd phase, ప్రభుత్వం భేషజాలకు పోకుండా, ఏ మాత్రం పట్టింపులకు పోకుండా, హైదరాబాద్ ఎమ్మెల్యేల యొక్క సూచన మేరకు మీరు నీరు తీసుకురావడం కోసం, కృష్ణ వాటర్ మూడవ దశ తీసుకురావాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా, గోదావరి వాటర్‌కి సంబంధించిన నీళ్ల విషయంలో కూడా ప్రభుత్వం వెంటనే జిఓ ప్రకారం ఇస్తామన్న నిధులను ఇవ్వాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా, ఈ రోజు డ్రైనేజికి సంబంధించిగాని, వర్షపు నీటి కాలువలకు సంబంధించి గాని, హైదరాబాద్ ఈరోజు గందరగోళంగా తయారయ్యింది.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయండి. It is a very serious issue. అందుకని, తొందరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి: కాబట్టి, ప్రభుత్వం ఈ విషయం ఆలోచన చేసి, హైదరాబాద్ నగర ప్రజల పట్ల వివక్షత చూపకుండా, దయచేసి ప్రభుత్వం ఈ యొక్క హైదరాబాద్ నగరానికి మంచినీటి విషయంలో గాని, డ్రైనేజికి సంబంధించిన పైప్‌లైన్ల నిర్మాణం విషయంలో గాని, వర్షపు నీటి కాలువల విషయంలో గాని, నిధులివ్వాలి. నిధులివ్వకుండా ఇది షాంగై నగరంగా, ఇది సింగపూర్ సిటీగా, హాంకాంగ్ సిటీగా ఏ రకంగా ముఖ్యమంత్రిగారు తయారు చేస్తారో, చెప్పాల్సిందిగా నేను కోరుతున్నాను.

ఉ.10.30

శ్రీ డి. సుధీర్‌రెడ్డి:- అధ్యక్షా, భోలక్‌పూర్ సంఘటన ఒక విషాధకరమైన సంఘటన. మనం ఇప్పుడు 2009 సంవత్సరంలో వున్నాం. ఎప్పుడో 1980 సంవత్సరంలో హైదరాబాదు నగరంలో తోళ్ల పరిశ్రమ నడుస్తుండేదంటే ఒక అర్థం వుంది. కాని, 2009 సంవత్సరంలో కూడా హైదరాబాదు నగరంలో తోళ్ల పరిశ్రమ నడుస్తుందంటే నిజంగా చాలా విచారించదగ్గ విషయం. తోళ్ల పరిశ్రమను తక్షణమే నగరంలో మూసివేసి శివారు ప్రాంతాలకు తరలిస్తే చాలా మంచిది. దీని వల్ల ప్రజల ఆరోగ్యాలు బాగు పడతాయి. తోళ్ల పరిశ్రమల వల్ల తీవ్రమైన కాలుష్యం ఏర్పడుతోంది. కేవలం తోళ్ల పరిశ్రమనే కాకుండా జి.హెచ్.యమ్.సి పరిధిలో వున్న అన్ని రకాలైన చిన్న చిన్న పరిశ్రమలను కూడా జనావాస ప్రాంతాలలో కాకుండా ఇతర ప్రాంతాలలో పెట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

మా నియోజక వర్గంలో కూడా చాలా చిన్న చిన్న పరిశ్రమలు నడుస్తున్నాయి. ఉదాహరణకు ప్లాస్టిక్‌తో చిన్న చిన్న బాటిల్స్‌ను మినరల్ వాటర్ నింపడానికి తయారు చేస్తున్నారు. ఆ ప్రక్రియలో కాలుష్యం ఎక్కువగా

విడుదలవుతుంది కాబట్టి ఈ పరిశ్రమలను తక్షణం మూసి వేయించినట్లైతే బాగుంటుందని మనవి చేస్తున్నాను. లేని పక్షంలో ఈ బాటిల్స్ తయారీ ప్రక్రియలో ప్లాస్టిక్‌ను చిన్న చిన్న ముక్కలుగా తయారు చేసి గ్రాన్యూల్స్‌గా చేసి వాటర్‌తో ఫ్లష్ చేయడంవలన కూడా కాలుష్యం ఎక్కువయ్యే అవకాశమున్నది. అందువల్ల ఈ రకమైన పరిశ్రమలను శివారు ప్రాంతాలకు తరలిస్తే చాలా మంచిది.

హైదరాబాదు నగరంలో అనేక వర్షపు నీటి కాలువలు, మురుగు నీటి కాలువలు ఉన్నాయి. మన దురదృష్టమేమిటంటే హైదరాబాదు నగరంలో వీటన్నింటిని స్టార్మ్ వాటర్ డ్రైన్‌లో కలపడం జరుగుతోంది. దీనివల్ల స్టార్మ్ వాటర్ డ్రైన్స్ అన్నీ కాలుష్యం పాలై వాటి గుండానే మంచి నీటి పైప్‌లైన్లు కూడా పోవడం మంత్రివర్యులకు తెలిసినవే. కాబట్టి ప్రభుత్వం తక్షణం స్పందించి మొదటి విడతగా మురుగు కాలువలమీదుగా పోతున్న మంచి నీటి పైప్‌లైన్‌లను తొలగించి మంచి నీటి పైపులైన్‌లను ప్రత్యేకంగా ప్రక్కనుంచి వేయాలని మనవి చేస్తున్నాను.

అలాగే గోదావరి జలాలను హైదరాబాదు నగరానికి తీసుకొస్తామని మంత్రివర్యులు చెప్పారు, చాలా చక్కటి ఆలోచన. ఎందుకంటే హైదరాబాద్ నగరంలో ప్రస్తుత జనాభా దాదాపు ఎనభై లక్షల పైమాటే. మనం ఏ రకమైన అభివృద్ధి పనులు చేయాలన్నా ఇరవై, ఇరవై అయిదు సంవత్సరాల ముందుచూపుతో ఆలోచించి పనులు చేయాల్సిన అవసరమున్నది. ఈరోజు మనం మంచి నీటి కొరకు ఒక్క కృష్ణా నది మీదనే ఆధారపడి, ఆ ఒక్క నది నుంచే మంచి నీటిని తీసుకువస్తే రాబోయే రోజులలో ఎప్పుడైనా ఒకటి రెండు సంవత్సరాలు వర్షాలు పడక కృష్ణా నది ఎండిపోతే ఇన్ని లక్షల మంది జనాభాకు మంచి నీరు ఏ విధంగా సరఫరా చేస్తామనేది ఒకసారి ఆలోచించాలి. ప్రభుత్వం ముందు చూపుతో రాబోయే రోజులలో ఈ జనాభాకు అనుగుణంగా కావలసిన నీటి సదుపాయాన్ని కల్పించాలంటే రెండవ ప్రత్యామ్నాయం ఇప్పటి నుంచే వెతుక్కోవలసిన అవసరమున్నది. దీనికి సాధ్యమైనంత తొందరగా నిధులు కేటాయించి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలి.

ముందుచూపు లేని ప్రతిపక్షాలు ఈ సమస్యను రాద్ధాంతం చేయడం చాలా శోచనీయం. కావున నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే మీరు చేస్తున్న కార్యక్రమానికి అవసరమైన నిధులను సాధ్యమైనంత తొందరగా కేటాయించి ఆ పనులను వెంటనే పూర్తి చేయాలని మీద్వారా నేను మంత్రివర్యులను కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, through you, first of all, I would like to ask the Hon'ble Minister the reasons for the incidence of Gastro Enteritis cases which were reported in Bholakpur area of Hyderabad city. As far as my knowledge goes, the water lines with which the drinking water is supplied have been laid during the period of the erstwhile Nizam. The pipelines which were laid during the Nizam's period, have neither been changed nor replaced with new ones. Now, I would like to request the Hon'ble Minister to stop an hike. For their incapability and irresponsibility towards Hyderabad Metro Water works, they have started blame game. They are blaming on the tannery business or small tannery units and some plastic units. These tannery and plastic units are in existence in that locality not from now, but from 100 years old. It is

not that any new tannery business has been set up there. After an unpleasant incident took place, they wanted to snatch employment from poor persons. Thus, blaming others for their own fault is not at all appropriate.

Secondly, I would like to ask the Hon'ble Minister what Master Plan was prepared after the outbreak of this pollution and incidents occurred where 12 people have died. How much amount was sanctioned? How much amount has been released? The figures which have been given and provided in the answer, in all responsibility I want to say, were right, but what has been mentioned about the value of works completed is totally false. They said that they have completed 70 lakhs worth works. These were the works which were sanctioned earlier and now Rs. 3 crores were sanctioned. I have these details. For improvement of sewerage system an amount of Rs. 3.40 crores was estimated. This amount was sanctioned after the people died. Though this amount was sanctioned, not even a single pie has been released so far. The only money which has been released is the compensation amount which has been given to the families who died. No amount towards improvement of sewerage system was released. Even today, polluted water is being supplied in Bholakpur area. I would to bring to your kind notice that today I went to Bolakpur. I have personally met the people and inspected the area. I have also got the sample of the polluted water . Why is still the Government not acting upon that? Life is very precious. Not one life Sir, we have lost 12 people. Why don't we consider the value of life sir? If this is not to be taken care of, again this will happen .

I would like to bring to the kind notice of the Hon'ble Minister that the negligence of Hyderabad Water Works Department is not a new thing. This is being continued since long. In 2002 Gas Outbreak, two thousand people were admitted in the Hospital. In July, 2005, 2,000 people and in 2007 on account of acute Diarrhea two thousand cases were reported. In 2008-09, 2,833 cases were reported. In 2009 there was Cholera outbreak in Bolakpur. Why is the Government not acting upon this seriously? The reason for Hyderabad Metro Water works not acting upon is that they do not have adequate funds. Through you I would like to make a request to the Hon'ble Minister to please merge the Hyderabad Metro Water works Sewerage Department with GHMC. At least both of them would work together with great efficiency. Sir when we merged MCH and made GHMC and when we changed HUDA into HMDA we wanted to have a Greater Hyderabad because the City has expanded by leaps and bounds. Why do all these Organizations not come together and work together? There are funds in GHMC but no funds in Water Works Department. At least they both can work together properly. The Government should consider this.

Through you, I would like to know from the Hon'ble Minister as to the total requirement of GHMC area as also the total areas where Hyderabad Metro Water Works Department was supplying water. What are the norms for supplying water? With your kind permission, I would like to give the details for the total drinking water being supplied. The total drinking water pipeline connection in the city of Hyderabad is 5,80,000 and in the surrounding Municipalities, it is 1,70,000. The total connections are 7,50,000. The requisitions which are pending for the new connection are more than 4.5 lakhs. Still, there are many areas which are unserved where they do not have water lines. What is the Government going to do in this regard? I would like to know. I would also like to know whether we are supplying water as per the International Standards or as per the Public Health Department of India norms or we have our own separate norms. What are those norms? Sir, through you I would like to know from where we are drawing the water. Whether it is from Krishna or from Singur, or Osmansagar or Manjira or Himayat sagar, How much water are we drawing sir?

Lastly, through you I want to ask the most important point about the third phase of Krishna water.. The Hon'ble Minister has given his reply that Government does not have any proposal for bringing the third phase of Krishna water. The Hon'ble Minister has given his reply stating that the cost of bringing Godavari water would be more than 3000 Crores. Instead of asking the reply, I will myself give the answer and again I would request the Hon'ble Minister to reply. On Godavari water, we are going to spend more than Rs. 3000 Crores. For bringing the third phase of Krishna water, only Rs. 700 Crores of rupees is required. That water will reach Hyderabad within 6 months. We are not against bringing of Godavari water. We can bring from the water allocated to us. For Hyderabad the allocated water from Krishna is 16.5 TMC in two phases. But, we are getting only 11 TMC. The remaining assured water is 5.5. TMC. If the Nagarjunasagar Dam is without water for five years also, still we can have our allocation. I have the details with me. I will give it to you.

MR.SPEAKER: Akbar please conclude.

SRI AKBARUDDIN OWAISI: I am concluding Sir.

The dead storage level of Nagarjunasagar is 150 TMC even when the rains won't befall for five years, this dead storage of water level is available and then the

assured water could be brought to Hyderabad. I would also like to point out about the un-served areas. They say that water is being supplied through tankers.

In old city about sewerage, this august House will be surprised to know that we have only 25% of sewerage staff. In my Constituency for 11 k.m. I have only 5 sewerage cleaning staff. How can 5 people clear 11 k.ms. The second thing is that the main sewerage line south to north - the main sewerage starts from Tadband via High court, Chadharghat and it ends at Amberpet. Every year amount is being collected for cleaning, but this sewerage main line has not been cleaned for the last 7 years. But they are collecting the bills. Here and there they are cleaning. For the last two years main sewerage lines NIS and SIS have not been proper.

ఉ. 10.40

I hope that the Hon'ble Minister would give his reply. Sir, please give me two more minutes. I will myself give the Minister's reply, as I know very well that the Hon'ble Minister will not give reply properly. I will just finish it in two minutes Sir.

The water supply as per International norm is 235 liters per capita demand. As per Central Health Department, that is 150 LPCD . GHMC has 135 liters per capita demand. For 75 lakhs population 135 liters if we take, the total requirement will be 101.25 crores liters of water for Hyderabad. We do not have that much Sir. For the last year summer we had 278 million gallons per day. The present supply during this summer was 34 Million gallons . That is 56 MGD extra. Every year average 75 MGD is increasing. . How are we supplying that? It is very important. Through you, I request the Government to please bring in the third phase of Krishna water. In old city there are many un-served areas. Many overhead reservoirs are to be constructed. Rajivgandhi nagar and Bandlaguda are also the un-served areas. Moreover, in old city there is no sewerage system as already stated, but they are collecting sewerage tax. I would like the Hon'ble Minister to react on this. Where there is a sewerage provided, there is a need to collect sewerage tax. But in old city we do not have sewerage but still sewerage cess tax is being collected. I request them to please provide sewerage and water lines in unserved areas also. Lastly, I request the Hon'ble Minister to call for a meeting of all the city Legislators. Regarding pollution, the Hon'ble Minister has stated in his reply that for pollution Rs. 27 Crores has been released. When a survey was conducted and the pollution lines were identified, it was found that the worth of works to be taken up was Rs. 200 Crores. When a proposal of Rs. 200 Crores is pending., they have given only Rs.25.00 Crores. How can we tackle the polluted water? Lastly, once again I request to

please call for a meeting of all the city Legislators in this regard and also ensure that third phase of Krishna water is taken up.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు, ఒక్క నిమిషం, కుతూహలమ్మ గారు మాట్లాడండి.

డా. జి.కుతూహలమ్మ(గంగాధర నెల్లూరు): అధ్యక్షా, ఈరోజు ప్రత్యేకత ఏమో నాకు అర్థం కావడం లేదు. ఒకటేమిటంటే, సింగల్ సప్లిమెంటరీ ఎప్పటి నుండి ఈరోజు అనేది. తరువాత రెండవది ఇప్పుడు జరిగింది లఘు చర్చనా? లేకపోతే క్వశ్చన్ అవరా?

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు ఏమైందంటే అమ్మ, కుతూహలమ్మ గారు నేను చెప్పేది మీరు వినాలి. ఇక్కడ మూడు క్వశ్చన్స్, ముగ్గురు సభ్యులు వేరే, వేరే క్వశ్చన్స్ ఇచ్చారు. సింగిల్ సప్లిమెంటరీస్ మూడింటికి కలిపి, మన అసెంబ్లీ సెక్రటేరియట్ క్లబ్ చేసింది కాబట్టి, ఒక్కో పార్టీ నుంచి ఒక్కొక్కరికి ఇచ్చాం దాంట్లో. అందుకని ముగ్గురికి అలవ్ చేయడం జరిగింది.

శ్రీమతి టి.మణెమ్మ(ముషీరాబాద్): అధ్యక్షా, ..........

శ్రీ టి. హరీష్ రావు: స్పీకర్ సార్, మణెమ్మ గారిని మాట్లాడనీయండి. ఆమె సిటి ఎమ్మెల్యే కదా! అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: మణెమ్మ గారు సిగ్నటరి కాదండి.

డా. జి.కుతూహలమ్మ: సార్, మణెమ్మ గారికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

**(సభలో అధికారపార్టీ సభ్యుల నుండి మణెమ్మ గారు హైదరాబాద్ నగర శాసన సభ్యురాలు కాబట్టి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ స్పీకర్ గారిని కోరారు.)**

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, ఇంకొసారి అవకాశం ఇస్తానమ్మ. ఇంకొకసారి మాట్లాడేందుకు ఖచ్చితంగా అవకాశం మీకు ఇస్తాను. O.K. on public demand, Manemma garu.

(సభలో నవ్వులు)

శ్రీమతి టి. మణెమ్మ: అధ్యక్షా, భోలక్‌పూర్ విషయంలో, బై ఎలక్షన్లు వచ్చినాక, గౌరవ ముఖ్యమంత్రి గారు భోలక్‌పూర్ విషయంలో రూ.44.00 లక్షలు మంజూరు చేశారు. మంజూరు చేసిన తరువాత అంతలో సాధారణ ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చింది. తరువాత పనులు మొదలైనాయి. తదుపరి క్రొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వం పదకొండున్నర కోట్లు మంజూరు చేసింది. పనులు జరుగుతూనే వున్నాయి. నేను అసెంబ్లీలో వున్న సమయంలో నాకు అక్కడి ప్రజలు ఫోన్ చేసి మంచినీటి కొళాయిల్లో మురికి నీరు వస్తుందని చెప్పిన కారణాన నేను వెంటనే అక్కడికి వెళ్లి చూడడం జరిగింది. అక్కడ నీటి కొళాయిల కనెక్షన్‌ను మరమ్మత్తు చేయాలనే ఉద్దేశంతో వెంటనే కట్ చేశారు. కనెక్షన్ కట్ చేసినాక తెల్లవారితే ఎట్లా

వస్తాయి మురికినీళ్లు? ప్రతిపక్షపార్టీలు కావాలనే, కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని మరియు అధికారపార్టీకి చెందిన జంట నగరాల శాసన సభ్యులను బద్నామ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయి. నాకు తెలిసినంత వరకు జరి గిన సంగతి అది. ఐదారు మంది అధికారులు భోలక్ పూర్ ప్రాంతంలో పనులు చేయిస్తూనే వున్నారు. నేను రోజు అక్కడకు వెళ్లి పనులను పర్యవేక్షిస్తున్నాను. మా పార్టీని బద్నామ్ చేసేందుకే వాళ్లు ప్రయత్నిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: జయప్రకాష్ నారాయణ్ గారు,

డా. ఎన్.జయప్రకాష్ నారాయణ్(కూకట్‌పల్లి): అధ్యక్షా, సమయం మించిపోతుందని నాకు తెలుసు. అందుచేత నేను చాలా క్లుప్తంగా సభకు తెలియపరుస్తున్నాను. ఇది కేవలం భోలక్‌పూర్ సమస్యే కాదు. హైదరా బాద్ నగరంలో వందలాది బస్తీల్లో మురుగునీరు మంచినీళ్లల్లో కలిసిపోతున్నాయ్. ఇటీవల తొంభైతొమ్మిది చోట్ల నీటిని శాంపిల్స్ తీసుకుంటే, తొంభై ఆరింటిలో పాయింట్ వన్ పి.పి.ఎం.కంటే తక్కువ క్లోరిన్ వున్నది. వుండవల సినది కనీసం పాయింట్ టు పి.పి.ఎం. తొంభై తొమ్మిదిలో తొంభై ఆరు శాంపిల్స్‌లో పాయింట్ వన్ కంటే తక్కు వగా వుంది. ఎందుకంటే, పాయింట్ వన్ కంటే తక్కువ అంటే మీటర్ రికార్డ్ ఇచ్చేది కాబట్టి పాయింట్ వన్‌గా వచ్చింది అంతే, అది సుమారుగా సున్న వున్నట్టే లెక్క. అలాగే నలభై నాలుగు శాంపిల్స్‌లో బ్యాక్టీరియా కోసం టెస్ట్ చేస్తే, పద్దెనిమిది శాంపిల్స్‌లో బ్యాక్టీరియా వున్నట్లు తేలింది. అది నగరంలో. ఏమవుతుందంటే, సోర్స్‌లో ఒకవేళ క్లోరిన్ చేర్చినా కూడా, వన్ పి.పి.ఎం. కొన్ని సందర్భాల్లో టు పి.పి.ఎం. సోర్స్‌లో క్లోరిన్ ఇచ్చినా కూడా, డిస్ట్రిబ్యూష న్‌లో కంజూమర్ దగ్గరకు వచ్చే సరికి పాయింట్ వన్ కంటే తగ్గిపోతుంది కొన్ని సందర్భాల్లో. కారణం ప్రధానంగా స్థానికంగా డిస్ట్రిబ్యూషన్ మెయింటెనెన్స్ చేయకపోవడం, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ గారు చెప్పినట్టుగా వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డ్ మరియు మున్సిఫల్ కార్పొరేషన్ విడివిడిగా పనిచేయడం.

మిస్టర్ స్పీకర్: రైట్, కంక్లూడ్ చేయండి.

డా. ఎన్.జయప్రకాష్ నారాయణ్: కంక్లూడ్ చేస్తాను. ఇవేళ నగరంలో ఎంక్రోచ్‌మెంట్లు జరిగిపోతుంటే, జి.హెచ్.ఎం.సి. స్థానికంగా పట్టించుకోకపోవడం చేత వాటర్ లైన్స్ మీద కన్‌స్ట్రక్షన్స్ వస్తున్నాయి.
ఉ.10.50

మెట్రోపాలిటన్ వాటర్ సప్లయి బోర్డు ఇవి అన్ని చేయాలన్నాకూడా ఎన్‌క్రోచ్‌మెంట్సు తొలగించడానికి అవకాశం లేదు. నిధులు లేవు, జిహెచ్ఎంసికి 3500 కోట్ల రూపాయలు బడ్జెటు వుంటే మెట్రోపాలిటన్ సప్లయి బోర్డుకి నెలకు 23 కోట్ల రూపాయలు ఆదాయం వస్తే 16 కోట్ల రూపాయలు పంపింగ్ కాస్టు, 5 వేల మంది సిబ్బందికి జీతాలు చెల్లించే పరిస్థితి కూడా లేదు. ఇంకా వాళ్లు పని ఏమి చేస్తారు? ఏ రకమైన కోఆర్డినేషన్ లేక వాటర్ లైన్ వేస్తే దానిపైన జిహెచ్ఎంసి, ఎంసిహెచ్ బయట వున్న ప్రాంతాలు సివరేజ్ చూస్తే జిహెచ్ఎంసి తీసుకుంది. నేను మంత్రిగారిని సూటిగా ప్రశ్నించేది ఇప్పటికైనా జిహెచ్ఎంసిని గ్రేటర్ హైద్రాబాదు మెట్రోపాలిటన్ వాటర్ సప్లయి అథారిటీని విలీనం చేసే ప్రతిపాదన వుందా? దానిని ప్రత్యేకంగా ఏజన్సీగా చూడండి, కాని జిహెచ్ఎంసి పరిధిలోనే దానికి స్వయంప్రతిపత్తి ఇవ్వండి. నిధులు పూర్తిగా సమన్వయం వుండి ఒకళ్లు మీద ఒకళ్లు దూషించుకోవడం కాకుండా దయచేసి త్వరలోనే చట్టాన్ని తీసుకొచ్చి విలీనం చేయవలసిందిగా కోరుతున్నాను. వారు నిర్దిష్టంగా ఈ రకమైనటువంటి హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు(సిద్దిపేట): అధ్యక్షా, కృష్ణానదీ జలాలు హైద్రాబాదు ప్రజల హక్కు. హైద్రాబాదు నగరం కృష్ణానది పరివాహక ప్రాంతంలో వస్తుంది. కాని ప్రభుత్వం థర్డ్ ఫేజ్ కృష్ణా ప్రారంబించ కుండా మరి ఈ రోజు గోదావరి నుంచి నీరు తేవడానికి ప్రయత్న చేస్తున్నారు. ఇక్కడ రెండు విషయాలు బాగా ఆలోచించాల్సిన అవసరం వుంది. గోదావరి నుంచి నీరు తేవాలంటే 3,250 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. అది కూడా ప్రాణహిత నుంచి మీరు బ్యారేజి నుంచి తెస్తామన్నారు. ప్రాణహిత బ్యారేజికి ఇప్పుడు మహారాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడుతావుంది. ఇంతవరకు దానికి ఎలాంటి క్లియరెన్సు రాలేదు. బ్యారేజ్ కట్టకుండా అక్కడ నుంచి నీరు తెచ్చే అవకాశం లేదు. కృష్ణ నుంచి తెచ్చుకోడానికి ఇప్పటికే రెండు ఫేజ్‌ల లైన్సు వేసుకున్నాము, ల్యాండ్ అక్విజిషన్ అవుసరం లేదు. కేవలం 750 కోట్ల రూపాయలతోనే సంవత్సరం లోపలే నీరు తెచ్చుకొనే అవకాశం వుంది. సంవత్సరం లోపల నీరు తెచ్చుకొనే అవకాశం వుండగా ప్రభుత్వం ఈ రోజు కృష్ణా నదీ జలాలను పెన్నా బేసిన్‌కు తరలించడం కోసమే హైద్రాబాదుకు నీరు తేకుండా అవుతున్నారు. దీనివల్ల దాదాపు 2,500 కోట్ల రూపాయలు అదనపు భారం హైద్రాబాదు నగర ప్రజల మీద పడుతుంది. ప్రభుత్వం అయితే డబ్బులు ఇవ్వదు. అల్టిమేట్‌గా హెచ్‌ఎండబ్ల్యుఎస్ వాళ్లు ఈ భారాన్ని అంతా హైద్రాబాదు నగర ప్రజల మీద వేస్తారు. ఇందులో ఇన్షియల్ ఎక్స్‌పెండిచర్ కాకుండా థర్డు ఫేజ్‌లో లిఫ్టింగ్ వున్నది. రెగ్యులర్ మెయిన్‌టెనెన్స్ పెరుగుతుంది, పవర్ బిల్సు అదనంగా ప్రజల మీద పడే అవకాశం వుంది. దయచేసి మంత్రిగారిని కోరేది నిజంగా హైద్రాబాదు నగరానికి నీరు ఇవ్వాలను కుంటే కృష్ణా థర్డు ఫేజ్ వెంటనే ప్రారంభించండి 750 కోట్ల రూపాయలు అయ్యే దానిని 3,250 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి దాదాపు 2,500 కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారు. ఇది కాంట్రాక్టరు బ్రతికే దానికే కాని హైద్రాబాదు నగర ప్రజలకు నీరు ఇవ్వడానికి కాదు. దయచేసి మంత్రిగారు దీనిని పునపరిశీలించి కృష్ణా థర్డు ఫేజ్ ప్రారంభించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామ నారాయణరెడ్డి:అధ్యక్షా, మెయిన్ ప్రశ్న భోలక్‌పూర్ ఇన్సిడెంట్ మీద జరిగినటువంటిది. సమాధానంలో ముందే చెప్పాను, భోలక్‌పూర్ ఇన్సిడెంట్ జరగడం అనే అటువంటిది చాలా బాధాకరం, ఇది ఎవరు కూడ హర్షించ దగినటువంటిది కాదు. మాకు కంప్లైంట్ వచ్చిన వెంటనే దానిమీద ప్రత్యేక మైన శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఇందులో కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కూడా వుందనిచెప్పి తేలిన తరువాత నిర్లక్ష్యం చేసిన అధికారుల మీద వెంటనే చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ భోలక్‌పూర్ ఇన్సిడెంట్ జరిగిన తరువాత ఆ ప్రాంతాలలో వున్నటువంటి పైపులైన్ డ్యామేజ్ అయి సివరేజ్‌లైన డ్రింకింగ్ వాటర్ పైపులైన్స్ కలిసినవి.ఆయొక్క పొల్యూటెడ్ వాటర్‌కి కారణం ఏది అయిందో అటువంటి పైపులైన్సు అన్నిటిని కూడా దాదాపు 70 లక్షల రూపాయల అంచనాతో వెంటనే దానిని మార్పు చేయడం జరిగింది. అక్కడ వున్నటువంటి సివరేజ్ లైన్లు మార్చాల్సిన ఆవసరం వుంది. ఆ సివరేజ్ లైన్స్ కూడా పురాతనమైనటువంటివి డ్యామేజ్ అయినది. దానిని మార్చడానికి ఈ ప్రభుత్వం 3 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు చేసినది. సంబంధించిన టెండర్లు కూడాపిల్చి పూర్తి చేయడం జరిగింది. ఎగ్జిక్యూషన్ ఏజన్సీని కూడాఫిక్స్ చేయడం జరిగింది. వాళ్లకి వర్క్ ఆర్డర్ కూడా ఇవ్వబోతున్నాము. సివరేజ్ లైన్లు కూడా వెంటనే మార్చే ప్రయత్న చేయడానికి అన్నీ విధాల చర్యలు తీసుకుంటాము. అదే విధంగా బోలక్‌పూర్ లాంటి అనేక మురికి వాడలు ఉన్నాయి. ఇటువంటి ప్రమాదం వచ్చే అవకాశలు వున్నవి ఎన్నో చెప్పి వాటిని కూడా మేము సర్వే చేయడం జరిగింది. దాదాపు 25 మురికి వాడలను డ్రింకింగ్ పైపు లైన్లు కాని అలాగే సివరేజ్ లైన్లు కాని మార్చాలని అధికారులు నివేదిక ఇవ్వడం జరిగింది. దానికి అవసరమైన 27 కోట్ల రూపాయల నిధులు అవసరం అవుతాయని చెప్పి సమగ్రమైన నివేదిక ఇవ్వడం జరిగింది. ఈ 27 కోట్లరూపాయలు వెంటనే మంజూరు చేసి

మురికి వాడల్లో వున్న పైపు లైన్లను మార్చాల్సిన అవసరం వుంది,వాటిని మార్పు చేయడానికి వాటర్ బోర్డుకి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే మంచి నీటి నాణ్యతను చూసి ఆ ప్రాంతాలలో 10 కోట్ల రూపాయల వ్యయంతో మంచి నీటి శుద్ధి ప్రణాళికకు కావలసిన పనులు చేపట్టడం జరుగుతుంది. మొత్తం మీద ఆ ప్రాంతాలలో కాని ఇతర ప్రాంతాలలో కాని 150 కోట్ల రూపాయలతో డ్రింకింగ్ వాటర్ పైపులైన్లు ఎక్కడెక్కడ అవసరం అవుతాయో అవి అన్నీ చేయడానికి చర్యలు తీసుకుంటాము. మరొక విషయం కలుషిత నీరు వస్తున్న పైప్‌లైన్స్ ఇవి అన్నీ కూడా డిఫెక్టివ్ పైపు లైన్సుగా పాతివేసి ఆర్‌సిసి పైప్సు క్రింద వాటిని ఆర్వే కన్సల్‌టెంట్ వాళ్లు చేయడం జరిగింది. కన్సల్‌టెన్సీ కూడా రిపోర్టు తయారు చేస్తున్నారు. ఆ రిపోర్టు కూడా ఇవ్వడం జరుగుతుంది. ఇవాళ వాళ్ల రిపోర్టు ప్రకారం చూస్తే వివిధ డివిజన్సులో ఈ పనులు పూర్తి చేయడానికి 36 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని చెప్పి ఇవ్వడం జరిగింది. దాని టెండర్సు కూడా ఇప్పటికే పిలవడం జరిగింది. ఇవాళ హైద్రాబాదు కార్పొరేషన్ పరిధిలో మొత్తం మీద పైపు లైన్లు అన్ని మార్చాలని అంటే కొన్ని డివిజన్సుకి సంబంధించినంతవరకు డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ స్ట్రెంగ్తెన్ చేయడానికి జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎంలో 230 కోట్ల రూపాయలు పనులు కూడా ఇప్పటికే చేపట్టడం జరిగింది. మరొక విషయం హైద్రాబాదు మంచినీటి సప్లయిని ఈ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ని తీసుకోవడానికి 10 జోన్సులో 300 కోట్ల రూపాయలతో కోర్ సిటీ ఏరియాలో డిపిఆర్‌ఎస్ అన్నీ కూడా రెడీ చేశాము. 10 జోన్సులో 300 కోట్ల రూపాయల పనులు మంజూరు చేయడం జరిగింది. మిగిలినటువంటి జిహెచ్ఎంసి ఏరియా పరిథిలో 350 కోట్ల రూపాయలతో డిపిఆర్‌సిలు తయారు అయినాయి వాటిని కేంద్ర ప్రభుత్వానికి పంపించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇవాళ జిహెచ్ఎంసి ఏరియాలో వున్నటువంటి ఫెరిఫెరల్ ఏరియాలో 12 మున్సిపాలిటీస్‌కి సంబంధించి ఈ డిపిఆర్ఎస్ అన్ని కూడా స్టేట్ లెవెల్ కమిటి అప్రూవ్ చేసింది. జెఎన్ఎన్ఆర్‌యుఎంతో దీనికి నిధుల కొరకు 2,577 కోట్ల రూపాయలు ఇంకా అవుతుందని దానికి ప్రతిపాదనలు పంపించడానికి ఏర్పాటు చేస్తున్నాము. హైద్రాబాదు మెట్రో వాటర్ వర్క్స్ వాళ్లు 1,33,707 శ్యాంపుల్స్ తీసుకున్నారు. 507 శ్యాంపుల్సులో నీరు సరిగా లేదు అనేటటువంటిది వస్తే శ్యాంపుల్సు తీసిన ప్రాంతాలలో రెక్టిఫై చేసి మంచినీరు విడుదల చేయడం జరిగింది. అలాగే ప్రయివేటు సంస్థలు ఉన్నాయి. ఐపిఎం 5,621 శ్యాంపుల్స్‌లో 162 శ్యాంపుల్స్‌లో నీరు సరిగా లేదని వచ్చింది.అందులో 143 ప్రాంతాలలో సరిచేసి మంచి నీరు విడుదల చేయడం జరిగింది. అలాగే ఐహెచ్‌సి వాళ్లు 8,280 శ్యాంపుల్స్ తీశారు. అందులో 39 శ్యాంపుల్స్‌లో మంచినీరు సరిగా లేదని చెప్పారు. ఈ ప్రాంతాలను కూడా రెక్టిఫై చేయడం జరిగిందని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.11.00

అధ్యక్షా, ఈ భోలక్‌పూర్ ప్రాంతంలో మేము సోషల్ ఎకానమీ సర్వే కూడా చేయించడం జరిగింది. ఈ ప్రాంతంలో దాదాపుగా 13 స్లమ్స్ వున్నాయి. ఇందులో 2,035 కుటుంబాలు నివసిస్తున్నాయి. 10,656 మంది జనాభా వున్నారు. ఇందులో పర్మనెంట్ హౌసెస్ వచ్చి 1451 వున్నాయి. ఎసీసీ తో వున్న ఇళ్లు దాదాపు 1,046 వున్నాయి. పూరి గుడిసెలు 41 వున్నాయి.....

మిస్టర్ స్పీకర్ః మంత్రి గారు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, చాలా అడిగారు. ఇవి అన్ని పూర్తి వివరాలు ఇస్తే గాని చెప్పలేము

మిస్టర్ స్పీకర్ః సిట్టింగ్ ఎంఎల్ఏలు మీటింగ్ అడుగుతున్నారు. మీరు మీటింగ్ పెట్టుకుంటున్నారా?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, ఒకటి రెండు విషయాలు చెప్పి మీటింగ్ గురించి కూడా చెప్పుతాను. కాబట్టి ఈ రోజు వివరాలు అన్ని కూడా వున్నాయి. నేను ఇవ్వడానికి నాకు ఏమి అభ్యంతరం లేదు. ఈ సంఘటన జరిగిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు వున్నటువంటి అడిషనల్ కమిషనర్ ఐఏఎస్ అధికారిని విచారణకు ఆదేశించడం జరిగింది. వారు ఇచ్చినటువంటి ఫైండింగ్స్ కూడా తీసుకున్నాము. అందులో ఈ యొక్క స్ట్రీట్ ట్యాప్స్ ఏవైతే వున్నాయో ఈ ట్యాప్స్ వల్ల ఆ నీరు ప్రెజర్ తగ్గినప్పుడు ఈ మురికి నీరు అంతా కూడా మరల పైప్‌లలోకి పోవడం తిరిగి ఆ పైపుల ద్వారా అవి పట్టుకున్నప్పుడు రావడం అనేది ఒక విషయం. రెండవ విషయం ఈ టాప్స్ పైపులైన్లు ఓపెన్ కావడం, సివరేజ్ లైన్స్ రావడం, కలుషిత జలం రావడం అనేది, వాటికి వున్నటువంటి లెవెల్స్ సరైన విధానంలో రూపకల్పన చేయని దాని వల్ల ఒక దానికి ఒకటి క్రాస్ ఏర్పడడం వలన, ఎప్పటికప్పుడు డ్యామేజీ అయినప్పుడు అంతా కూడా ఈ మురికి నీళ్లు మంచి నీళ్ల పైపులలోకి పోయి కలుషిత నీరు రావడం జరుగుతుంది. అయితే వీటి తోటి అక్కడ వున్న తోళ పరిశ్రమ వల్ల ప్లాస్టిక్ పరిశ్రమలలో కూడా వీటి వల్ల కొంత నష్టం జరుగుతుందనే విషయం కూడా ప్రభుత్వానికి నివేదిక వచ్చింది. దీని మీద కూడా చర్య తీసుకోమని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులకు తమరి ద్వారా చివరిగా తెలియజేయడమేమనగా, గడిచిన 5 సంవత్సరాలలో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌కు సంబంధించి అంతకు ముందున్నటువంటి ఎంజిహె చ్ గాని, జిహెచ్ఎం అయిన తర్వాత ఇప్పటి వరకు మంచి నీటి కార్యక్రమానికి 1520.91 కోట్ల రూపాయలు మంజూరు చేశాము. ఈ హైదరాబాద్ నగరానికి 1,028 కోట్ల 70 లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. అలాగే, సివరేజ్ లైన్‌లు వున్నాయి. సివరేజ్ లైన్‌లో కూడా జెఎన్ఎన్‌యుఆర్ఎం లో 935 కోట్ల 55 లక్షల రూపాయలను మంజూరు చేశాము. బడ్జెట్ నిధుల నుంచి ఇతర పనులకు కూడా మరో 95 కోట్ల రూపాయలను మంజూరు చేసి 1,030 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. ఈ పనులు వివిధ దశలలో వున్నాయి. ఇప్పటికి 123 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. మొత్తం మీద మంచి నీటి సరఫరాకు సివరేజ్ లైన్స్‌కి వాటి నాణ్యతను పెంచడానికి 2,551 కోట్ల రూపాయలు మంజూరు అయితే 1151 కోట్ల రూపాయలు హైదరాబాద్ నగరములో గడిచిన 5 సంవత్సరాలలో ఈ ప్రభుత్వం ఖర్చు చేసిందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ రోజు గోదావరి వాటర్, కృష్ణ వాటర్ గురించి చెప్పారు. ఈ రోజు గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధి చాలా విస్తృతం అయింది. దాదాపు 80 లక్షల జనాభా వున్నటువంటిది. ఇప్పటికే కృష్ణా నది నుంచి మనం కృష్ణ ఫేజ్-I, కృష్ణ ఫేజ్- II రెండు విభాగాలుగా మనం మంచి నీటిని తెచ్చుకుంటున్నాము. ఈ రోజు ఇంత పెద్ద మహానగరంలో, ఎక్కడైనా ప్రపంచ వ్యాప్తంగా చూసినా కూడా పెద్ద పెద్ద మహానగరాలు ఏర్పాటు చేసేటప్పుడు కేవలం ఒక సోర్స్ మీద ఆధారపడి త్రాగునీటిని తీసుకొని వచ్చినట్లైతే ఎప్పుడైనా ఆ ప్రాంతంలో ఒక ఫెయిల్యూర్ అనేది ఏర్పడినప్పుడు మహానగరాలు అన్ని నీటికి కటకటలాడిన పరిస్థితులలోనే ఒక ముందు చూపుతో ఈ ప్రభుత్వం కృష్ణ ఫేజ్-I, కృష్ణ ఫేజ్- II రెండు విభాగాలుగా మనం మంచి నీటిని తెచ్చుకుంటున్నాము. కాబట్టి మరొక అవకాశం వున్నటువంటి గోదావరి నదీ నుంచి నీటిని తెచ్చుకున్నట్లైతే ఈ హైదరాబాద్ నగరానికి శాశ్వతమైన త్రాగునీటి సమస్య పరిష్కారం ఇవ్వగలమనే ఒక విజన్‌తో డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయం గోదావరి ఫేజ్-I రు.3335 కోట్లతో తీసుకోవడం జరుగుతుంది. తప్పనిసరిగా అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశలో మేము ప్రయాణం సాగిస్తున్నాం. ఇప్పటికే రు. 600 కోట్ల పనులు ఈ యొక్క గోదావరి ఫేజ్-I మీద మేము ఖర్చు పెట్టడానికి నిధులు ఇవ్వడం జరిగింది.

పనులు జరుగుతున్నాయి. అనుకున్న లక్ష్యం లోపల ఈ కార్యాన్ని మేము సాధిస్తామనే నమ్మకం మాకు వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. చివరగా హైదరాబాద్ సిట్టింగ్ శాసనసభ్యులు అడిగినటువంటి సమావేశం జిఎంసిహెచ్ అధికారులతో, మెట్రో వాటర్ బోర్డు అధికారులతో తమ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహిస్తాము. తప్పనిసరిగా ఆ యొక్క కార్యక్రమము చేస్తాం. పెద్దలు జయప్రకాశ్ నారాయణ్ గారు అడిగినట్లు ఈ మెట్రో వాటర్ బోర్డును, గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌ను విలీనం చేస్తే బాగుంటుదనే సూచన వారు గాని, అక్బరుద్దీన్ ఓవైసి గారు గాని చెప్పడం జరిగింది. ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారు దీని మీద ఒక ఆలోచన చేశారు. వారి స్థాయిలో సమావేశం కూడా జరిగింది. వారు కొన్ని సూచనలను ఇచ్చి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. త్వరలోనే హైదరాబాద్ మెట్రో బోర్డు అథారిటీని, జిహెచ్ఎంసి పరిధిలోకి తీసుకొని వచ్చేటటువంటి చట్టాలను మార్చాల్సిన అవసరం వుంది. దీనిలో రెండు డిఫరెంట్ యాక్ట్స్ కాబట్టి ఈ రెండు చట్టాలను కూడా ఎమెండ్ చేస్తు వాటిని ఏకీకృతం చేయడానికి కావాల్సిన కార్యక్రమాన్ని చేయడానికి మా శాఖ ద్వారా ప్రయత్నం చేస్తున్నాము. అదేవిధంగా ఈలోగా మెట్రో వాటర్ బోర్డుకి నిధుల ఇబ్బంది లేకుండా వుండే దానికి ముఖ్యమంత్రి గారు ఇటీవలనే ఆదేశాలు ఇచ్చారు. జిహెచ్ఎంసి లో వచ్చే ట్యాక్స్‌లో కొంత శాతం హైదరాబాద్ మెట్రో బోర్డు అథారిటీ వర్క్స్‌కు దానిని మార్పు చేయాలి. వారికి కూడా ఆ డబ్బు నిధులను విడుదల చేయాలని ఒక అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్‌ను ప్రభుత్వం నుంచి విడుదల చేశామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: It is enough. The Hon'ble Minister is going to convene a meeting with all of you. It is enough. For more than 45 minutes, we are on this question. One Member was questioning as to how much time we will take.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, గుడిగుడి గుంచం లాగ_ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి గారి సమక్షంలో మీటింగ్ అయినప్పుడు అధికారులు చాలా స్పష్టంగా......

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా,ఇది చాలా సుదీర్ఘమైన ప్రశ్న. అందులో మూడు ప్రశ్నలను కలిపి సమాధానం చెప్పమన్నారు. అందరు సభ్యులు అడిగినటువంటి అన్ని విషయాలను కూడా ప్రస్తావన చేసి చెప్పడం జరిగింది. ప్రత్యేకంగా గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు ఇది ఏదో గుడిగుడి గుంచమో లేక తిరిగలి వ్యాపారమో అని అంటే అది సరైనటువంటి మాట కాదు. గౌరవ సభ్యుల కోరిక మేరకు నేను అందరు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తానన్న హామిని కూడా తమరి ద్వారా ఇవ్వడం జరిగింది. దీనికి కూడా వారు నిరసన తెలియజేస్తానంటే అప్పుడు సమావేశానికి కిషన్ రెడ్డి గారు పిలువ వద్దు అని అంటారా అది కూడా తమరు ఆదేశం ఇస్తే తమ ఆదేశాల ప్రకారం నేను నడుచుకుంటాను.

MR. SPEAKER: The Hon'ble Minister is going to convene a meeting with all the city MLAs. You discuss with him. Now, let us go on to the next question.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి సమక్షంలో గ్రేటర్ హైదరాబాద్ ఆఫీసు వాళ్లందరూ మీటింగ్ పెట్టినప్పుడు చాలా స్పష్టంగా వాళ్లు ప్రపోజల్ చేశారు. నీటి కాలువ నిర్మాణమునకు, మురుగు నిర్వహణకు రు.6240 కోట్లు కావాలని, గ్రేటర్ హైదరాబాదు ప్రజలకు త్రాగు నీటి సరఫరాకు రు.2,577 కోట్లు కావాలని, పాత బల్దియా పరిధిలో మురుగు నీటి వ్యవస్థకు రు.1200 కోట్లు కావాలని, పాత బస్తీలో సివరేజ్ మాస్టర్ ప్లాన్‌కు రు.400 కోట్లు కావాలని, అసలు ఈ బడ్జెట్‌లో వాటర్ బోర్డు వ్యవస్థకు రు. 36 కోట్లు ఇచ్చింది.

ఈ పైపుల నిర్వహణకు, నిర్మాణం కోసం ఇచ్చింది. అదేవిధంగా జీఓలో వారు ఇచ్చిన డిటేల్స్ ప్రకారం నిధులు 2008 -09 వ సంవత్సరమునకు రు.778 కోట్లు కావాలంటే ఒక పైసా ఇవ్వలేదు.
ఉ.11.10

వాటర్ వర్క్స్‌కు ఈ సంవత్సరం రు. 1,471 కోట్లు అవసరం ఉంటే, ప్రభుత్వం రు.250 కోట్లు మాత్రమే కేటాయించింది. ఎమ్.సి.హెచ్ వద్ద అసలు డబ్బు లేదు. ప్రభుత్వం వాటర్‌వర్క్స్‌కు కేటాయించవలసిన 3,376 కోట్లు ఏ రకంగా కేటాయిస్తుంది? హైదరాబాదు నగరం పట్ల ఈ ప్రభుత్వం పూర్తి వివక్షతతో వ్యవహరిస్తోంది. హైదరాబాదు గురించి పేరుకు మాత్రమే అధికారులందరూ పెత్తనం చేస్తారు తప్ప, నిధుల విషయంలో, హైదరాబాదు నగరానికి సంబంధించిన సమస్యల పట్ల స్పందించరు. హైదరాబాదు నగరంలో వర్షం వస్తే ట్రాఫిక్ జామ్ అవుతుంది. మన అసెంబ్లీ ముందే ట్రాఫిక్ జామ్ అవుతుంది. హైదరాబాదు నగరంలో వర్షం వచ్చినా, వరద వచ్చినా ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వ అధికారులు ఓల్డ్ ఏజ్ పింఛన్ల గురించి చెప్పారు. మిగతా ప్రదేశాలలో రెండు లక్షలు , మూడు లక్షలు ఇస్తూ హైదరాబాదు నగరంలో రు.60,000 మాత్రమే ఓల్డ్ ఏజ్ పింఛన్ ఇస్తున్నారు. భోలక్‌పూర్‌లో జరిగిన సంఘటన దేశంలో ఎక్కడా కూడా జరగలేదు. ఈ ప్రభుత్వం హయాంలో కలుషిత నీరు త్రాగడం వల్ల 13 మంది భోలక్‌పూర్‌లో చనిపోయారు. అయినా ప్రభుత్వం నిద్ర లేవలేదు. ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది. ప్రకటనలకు మాత్రమే పరిమితమవుతోంది. హైదరాబాదు అభివృద్ధి విషయంలో ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా, కస్నెర్ర చేస్తే సమస్య పరిష్కారం కాదు. కృష్ణా జలాలు తెమ్మన్నాం తప్ప గోదావరి జలాలు వద్దని మేము అనలేదు. జి.ఓ ప్రకారం గోదావరి జలాలు తీసుకురావడం కోసం నిధులు కేటాయించాలి. కృష్ణా మూడవ దశ ప్రారంభించి, కృష్ణా జలాలను హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం తీసుకురావాలి. కృష్ణా జలాలను తీసుకురానందుకు, గోదావరి జలాలు తీసుకురావడానికి నిధులు కేటాయించనందుకు, హైదరాబాదు అభివృద్ధి పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, భారతీయ జనతా పార్టీ తరపున నేను నిరసన తెలియచేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(గౌరవ సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు చాలా స్పష్టంగా సమాధానం చెప్పాను. 1956 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత 2004 వ సంవత్సరంలో డా. రాజశేఖర్ రెడ్డి గారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు ఎమ్.సి.హెచ్ జి.హెచ్.ఎమ్.సిగా మారే వరకు ఇంత పెద్ద ఎత్తున నిధులు ఖర్చు పెట్టిన ప్రభుత్వాలు గతంలో ఎప్పుడూ లేదు. రాష్ట్ర మొత్తం మీద మున్సిపాల్టీలకు సంవత్సరానికి కేవలం రు. 1,520 కోట్లు ఖర్చు పెడుతుంటే, హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ఒక్క దానికే గడచిన రెండు, మూడు సంవత్సరాలలో వేల, కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. కేవలం మంచినీటి సౌకర్యాన్ని మెరుగుచేయడానికే రు.1,520 కోట్లు మంజూరు చేసి, రు. 1,028 కోట్లు ఖర్చు చేశాం. మిగిలిన పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. సివరేజ్ లైన్లకు 1,030 కోట్ల రూపాయల విలువ గల పనులు మంజూరు చేయగా, 123 కోట్ల రూపాయల పనులు పూర్తి చేసి, మిగిలిన పనులన్నీ వివిధ స్థాయిలలో ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. మంచినీటి వ్యవస్థకు, మురుగునీటి పారుదల వ్యవస్థకు రు. 2,551 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఏ ప్రభుత్వ హయాంలో కూడా జరగలేదనే విషయాన్ని గౌరవసభ్యులు గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది.

మరొక విషయం కూడా గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియచేయాలి. సభ్యులు కృష్ణా జలాలను మూడవ ఫేజ్ కింద ఎనిమిది మాసాలలో తీసుకువచ్చే ప్రయత్నం చేయమని కోరుతున్నారు. కృష్ణా ఫేజ్ వన్, ఫేజ్ టు పూర్తయిన తర్వాత, హైదరాబాదు నగరానికి 340 MGD ల నీరు సప్లై అవుతోంది. అయితే, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ చూస్తే కేవలం 250 MGD ల నీటి పరిమాణాన్ని మాత్రమే సరఫరా చేయడానికి కావలసిన డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఉంది. డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ని మనం అభివృద్ధి చేయకుండా, ఆరు మాసాలలో కృష్ణా జలాలను తీసుకువచ్చినా ప్రయోజనం ఉండదు. కాబట్టి, అదనంగా మరో 200 MGD ల నీటిని గోదావరి నుండి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తూ, హైదరాబాదు నగరానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను అధునాతమైన పైప్‌లైన్లతో అధునీకరించడానికి, ఈ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుంది. మెరుగైన తాగునీటి వ్యవస్థను తప్పనిసరిగా హైదరాబాదు నగర ప్రజలకు అందిస్తుంది.

శ్రీ డి. నాగేంద్ర : అధ్యక్షా, అక్బరుద్దీన్ ఓ.వై.సి గారు మాట్లాడుతూ ఓల్డ్ సిటి మరియు సివరేజ్ లైన్ల గురించి అడిగారు. JNNURM క్రింద రు.200 కోట్లతో సివరేజ్ లైన్లు వస్తున్నాయి. హైదరాబాదు నగరంలో తలెత్తుతున్న త్రాగునీటి సమస్యను దృష్టిలో వుంచుకొని, గౌరవ ముఖ్యమంత్రిగారు 3,00,040 కుళాయిల ద్వారా రోజూ మంచినీరు సరఫరా చేసే కార్యక్రమాన్ని ఈ మధ్యకాలంలో ప్రారంభించడం జరిగింది. కృష్ణా జలాల మూడవ దశ గురించి సభ్యులు అడిగారు. సుంకిశాల డెడ్ స్టోరేజి నుండి 200 MGD ల నీరు తీసుకోవడానికి అక్కడ అవకాశం ఉందని సభ్యులు అంటున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్మాణాత్మకమైన చర్యల గురించి చెప్పవలసిన బాధ్యత, హైదరాబాదు నగరంలో పుట్టినందుకు మాపై ఉంది. గోదావరి జలాలు వచ్చినట్లయితే, హైదరాబాదు నగరవాసులకు రోజూ 24 గంటలూ మంచినీరు ఇచ్చే అవకాశం ఉంటుంది. హైదరాబాదు నగరంలో ఉన్న మల్టీ స్టోరీడ్ కాంప్లెక్స్‌లకు వాటర్ సప్లై చేసినా చేయకపోయినా సర్‌ఛార్జ్‌ల పేరు మీద 125 రూపాయలు వసూలు చేస్తుంటే, ఆ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చిన తర్వాత, వాటన్నింటిని కూడా రద్దు చేసి కలెక్ట్ చేయవద్దని చెప్పడం జరిగింది. హైదరాబాదు నగరం విషయం వస్తే చాలు కిషన్ రెడ్డి గారు వాకౌట్ చేసి సభ నుండి వెళ్లిపోతుంటారు. హైదరాబాదు అంశం రాగానే గ్రేటర్ హైదరాబాదు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తుంటారు. కాబట్టి ప్రతిపక్ష సభ్యులు రాజకీయం చేసే ధోరణితో మాట్లాడకుండా, హైదరాబాదు నగరవాసులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి సభలో చర్చించవలసిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు రోజూ మంచినీటి సరఫరా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. గోదావరి జలాలు తీసుకురావడానికి షామీర్‌పేట వరకూ పైప్‌లైన్లను వేయడం జరిగింది. అల్వాల్ మీదుగా షామీర్‌పేట నుండి హైదరాబాదుకు పైప్‌లైన్లు వేయవలసిన అవసరం ఉంది. అయితే అక్కడ భూసేకరణ విషయంలో కొన్ని సమస్యలు ఉన్నాయి. ప్రతి ఇరిగేషన్ ప్రాజక్టును ప్రతిపక్ష సభ్యులు కాంట్రావర్సీ చేస్తున్నారు కాబట్టే అన్ని అంశాలు రాజకీయం అవుతున్నాయి. జయప్రకాష్ నారాయణ్‌గారు మాట్లాడుతూ, రెండు డిపార్ట్‌మెంట్స్‌ను మెర్జ్ చేయమని కోరారు. సభ్యులు కోరిన విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గ్రేటర్ హైదరాబాదులో ఉన్నటువంటి మెట్రో వాటర్ సప్లయ్ బోర్డు అటానమస్ బాడీ. అటానమస్ బాడీకి కొన్ని కాన్స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్స్ ఉంటాయి. కాబట్టి వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. హైదరాబాదు ప్రజలకు మంచినీరు సరఫరా చేసే విషయంలో సభ్యులు స్పందించాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Question No.493, I think Member has been suspended. So, we make it as deemed to have been answered. Or Minister for Endowments, would you like to answer the question?

SRI GADE VENKAT REDDY: There is no postponement. ఇది చాలా ప్రధానమైన సమస్య. సింహాచల దేవస్థానానికి సంబంధించిన వివరాలు కూడా చెప్పవలసిన అవసరం ఉంది. తమరు పర్మిషన్ ఇస్తే , నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. It is for the Chair to give me permission or not.

SRI T. HARISH RAO: When the signatory is not here, how can he answer Sir?

SRI GADE VENKAT REDDY: With your permission, it is an important question. People are very much agitated.

SRI T.HARISH RAO: Is there any precedence Sir?

SRI GADE VENKAT REDDY: If the Speaker does not give permission, I will not answer.

MR.SPEAKER: I think we will go to next question.

SRI GADE VENKAT REDDY: If the Speaker permits me and if rules permit me to answer, I will answer. Otherwise, I will not answer.

SRI T.HARISH RAO: Let the Hon'ble Minister for Legislative Affairs say Sir.

MR.SPEAKER: Yes, the question is deemed to have been answered. That is the precedent.

## సింహాచలం దేవాలయ భూములలో అక్రమ నిర్మాణాలు

ప్రశ్న నెం.115 (493)

Sri V. Ramakrishna Babu(Visakhapatnam - cost) and Sri S. Soma (Arakuvalley)- Will the Minister for Endowments, Registration & Stamps be pleased to state:

a) whether it is a fact that about 10,000 illegal constructions were noticed in a recent survey conducted on the findings of the House Committee on Simhachalam lands.
b) the number of houses constructed in an extent of 100 yards and less and number of houses constructed in an area of over 100 yards.
c) whether there is any proposal to regularize the houses constructed in an extent of 100 yards by allotting some alternate land to the Devasthanam
d) whether there is any proposal with the Government to recognize the rights of buyers of the vacant temple lands in the survey now being conducted?

**MINISTER FOR ENDOWMENTS (Sri Gade Venkat Reddy):**

a) Yes, Sir.
b) Below 100 years 3,048
   Above 100 yards 7,917
c) No, Sir.
d) No Sir.

ఉ. 11.20

పాత నగరానికి ప్యాకేజి

116

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
2వ సమావేశం

ప్రశ్న నెం. (261) 116

సర్వశ్రీ
అక్బరుద్దీన్ ఓవైసీ,
ముంతాజ్ అహ్మద్ ఖాన్,
మహ్మద్ ముక్తదాఖాన్
సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రి,
మహ్మద్ మోజాంఖాన్,
అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల,
మహ్మద్ విరాసత్ రసూల్ ఖాన్,
~~ఎం.ఎల్.ఏలు,~~

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. రాష్ట్ర ప్రభుత్వం పాతనగరానికి ఒక ప్యాకేజీని ప్రకటించిన విషయం వాస్తవమేనా ;

ఆ. అయితే, చేపట్టిన పనుల సంవత్సరవారీ వివరాలు, మంజూరయిన మొత్తం, విడుదలైన మొత్తం, ఇంత వరకు ఖర్చు చేసిన మొత్తం వివరాలు ఏమిటి ?

శ్రీ. మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి) :

~~సమాధానం~~

అ. అవునండీ. పాత నగరాన్ని అభివృద్ధి చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది రూ.2024.66 కోట్ల ప్యాకేజిని ప్రకటించింది.

-2-

| వరుస సంఖ్య | శాఖాధిపతి | పనుల సంఖ్య | అంచనా వ్యయం ( రూ. కోట్లలో ) |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1. | హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను (జిహెచ్ఎంసి) | 12 | 846.73 |
| 2. | గృహ నిర్మాణ శాఖ ( 8,000 యూనిట్లు ) | 1 | 64.00 |
| 3. | హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగునీటి పారుదల మండలి | 56 | 1046.61 |
| 4. | హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ (హెచ్.ఎం.డి.ఎ) | 5 | 19.85 |
| 5. | కులీ కుతుబ్ షా పట్టణాభివృద్ధి సంస్థ | 17 | 27.31 |
| 6. | మైనారిటీల సంక్షేమ శాఖ | 11 | 19.41 |
| 7. | ఉన్నత విద్యా శాఖ | 1 | 0.75 |
| | **మొత్తం** | **103** | **2024.66** |

-3-

జ. 1. ఈ ప్యాకేజి క్రింద చేపట్టిన పనుల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| సంవత్సరం | అంచనా వ్యయం ( రూ. కోట్లలో ) | విడుదలయిన మొత్తం ( రూ. కోట్లలో ) | ఖర్చు చేసిన మొత్తం ( రూ. కోట్లలో ) |
|---|---|---|---|
| 2006-07 | 237.98 | 135.58 | 111.44 |
| 2007-08 | 1264.38 | 211.32 | 187.17 |
| 2008-09 | 231.71 | 268.28 | 247.28 |
| 2009-10 | 0 | 20.00 | 15.22 |
| **ఉప మొత్తం** | **1734.07** | **635.18** | **561.11** |
| పాతనగరంలో 2006-10 కాలంలో ప్యాకేజిలో భాగంగా లేకపోయినా చేపట్టిన అదనపు పనులు | 746.20 | 746.20 | 529.69 |
| **వెరశి మొత్తం** | **2480.27** (2530.27) | **1381.38** | **1090.80** |

* మొత్తం పాతనగరానికి మురుగపారుదల బృహత్ ప్రణాళిక కోసం ప్రతిపాదించిన రూ.800 కోట్ల విలువ చేసే పనులలో రూ.350 కోట్ల విలువ చేసే దక్షిణ మూసి I వ - జోను, II వ - జోను మురుగు పారుదల పనులను జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. క్రింద మంజూరు చేయడమయింది. పనులు అమలు జరుగుతున్నాయి. మిగతా పనులను జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. క్రింద మంజూరు కోసం సమర్పించడమయింది.

-4-

2. పాతనగరంలోని మహిళలు, యువజనుల సామాజిక ఆర్థిక స్థాయిని, సాధికారికతను మెరుగుపరచే ఉద్దేశ్యంతో 68910 కుటుంబాలతో 4594 స్వయం సహాయ బృందాలను (ఎస్.హెచ్.జిల) ఏర్పాటు చేయడమయింది. 1826 స్వయం సహాయక బృందాలకు రూ.13 కోట్ల బ్యాంకు సహాయాన్ని సమకూర్చడమయింది. ఎస్.హెచ్.జిలకు పావలా వడ్డీతో రూ.0.22 కోట్ల మొత్తాన్ని ఇవ్వడమయింది. 970 మంది వ్యక్తులకు ఉపాధిని కల్పించడమయింది.

( పై సమాధానం గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది. )

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ,

యు.ఓ.నోటు నెం. 11677 / ఎఫ్. 2 /2009-3, తేదీః 10-08-2009.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, firstly through you, I would like to thank the Hon'ble Chief Minister for giving the Old City Package. Sir, old city had been neglected by the previous Government lead by Mr.Chandrababu Naidu in spite of his visiting the old city for 23 times.

MR.SPEAKER: Leader of the Opposition is not here. Avoid his name.

SRI AKBARUDDIN OWAISI: I thank the Hon'ble Chief Minister for announcing this package because old city would be developed. My only question to the Hon'ble Chief Minister once again is that this package was announced way back in the year 2006, if I am not wrong. Sir, I would like to know from the Hon'ble Minister that right from 2006-2009, the amount given under this package is Rs.561 crore. I request the Hon'ble Minister to please speed up the work in this regard. It is very slow and in three years, only 33-35% work has been done. I would like to know as to when will this work be completed Sir because lot of packages are included in that. Another request I want to make is that previously also this question was admitted in the 8th Session of the last Assembly. Reply was given and the details of works list was also given then. However, there is a difference in the details which have been provided to us. The fact is that the details provided to the Hon'ble Minister then also was by the GHMC officials and now also by the GHMC. I would therefore say that the department which is looking after should give right answers.

Sir, our party has been requesting to please increase the State share in this Rs.2000 crore package and the entire amount is coming from GHMC. I would request that some amount should be given from the State Fund for this package so that works can be speeded up.

Under Quli Qutub Shah head, an amount of Rs.7 crore has been given in the old city package and in the new Statement given by the Hon'ble Minister, an amount of Rs.27 crore has been mentioned. Sir, the Quli Qutub Shah Board was formed to develop the Old City. I request the Government and in particular, the Hon'ble Chief Minister and the Hon'ble Minister for Finance & Legislative Affairs to please increase the allocation for Quli Qutub Shah Board. Only an amount of Rs.4 crore has been given and it is not sufficient to meet even the salaries of the employees. If you give some funds to Quli Qutub Shah Board in the same package, development works could be taken up and we can bring some speed in this package. I once again request that some allocation should be made.

Sir, with regard to Charminar Pedestrianisation Projrect, we have been requesting that some changes should be made in the said project. I request the Hon'ble Minister to call for a meeting with the MLAs. of the Old City and do some required changes and see that the project is taken up at the earliest because it is long pending for the last ten years.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ గారు చెప్పినట్లు హైదరాబాదు నగరానికి సంబంధించి, గతలో ఉన్న ప్రభుత్వాలు అనేక సందర్భాలలో పాత నగరాన్ని పరిశీలన చేసి, ఆ ప్రాంతానికి వెళ్లినప్పటికీ దాని అభివృద్ధిలో ఏ మాత్రం చొరవ చూపించని విషయం వాస్తవం. ముఖ్యమంత్రిగా రాజశేఖర రెడ్డి గారు వచ్చేక పాత నగరానికి ఎక్కువ దఫాలు వెళ్లలేదని విమర్శ ప్రతిపక్షాలు చేసినప్పటికీ గత ప్రభుత్వాల కన్నా అత్యధికంగా అభివృద్ధిని చేయడంలో రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం పెద్ద ఎత్తున పని చేసిందని చెప్పడానికి ప్రత్యేక ప్యాకేజిని గౌరవ సభ్యులు ఆమోదించడమే దీనికి నిదర్శనం. గౌరవ సభ్యులు చెప్పినట్లు 7 డిపార్టు మెంట్సుకు సంబంధించి, 7 హెడ్సుకు సంబంధించి రూ.2024 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ఇవ్వడం జరిగింది. ఈ

రూ.2024 కోట్లలో దాదాపు రూ.635 కోట్లు ఖర్చు చేశాము. మిగిలిన పనులు కూడా జరుగుతూ వున్నాయి. తప్పనిసరిగా ఈ సంవత్సరంలో వాటిని పూర్తి చేయడానికి టెండర్లు పిలవడం, పనులు చేయడం జరుగుతోంది అధ్యక్షా. ఈ 7 మాత్రమే కాకుండా పాత నగరాన్ని అభివృద్ధి చేసే దానిలో మరికొన్ని పనులు దాదాపు 35 పనులు – GHMC లో అదనంగా 2 పనులు, HMDAలో 5 పనులు, APCPDCL లో 9, APTRANSCO కి సంబంధించి 18, R&B కి సంబంధించి 1 మొత్తం 35 పనులు రూ.910 కోట్లతో మంజూరు చేసి, పనులు ప్రారంభించడం జరిగింది. అంటే రూ.2024తో ప్రత్యేక ప్యాకేజి అని గౌరవ ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ పాత నగరం అభివృద్ధి కోసం ఇప్పటి వరకూ చేసిన ప్రయత్నంలో ఈ అడిషనల్ వర్క్స్ గాని, తర్వాత తీసుకున్న పనులు గాని మొత్తం మీద చూస్తే, రూ.3,440 కోట్ల 28 లక్షల పనులు పాతనగరం అభివృద్ధికి చేయడం జరుగుతోంది. ఇప్పటివరకూ రూ.1604 కోట్ల 75 లక్షలు పాతనగరం అభివృద్ధికి ఖర్చు చేశాము.

ఉ.11.30

మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయి. తప్పకుండా వాటన్నిటిని పూర్తి చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 'కులీకుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ'కి అధికంగా నిధులు కేటాయించాలని వారు కోరారు. బడ్జెట్ అలకేషన్‌ని దృష్టిలో పెట్టుకొని, ఆర్థిక మంత్రి గారి దృష్టికి కూడా తీసుకువెళ్లి ఏ మేరకు నిధులు పెంచవచ్చో తప్పనిసరిగా వాటిపై దృష్టి సారించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. 'చార్మినార్ పెడెస్ట్రియన్ ప్రాజెక్టు' గురించి వారు చెప్పారు. ఇది దాదాపు పూర్తి కావచ్చింది. మరో మూడు మాసాల్లో ఈ ప్రాజెక్టుని పూర్తి చేసి, పాతనగరాన్ని మరింత శోభాయమానంగా, పర్యాటకులను ఆకర్షించే విధంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. ఈ చార్మినార్ పెడెస్ట్రియన్ ప్రాజెక్టులో, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డు అనే రెండు రింగ్ రోడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. వీటి విషయంలో ల్యాండ్ అక్విజేషన్ ప్రాబ్లమ్స్ వచ్చాయి. కొన్ని హెరిటేజ్ స్ట్రక్చర్స్ రావడంతో కొంత ఆలస్యం జరిగిన మాటా వాస్తవం. చార్మినార్ పెడెస్ట్రియన్ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి, పాత నగరవాసులకు, మరియు హైదరాబాద్ నగరంలో ఉండే ఇతర ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తున్నాను. పాతనగరానికి సంబంధించిన శాసనసభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. మీ ఆదేశాల మేరకు, జి.హెచ్.ఎమ్.సి. మరియు పురపాలక శాఖకు సంబంధించిన మూడు విభాగాల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయించి, వారిని కూడా ఆహ్వానించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI)

MR. SPEAKER: He said he is going to convened a meeting.

SRI AKBARUDDIN OWAISI : Sir, I just want to make one submission. In old City 2 fly overs have been taken up. One at Kandigal gate and the other at Uppuguda. One more Flyover is also completed at Chandrayangutta. I request the Government to please name Chandrayangutta flyover in the name of late MLA Mr.Amanullah Khan, Uppuguda Flyover in the name of Babu Jagjeevan Ram, Kandigal Flyover in the name of Dr. B.R. Ambedkar and Langer House Flyover in the name of Ex-MLA Syed Sajjad who had represented that Constituency.

Sir, an important thing where I need the Hon'ble Chief Minister's attention is, in Old City, in my Constituency we do not have a park and a stadium. Kindly call the Revenue Department Officials, and see that a Stadium and park is constructed. If a stadium and park is constructed in the same lines of Lumbini park then Old city will be equal to the new city. It will bring good name to the Congress Government. We have

faith that only Rajasekhar Reddy saab will do it. I hope that Chief Minister will take keen interest in it. Thank You very much Sir.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచనలను ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకొంటుంది. వారు మూడు ఫ్లై ఓవర్ ల గురించి చెప్పారు. వాటిలో ఒకటి పూర్తి అయింది. మిగిలిన రెండు వివిధ దశల్లో ఉన్నాయి. వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయించిన తరువాత, వారి కోరిక మేరకు, వారి శాసనసభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తాము. వారి ఎమ్.ఎల్.ఏ.లు ఇచ్చిన సూచనలను తీసుకొని, గౌరవ ముఖ్యమంత్రి గారితో చర్చించి, ప్రభుత్వం నిర్ణయం చేశాక, దీని విషయంలో ఒక ప్రకటన చేయడం జరుగుతుంది. అక్బరుద్దీన్ ఓవైసీ గారి నియోజకవర్గంలో ఉన్న చాలా ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడినట్లు వారు చెప్పారు. వారికి హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ భూమిని కాపాడడం అన్నది సామాన్యమైన విషయం కాదు. పాత నగరంలో 'పార్కుని', 'స్టేడియంని' ఏర్పాటు చేయాలని వారు కోరారు. వీటి విషయంలో తప్పకుండా పరిశీలన చేసే కార్యక్రమం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

### ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిధుల దుర్వినియోగం

ప్రశ్న నెం.117(30)

సర్వశ్రీ పి. శంకర్ రావు(సికింద్రాబాద్-కంటోన్మెంట్), ఎస్. శైలజానాథ్(సింగనమల), కె. మురళీమోహన్(రాజాం) - గౌరవనీయులైన సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేను గురుకుల పాఠశాలలలో ముఖ్యంగా మేడ్చల్‌లోని మహేంద్రహిల్స్ బాలికల గురుకుల పాఠశాల షేక్ పేటలోని ఎస్.సి. గురుకుల పాఠశాలల్లో పెద్దఎత్తున నిధుల దుర్వినియోగం జరుగుతున్న విషయం వాస్తవమేనా :

ఆ) ఎస్.సి. గురుకుల సొసైటీలకు చెందిన కొంత మంది అధికారులు విద్యార్థులను తమ ఇండ్లలో పని చేయాలని వత్తిడి చేస్తూ వారిని వేధిస్తున్న విషయం కూడా వాస్తవమేనా :

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ ):**

అ) లేదండి.

ఆ) లేదండి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI P.SHANKAR RAO : For every question the answer is no Sir, does not arise. This is most unfortunate. Hostels లో రెసిడెన్షియల్ స్కూల్స్‌లో జరుగుతున్న అవకతవకల విషయం అనేక పర్యాయాలు పత్రికల్లో వచ్చిన విషయం మీకు తెలుసు. అక్కడ ప్రాపర్ అడ్మినిస్ట్రేషన్ లేక, ప్రాపర్ కేర్ తీసుకోకపోవడం వల్ల ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. Teachers are not attending the classes and their duties. No proper amenities like bathrooms, ventilation and lights are there in the room. No proper food is provided to the students. Snakes are moving in the

premises and entering into the rooms and hostel premises. Without tenders the purchases are made violating the Rules of the Government. Compared to the BC hostels the position is very bad in the SC residential schools.. To prevent this, the authorities should take immediate measures. SC/ ST candidates should be appointed as Lecturers and Principals. To reduce the dropouts our Government have established number of residential schools in a big way. No where in the country so many residential schools have been established. Ours is the only state taking utmost measures to reduce the dropouts and to increase the enrolment of the weaker sections particularly SC students. తరువాత, స్టాఫ్ మరియు అధికారులు విద్యార్థులను వారి వారి ఇళ్లల్లో పనులకు పెట్టుకొంటున్నారు. ఇది వాస్తవం. ఈ విషయంలో ఎంక్వైరీ చేయించాలి. పేద ప్రజల పిల్లలకు విద్య నేర్పించాలన్న సత్‌సంకల్పంతో రెసిడెన్షియల్ స్కూల్స్‌ని ప్రభుత్వం స్థాపించింది. నేడు ఈ స్కూల్స్ ఏర్పాటుకి సంబంధించిన బేసిక్ పర్పస్ డిఫీట్ అవుతోంది. వీటిని ప్రివెంట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అదే విధంగా, S.C., S.T. and B.C., Residential Schools యొక్క మెయింటెనెన్స్‌ని ఒకే గొడుగు క్రిందకు తీసుకు వచ్చి, ఒకే డైరెక్టర్ క్రింద పెడితే ప్రాపర్ అడ్మినిస్ట్రేషన్ ఉంటుందని, చక్కని ఫలితాలు వస్తాయని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఉన్న ల్యాప్సెస్ విషయమై ఒక సీనియర్ అధికారితో ఎంక్వైరీ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానం 'లేదండి ' అని ఎందుకు చెప్పానంటే, వారు మూడు పాఠశాలల విషయం ప్రస్తావించారు. మహేంద్రహిల్స్ గురకుల పాఠశాల, మేడ్చల్‌లోని బాలికల గురకుల పాఠశాల, షేక్‌పేటలోని ఎస్.సి. గురుకుల పాఠశాలల్లో నిధుల దుర్వినియోగం పెద్దఎత్తున జరిగిందా అని వారు ప్రశ్నిస్తే, దానికి సమాధానం 'లేదని' చెప్పాను. ఈ పాఠశాలల విద్యార్థులతో ప్రిన్సిపాల్స్ కానీ, ఇతర సిబ్బంది కానీ పెట్టి చాకిరీ చేయించుకొంటున్నారన్న అభియోగం మోపారు. దీనిపైన, ఎక్కడైతే మిసప్రాప్రియేషన్ జరిగిందో... దాదాపు 24 మంది మీద dismissal of services కానీ, stoppage of Annual grade increments, reduction of lower ranks, అవార్డ్స్ సెన్స్యూర్ చేశాము.

ఉ. 11.40

కొంత మందిని సస్పెండ్ చేయడం జరిగింది. ఈ విధంగా వారి మీద యాక్షన్ తీసుకోవడం జరిగింది. క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ అందరి ప్రిన్సిపల్స్‌కు , స్టాఫ్‌కు యివ్వడం జరిగింది. Instructions are given not to utilize the services of students for their personal works. అలాగే, తేది 1.12.2008 లో గవర్నింగ్ బాడీ మీటింగ్‌లో కొన్ని డెసిషన్లు తీసుకుని అదనంగా కాండక్టు రూల్సును ఫ్రేమ్ చేసి కోడ్ ఆఫ్ కాండక్టులో ఇంక్లూడ్ చేయడం జరిగింది. 12 కొత్త రూల్సు ఫ్రేం చేయడం జరిగింది. No teacher shall call the students to their residential quarters for their personal works. No teacher or caretaker is permitted to have special classes outside the school premises. Where there is need, special classes should be arranged with the written permission of the Principal in the school premises. No visitors including the relatives of the staff should be allowed inside the residential area. All visitors should be restricted to the visitors room and visitors register is to be maintained. Principal or teacher or caretaker while interacting with the students in the staff room should ensure that the door is left open. Where there is no quarter facility in the residential schools minimum of 2 teachers should be posted on night duty. ఈ రూల్సును స్ట్రిక్టుగా ఇంప్లిమెంట్ చేయవలసిందిగా చెప్పడం జరిగింది. అలాగే, Teachers, caretakers and non teaching staff are strictly forbidden from addressing the students in objectionable manner. Teachers, caretakers and non teaching staff are strictly forbidden from

using the students to do any other personal works. ఈ విధంగా కోడ్ ఆఫ్ కాండక్టులో సర్టెన్ రూల్సు ఫ్రేం చేసుకుని ఇంక్లూడ్ చేయడం జరిగింది.

అదే విధంగా పర్సెంటేజ్ ఆఫ్ రిజల్ట్స్ తీసుకుంటే గౌరవ సభ్యులందరూ అభినందించారు. ఈ సంవత్సరం ఎస్ఎస్‌సి ఫలితాలు చూసినట్లైతే 92.73 పర్సెంట్ ఎఛీవ్ అయింది. వేర్ యాజ్ స్టేట్ యావరేజ్ తీసుకుంటే 78.83 పర్సెంట్. ఇంటర్మీడియట్ రిజల్టు చూసినట్లైతే ఎచ్ఛీవ్డ్ 81.12 పర్సెంట్ , స్టేట్ యావరేజ్ 60.15 పర్సెంట్. ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ తీసుకుంటే వెరీగుడ్ అండీ, చాలా సంతృప్తికరంగా వుంది. ఎకనమిక్ స్టాండర్డ్ చూసినట్లైతే యింకా చాలా ఎమినిటీస్ కల్పించాల్సి వుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా అన్ని రెసిడెన్షియల్ స్కూల్సును అభివృద్ధి చేయాలని, ఆ విషయమై ఒక ప్రత్యేకమైన సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశారు. అందుకోసం గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో , విద్యార్థులకు బట్టలకు యివ్వడంలోను, వారికిచ్చే డయట్ చార్జీలు పెంచడంలోను పెద్ద ఎత్తున పెంచడం గురించి గౌరవ సభ్యులందరికీ తెలుసు. రెండు మూడు రోజుల క్రితం వచ్చిన ప్రశ్నలో దీని గురించి అన్ని వివరాలూ యివ్వడం జరిగింది.

MR. SPEAKER : Q.No. 118(414) is deemed to have been answered as the Members are suspended from the House. Q.No. 119 (47) Minister for Tribal Welfare.

## గురుకుల పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది

ప్రశ్న నెంబర్ : 119(47)

శ్రీ పీడిక రాజన్న దొర(సాలూరు), శ్రీ ఎన్. సుగ్రీవులు (పాలకొండ)– గౌరవనీయులైన గిరి జన సంక్షేమ శాఖ మంత్రి గారు దయ చేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) గిరిజన సంక్షేమ హాస్టళ్లు, నైవాసిక పాఠశాలల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

ఆ) ఏళ్లతరబడి దినవారీ బత్యాలపై పని చేస్తున్నక్లాస్–4 ఉద్యోగస్తుల సర్వీసులను క్రమ బద్ధీకరించడానికి ప్రభుత్వం ఏవైనా చర్యలను తీసుకున్నదా?

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి( శ్రీ పి. బాలరాజు) :**

అ) అవునండీ.

ఆ,ఇ) మంజూరైన పదవులు లభ్యంగావున్నందున తేది. 22.4.1994 న ఆర్థికశాఖ జీవోఎమ్ఎస్ నెంబర్.212లోనిమార్గదర్శక సూత్రాలననుసరించి గురుకుల విద్యా

సంస్థలలోని నాల్గవ తరగతి ఉద్యోగులతో సహా 975 మంది బోధనేతర సిబ్బంది రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి.

గిరిజనసంక్షేమ హాస్టళ్లు,ఆశ్రమ పాఠశాలలవిషయంలో 22-4-1994 వ తేదీ ఆర్థికశాఖ జివో ఎమ్ఎస్ నెంబర్ 212 లోని మార్గదర్శక సూత్రాలను అనుసరించి అర్హులైన ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడానికి వీలుగా నాల్గవ తరగతి పదవులను ఏర్పాటు చేసే ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి.

శ్రీ పీడిక రాజన్న దొర : అధ్యక్షా, గిరిజన విద్యా సంస్థలలో సుమారు 20 సంవత్సరాల నుండి దినసరి వేతనంతో పనిచేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులకు సంబంధించిన అంశం . ఇప్పటికే మన రాష్ట్రంలో ఈ జీవో నెంబర్ 212 ప్రకారం చాలా సంస్థలలో ఉద్యోగులను మన ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేయడం జరిగింది. ఇవన్నీ గిరిజన సంస్థలే. ఇక్కడ పనిచేసే వారిలో ఎక్కువ మంది,అంటే 80 శాతం మంది గిరిజనులే వున్నారు. రాష్ట్రంలో సమారు నెలసరి వేతనంతో పని చేసే వారు 3 వేల మంది వున్నారు. చిన్నచిన్న ఉద్యోగులు , అటెండర్సు, కామాటీలు, కుక్స్, వాచ్‌మెన్ మొదలైన ఉద్యోగాలు. ఒక విజయ నగరం జిల్లాలోనే 83 మంది పని చేస్తున్నారు. అక్కడ 181 ఖాళీలున్నాయి. అందులో యిప్పుడున్న ఈ 83 మందినీ క్రమబద్ధీకరించినా సరే ఇంకా మిగిలే వారు 98 మంది.
అన్ని సంస్థలలోనూ ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తున్నారు , ఇది గిరిజన సంస్థ. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, మంత్రులకూ అందరికీ గిరిజనులపై ఎనలేని ప్రేమ వుంది. వారి కోసం ప్రత్యేకమైన సంక్షేమ పథకాలు చేపడుతున్నారు. మొన్న ఒక ప్రశ్నకు సమాధానంగా 3 వేల 309 పోస్టులను కూడా మంత్రివర్యులు భర్తీ చేస్తామని చెప్పారు.

ఇవన్నీ చాలా చిన్న చిన్న ఉద్యోగాలు. చాలా తక్కువ ఉద్యోగాలు వున్నాయి. కాబట్టి, దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రి గారూ వీటినిత్వరలో భర్తీ చేయాల్సిందిగా కోరుతున్నాను. గత 6 మాసాల క్రితం ఎలక్ట్రానిక్ మీడియాతో త్వరలో పోస్టులను భర్తీ చేసే నిమిత్తం జీవో జారీ చేస్తామని చెప్పడం జరిగిందనే వార్త వచ్చింది. అయితే, ఏకారణం చేతో ఇంతవరకూ జీవో జారీ చేయలేదు. త్వరలో జీవో జారీ చేయాలని, ఆ విషయమై పరిశీలించాలని కోరుతున్నాను. ఎంత కాలంలోపు ఈ దినసరి వేతనంతో పని చేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తారో తెలయ జేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, గిరిజన సంక్షేమ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా 442 హాస్టళ్లు, 599 ఆశ్రమ పాఠశాలలు, 272 గురుకుల విద్యాలయాలు పని చేస్తున్నాయి. 3 లక్షల 9 వేల 918 మంది బోర్డర్సు లబ్ధి పొందుతున్నారు. హాస్టల్సు, ఆశ్రమ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు

పనిచేయడం కోసం, ఉపాధ్యాయ, ఉపాధ్యేయేతర,బోధనేతర సిబ్బంది, వారితోబాటు నాల్గవ తరగతి సిబ్బంది కూడా పని చేస్తున్నారు.

గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది 1659 మంది నాన్ టీచింగ్ పోస్టులు మంజూరై వుండగా , అందులో 642 మంది శాశ్వత ఉద్యోగులుగా వున్నారు. మిగిలిన 1017 ఖాళీ లలో 935 మంది కాంట్రాక్టు పద్ధతి మీద, 40 మంది అవుట్‌సోర్సింగ్ మీద పనిచేస్తున్నారు. ఈ 49 మందిలో

22 మంది హైదరాబాదులో ప్రధాన కార్యాలయంలో, మిగిలిన 18 మంది జిల్లా కార్యాలయాలలో పనిచేస్తున్నారు. ప్రభుత్వం సెప్టెంబర్ 2008 లో సూచించిన ప్రకారం కాంట్రాక్టు సిబ్బందిని ఆయా ఖాళీలలో శాశ్వత ప్రాతిపదికన రెగ్యులరైజ్ చేయడం కోసం డిసెంబర్, 2008 న గురుకులం వారు ప్రతిపాదన పంపించడం జరిగింది. అయితే, ఈ ప్రతిపాదనను గురుకుల పాలక మండలి వారు చర్చించి,వారిని ప్రభుత్వానికి పంపించవలసిందిగా సూచించడం జరిగింది. దాని ప్రకారం 2009లో పాలక మండలి సమావేశం జరిపి వారి ఆమోదం మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించడం జరిగింది. ఈ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి , రూల్ ఆఫ్ రిజర్వే షను, వయోపరిమితి, అర్హతలు ,షెడ్యూల్డు ప్రాంతంలో వుండే ప్రత్యేక అర్హతలు , మంజూరు కాబ డిన పోస్టులు మొదలైన వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రతిపాదించడం జరిగింది. ఆ ప్రకారం 975 మంది సిబ్బందిలో ఎస్‌టిలు 682 మంది , బి.సిలు 142 మంది ,ఎస్.సి లు 110 మంది . ఓసిలు 41 మంది వున్నారు.

ఉ.11.50

ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలన చేస్తోంది. హాస్టల్స్‌కు సంబంధించినంతవరకు గురుకులంలో బోధనేతర సిబ్బంది శాశ్వత పోస్టులు మంజూరై అక్కడ సిబ్బంది కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. హాస్టల్స్‌లో, ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలు వేరుగా ఉన్నాయి. ఇక్కడ శాశ్వత పోస్టులు లేకుండానే సుమారు 1900 మంది సిబ్బంది దినసరి కూలీలుగా ఏళ్ల తరబడి పనిచేస్తు న్నారు. ఆ వివరాలు 15 ఏళ్లకు పైబడి పనిచేస్తున్నవారి సంఖ్య – 577, పది సంవత్సరాలనుండి పదిహేను సంవత్సరాలలోపునుండి పనిచేస్తున్నవారి సంఖ్య – 181, అయిదు సంవత్సరాలనుండి 10 సంవత్సరాలలోపు పనిచేస్తున్నవారి సంఖ్య – 480, అయిదు సంవత్సరాల లోపు పనిచేస్తున్నవారి సంఖ్య – 697. మొత్తం కలిపి 1935 మంది ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి హాస్టల్‌కు ప్రారంభో త్సవం చేసినప్పుడు నాల్గవ తరగతి సిబ్బంది ఒక్కొక్క హాస్టల్‌కు మూడు పోస్టులను మంజూరుచే యటం జరిగింది. 1977కు పూర్వం ప్రతి వసతిగృహం మరియు ఆశ్రమ పాఠశాల ప్రారంభోత్సవ సమయంలో 75 మందిని మాత్రమే హాస్టల్‌లో చేర్చుకోవాలనే నిబంధనలు ఉన్నాయి. తదనంతరం గిరిజన సంక్షేమశాఖయొక్క విద్యాసంస్థలయందు చదివే విద్యార్థుల సంఖ్య పెరగటంతో సాంఘిక సంక్షేమశాఖ 15-02-1977లో వందమందిని చేర్చుకోమని ఉత్తర్వులు ఇవ్వటం జరిగింది. ఆ

రకంగా చూసినట్లయితే, ఈ 39 మందినుండి ఒక్కొక్క పోస్ట్‌ను తీసుకున్నట్లయితే 41 వరకు ఒకటి, 41 నుండి 75 వరకు మూడు, 75 పైబడిన వారికి 5, ఈరకంగా ఒక రేషియో ఫిక్సవ్‌చేసి చేర్చుకోమని ఆదేశాలు ఇవ్వటం జరిగింది. 1977 తరువాత వసతి గృహాలలో, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల చేరిక సంఖ్య బాగా పెరిగింది. ఇప్పుడు ఒక్కొక్క హాస్టల్‌కు సగటున 150 మంది, ఆశ్రమ పాఠశాలలో సగటున 200 మంది చొప్పున విద్యార్థులు ఉంటున్నారు. గిరిజన విద్యాసంస్థలలో అధికంగా విద్యార్థులు చేరుతున్న కారణంగా పైన పేర్కొన్న మెమో ఆధారంగా జిల్లాలలోని హాస్టల్స్‌లో, ఆశ్రమ పాఠశాలల్లో అదనపు వర్కర్స్‌ను దినసరి వేతనంపై నియమించుకోవటం జరిగింది. అయితే ప్రభుత్వం నిర్ణయించిన స్కేలు ప్రకారం 1041 మంది, హాస్టల్స్ మరియు ఆశ్రమ పాఠశాలల్లో ఒక్కొక్కచోట 5 మంది చొప్పున కనీసం 5,205 పోస్ట్‌లు మంజూరై ఉండాలి. కాని 3072 పోస్ట్‌లు మాత్రమే మంజూరయ్యాయి. వీరికి అదనంగా 1935 మందిని దినసరి కూలీలుగా తీసుకోవటం జరిగింది. వీరి సర్వీసెస్ జి.ఓ.ఎమ్.ఎస్. నంబర్.211, ఆర్థిక ప్రణాళికుశాఖ , తేది 22-04-1994 ప్రకారం క్రమబద్ధీకరణ చేయలేదు. అందుకు కారణమేమంటే ఆ పోస్ట్‌లు మంజూరుకాకపోవటమే. అందువలన అదనంగా పనిచేస్తున్నవారు ఇప్పటికీ దినసరి కూలీలుగానే పనిచేస్తున్నారు. జి.ఓ.212కు లోబడి ఎవరైతే అర్హత కలిగిన దినసరి కూలీలు, నాల్గవ తరగతి ఉద్యోగులు ఉన్నారో వారిని రెగ్యులరైజ్ చేయటానికి ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలన చేస్తోంది.

## రాష్ట్రంలో వృద్ధాప్య పింఛన్లు

ప్రశ్న నెం.120 (110)

సర్వశ్రీ మల్లాది విష్ణు(విజయవాడ-సెంట్రల్), ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు-రూరల్), ఎం .మహీధర్‌రెడ్డి(కందుకూరు), జి.రవికుమార్(అద్దంకి), ఎం. చంద్రశేఖర్‌రెడ్డి (ఉదయగిరి)- గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, స్వయం సహాయక బృందాల శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) రాష్ట్రంలో వృద్ధాప్య పింఛనులను ఇచ్చే విషయానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ పింఛనులను ఇస్తున్న ప్రజలు, జిల్లా వారీగా వారి సంఖ్య ఎంత?

ఇ) అనేకమంది అర్హులైన వ్యక్తులు, వారి నిరక్షరాస్యత, అవగాహనా లోపం, పుట్టిన తేదీలను నమోదు చేయడంలో లోపాలు మొదలగు కారణాల వలన ఇట్టి పింఛనులను పొందలేకపోతున్నారన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఈ) విజయవాడ నగరంలో పింఛనులు పొందనట్టి అట్టి వ్యక్తులు అత్యధికంగా ఉన్న విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఉ) వృద్ధాప్య పింఛనుల కోసం వయోపరిమితిని సవరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వున్నదా?

**గ్రామీణాభివృద్ధి, స్వయం సహాయక బృందాల శాఖమంత్రి (శ్రీ వట్టి వసంత్‌కుమార్):**

అ) అవునండీ.

ఆ) రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి నెల 44,34,967 మందికి వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేయడమవుతున్నది. జిల్లా వారీ వృద్ధాప్య పింఛన్ల సంఖ్యను తెలియచేసే వివరణను సభాసమక్షంలో ఉంచడమైనది.

ఇ) లేదండీ.

రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ పట్టణాలలో ఇందిరమ్మ పథకం క్రింద సంతృప్తికర విధానంలో అర్హులైన వ్యక్తులందరికీ వృద్ధాప్య పింఛనులను మంజూరు చేయడమయింది.

ఈ) లేదండీ.

ఉ) లేదండీ.

ప్రశ్న నెం.110 (బి) ఖండానికి సమాధానంగా సభా సమక్షంలో ఉంచే వివరణ

| వరుస సంఖ్య | జిల్లా | వృద్ధాప్య పింఛనుదారులు |
|---|---|---|
| 1. | శ్రీకాకుళం | 184521 |
| 2. | విజయనగరం | 176865 |
| 3. | విశాఖపట్టణం | 202073 |
| 4. | తూర్పుగోదావరి | 274688 |
| 5. | పశ్చిమగోదావరి | 194742 |
| 6. | కృష్ణా | 144219 |
| 7. | గుంటూరు | 194386 |
| 8. | ప్రకాశం | 195509 |
| 9. | నెల్లూరు | 144818 |
| 10. | చిత్తూరు | 2321210 |
| 11. | కడప | 162024 |
| 12. | అనంతపురం | 344968 |
| 13. | కర్నూలు | 205247 |
| 14. | మహబూబ్‌నగర్ | 257433 |
| 15. | రంగారెడ్డి | 154774 |
| 16. | హైదరాబాదు | 60419 |
| 17. | మెదక్ | 200842 |
| 18. | నిజామాబాదు | 153738 |
| 19. | అదిలాబాదు | 169211 |
| 20. | కరీంనగర్ | 185259 |
| 21. | వరంగల్ | 229655 |
| 22. | ఖమ్మం | 152939 |
| 23. | నల్గొండ | 215377 |
| | మొత్తం | 4434967 |

శ్రీ మల్లాది విష్ణు: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 2004కు ముందు ఉన్న రూ.75 పెన్షన్‌ను గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.200కు పెంచారు. అలాగే గతంలో ఆరు నెలలకో లేక అయిదు నెలలకో ఒకసారి ఇచ్చే విధానానికి స్వస్తి చెప్పి ప్రతి నెల వృద్ధులకు మరియు ఇతర అర్హులకు పెన్షన్లు ఇప్పించే పద్ధతి ప్రవేశపెట్టారు. నిరక్షరాస్యతవలన, సరైన అవగాహన లేకపోవటంవలన పుట్టిన తేదీని కార్డులో సరిగా నమోదుచేసుకోకపోవటంవలన కొంతమంది అర్హులైనవారికి ఈ పెన్షన్లు రాకపోవటం

ఇబ్బందికరంగా ఉన్నది. ప్రభుత్వం దీనిని గ్రహించి ఆగస్ట్ 15 నుండి హౌస్‌హోల్డ్ సర్వే చేస్తున్నారు కాబట్టి ఈ కార్యక్రమాన్ని కూడా చేపడితే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ వట్టి వసంత్‌కుమార్: గౌరవసభ్యులు చెప్పిన విధంగా గడచిన 5 సంవత్సరాల కాలంలో ప్రభుత్వపరంగా ఈ సోషల్ సెక్యూరిటి పెన్షన్స్ పొందుతున్నవారి సంఖ్య చాలా రెట్లు పెరగటం జరిగింది. 2003-04 ఆర్థిక సంవత్సరంలో ఈ రాష్ట్రంలో వృద్ధాప్యపు పెన్షన్స్, చేనేత కార్మికుల పెన్షన్స్, వితంతువుల పెన్షన్స్, వికలాంగుల పెన్షన్స్ మొదలైనవన్నీ కలిపి 18,97,016 మంది మాత్రమే పొందేవారు. ఆ రోజుల్లో వృద్ధాప్యపు పెన్షన్స్, చేనేత కార్మికుల పెన్షన్స్, వికలాంగుల పెన్షన్స్ నెలకు రూ.75 చొప్పున ఇస్తూ ఉండేవారు. వితంతువులకు కేవలం రూ.50 మాత్రమే పెన్షన్‌గా ఇచ్చేవారు. గడచిన 5 సంవత్సరాలలో దఫదఫాలుగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ఈ రోజు రాష్ట్రంలో 71,52,758 మంది పెన్షన్స్ పొందుతున్నారు. 2003-04 ఆర్థిక సంవత్సరంలో ఈ రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం 163 కోట్ల 90 లక్షల్లు మాత్రమే పెన్షన్స్ కోసం ప్రభుత్వం ఖర్చుపెడుతూ ఉండేది. ఈ ఆర్థిక సంవత్సరం అనగా 2009-10లో 2 వేల కోట్ల 14 లక్షల 76 వేల రూపాయలను పెన్షన్స్ కోసం మా ప్రభుత్వం బడ్జెట్‌లో పొందుపరచటం జరిగింది. గౌరవసభ్యులు హౌస్‌హోల్డ్ సర్వేగురించి చెప్పారు. దీనిని సంబంధిత మంత్రిత్వశాఖకు తెలియపరుస్తాము.

## జీరో అవర్

శ్రీ ఎన్. జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, దేశంలో ఈ రోజు జాతీయ ఉపాధి హామీ పథకం అమలుజరుగుతున్నది. మన రాష్ట్రం దానినుండి దాదాపు 25% నిధులు పొందుతుందని ఆర్థికమంత్రిగారు వారి వివరణలో ప్రకటించారు. ఈ సంవత్సరం జాతీయ స్థాయిలో రూ.39 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. అంటే సుమారు రూ.10 వేల కోట్లు మనకు వచ్చే అవకాశం ఉన్నది. ఇది చాలా కీలకమైన పథకం. అందులో ఈ దుర్భిక్ష సమయంలో పేదలకు ఉపాధి లభించాలి, రాష్ట్రంలోని కొన్ని గ్రామీణ ప్రాంతాలలో వనరులను సమకూర్చుకోవాలంటే ఇది చాలా కీలకమైన పథకం. కాని ప్రస్తుతం ఉన్న ఈ పథకంలో కొన్ని నిబంధనలు, పరిమితులు ఉన్నాయి. మొట్టమొదటిది వాటర్‌షెడ్‌గాని లేకపోతే భూసార పరిరక్షణ చేపట్టేప్పుడు ప్రభుత్వభూమికి, ప్రైవేటు భూమికి తేడా ఉండదు. వాటర్‌షెడ్ మొత్తంగా అభివృద్ధి చేయవలసి ఉంటుంది కాబట్టి ప్రైవేటు భూములలో కూడా దీనిని చేయవలసిన అవసరం ఉన్నది. రెండవ విషయం వివిధ శాఖల పథకాలు రకరకాలుగా ఉంటాయి. ఆ పథకాలన్నీ విస్మరించి కేవలం గ్రామం, గ్రామసభ అంటే కుడిచేతికి, ఎడమచేతికి పొంతన ఉండదు. అన్ని రకాల పథకాలను కలపాలి. ప్రభుత్వం చేపట్టే పనుల్లో ఈ రూ.10 వేల కోట్లు ఉపయోగించుకోవాలి. మూడవది లేబర్ కాంపొనెంట్. కొన్ని పనుల్లో మెషిన్ కాంపొనెంట్ ఉన్నప్పటికీ లేబర్ కాంపొనెంట్‌ను కూడా దీంట్లో భాగంగా చేపట్టినట్లయితే, రాష్ట్రంపై భారంపడకుండా ఈ రూ.10 వేల కోట్లను సద్వినియోగం చేసు

కున్నట్లయితే ఈ దుర్భిక్ష సమయంలో ప్రజల అవసరాలు తీర్చినట్లు అవుతుంది, సమాజానికి వన రులు చేకూర్చినట్లు అవుతుంది, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ రోజు అదృష్టవశాత్తు వర్షం పడినప్పటికీ, వర్షాలు పడాలని కోరుకుందాం, ఋతుపవనాలు బాగా రావాలని కోరు కుందాం. కాని ఒకవేళ దుర్భిక్షమే కొనసాగినట్లయితే ఈ సంవత్సరం చాలా తీవ్రమైన సంక్షో భాన్ని ఎదుర్కొంటాము. నిబంధనల్లో ఈ మూడు మార్పులు చేస్తే రాష్ట్రానికి, దేశానికి చాలా ప్రయో జనం. కనుక ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరేదేమంటే వెంటనే జాతీయస్థాయిలో కేంద్రప్ర భుత్వంతో కూర్చుని, అక్కడ గ్రామీణాభివృద్ధిశాఖతో మరియు ఇతర శాఖలతో కూర్చుని జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలులో ఈ మూడు నిబంధనలను సవరించాలి. మొట్టమొద టిది, రైతుల ప్రైవేటు భూములలో కూడా భూసార పరిరక్షణ, వాటర్‌షెడ్ అభివృద్ధి మరియు ఇతర పనులు చేపట్టే అవకాశం కల్పించటం. రెండవది, వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించటం కోసం, కన్వర్జెన్స్‌కోసం ఏర్పాట్లుచేసుకోవటం. మూడవది, లేబర్ కాంపొనెంట్ ఉన్న చోట్ల లేబర్ కాంపొనెంట్‌ను ఉపయోగించుకునే అవకాశం కల్పించటం. ఈ మూడు సవరణలుచేస్తే రాష్ట్ర ప్రయోజనాలకు చాలా మంచిది అవుతుంది. రాష్ట్ర ప్రయోజనాల రీత్యా వీటిని సవరించాలని కోరుతున్నాను.

శ్రీ వట్టి వసంత్‌కుమార్: జీరో అవర్ మూలంగా సంక్షిప్త సమాధానం చెప్పాలి. మొత్తం సమా ధానం చెప్పమంటే చెబుతాను.

మిస్టర్ స్పీకర్: సమాధానం ఒన్ వీక్ లోపల పంపించండి.

శ్రీ వట్టి వసంత్‌కుమార్: అలాగే పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్: ఈ సెషన్ ఫస్ట్ వీక్ జీరో అవర్ సమాధానాలు ఇప్పటివరకు సంబంధిత మంత్రులు పంపించలేదు. జీరో అవర్ సమాధానాలు మంత్రులు ఒన్ వీక్‌లోపల తప్పనిసరిగా పంపేట్లు చూసుకోవాలి.

శ్రీమతి బి. ముత్యాల పాప(నర్సీపట్నం): అధ్యక్షా, శాసనసభ్యురాలిగా ఎన్నికైన నాకు మరొ క్కసారి మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. అధ్యక్షా, నర్సీపట్నం నియోజకవర్గంలోని కృష్ణదేవిపేటలో స్వాతంత్ర్యసమరయోధుడు, విప్లవజ్యోతి, విశాఖ జిల్లావాసుల ముద్దుబిడ్డ, యువతరానికి స్ఫూర్తి ప్రదాత ఆయిన శ్రీ అల్లూరి సీతారామరాజుగారి సమాధిని చారిత్రాత్మకంగా భావితరాలకు అందించేందుకు దీనిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదన ఏదైనా ఉన్నదా? అలాగే నర్సీపట్నంలోగల బ్రిటీష్ సేనానులు హైవర్ట్, కోవర్ట్‌ల సమాధులను కూడా పర్యాటక కేంద్రాలుగా మార్చటానికి కృషిచేయవలసినదిగా పర్యాటకశా ఖామంత్రిగారిని కోరుతున్నాను. అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న

కాలంలో కృష్ణదేవిపేటలోగల అల్లూరి సీతారామరాజుగారి సమాధిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కాని, నిలబెట్టుకోలేకపోయారు. అధ్యక్షా, మన్య ప్రజలగురించి, పండించే భూమిపై దున్నేవాడికే హక్కు ఇవ్వాలని అల్లూరి సీతారామరాజుగారు పోరాటం చేశారు. మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు దయతో గిరిజనులకు భూమిపై హక్కు కల్పించినందుకు వారికి నా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. అధ్యక్షా, ఆంధ్ర ప్రజలందరి కోరికమేరకు మా విశాఖపట్నం జిల్లాకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని కూడా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

Dr. J. GEETHA REDDY: Speaker Sir, I noted Hon'ble Member's demands. మన ముఖ్యమంత్రిగారివద్ద 'NO' అనేదే ఉండదు, అంతా 'YES'. ముఖ్యమంత్రిగారి పరిధిలో ఉన్న అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లి వారి కోరికను తీర్చే ప్రయత్నం చేస్తాను.

మ.12.00

శ్రీ సి. ప్రతాప్‌రెడ్డి (షాద్‌నగర్): అధ్యక్షా, మొదటిసారిగా సభలో మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. వివిధ రకాలైన వ్యర్థాలను గాలిలో, నీటిలో వదలుతున్న ఇండ్రస్ట్రీస్‌ను రాష్ట్రంలో ఎన్నింటిని గుర్తించారు? అదే విధంగా మా షాద్‌నగర్ నియోజకవర్గంలో స్పాంజ్ ఐరన్, ఐరన్ ఓర్ పరిశ్రమలు వదలుతున్న పొగ, కాలుష్యం రైతులు పండించే పంటల మీద ఒక లేయర్‌గా ఏర్పడి పంటలు పండని పరిస్థితి ఏర్పడింది. కెమికల్ ఇండస్ట్రీస్ వదలుతున్న కాలుష్యాలు భూమిలోకి వెళ్లతున్నందు వల్ల అక్కడ భూముల్లో వుండే రైతుల బోర్ మోటర్లు పాడైపోతున్నాయి. ఈవిధంగా అక్కడ వున్న రైతులు, సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కాలుష్యాల మూలంగా భూగర్భ జలాలు కలుషితమై పోయి అవి ఎర్రగా మారిపోయి తాగడానికి, వాడుకోవడానికి వీలు లేకుండా పోతోంది, ఈ నీటిని వినియోగిస్తున్న ప్రజలు రోగగ్రస్తులై అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఇండస్ట్రీస్ దగ్గర రోజూ ధర్నాలు చేయడం జరుగుతోంది. ఈ ఇండస్ట్రీస్ అన్నింటినీ ఇండస్ట్రియల్ జోన్‌లోకి తరలిస్తే బాగుంటుంది. ఎక్కడో ఊర్లలో రైతులు వ్యవసాయం చేసుకుంటున్న ప్రాంతాలలో ఈ ఇండస్ట్రీస్‌కు ఏవిధంగా అనుమతులు ఇస్తారు? పంట పొలాల మధ్యలో ఇండస్ట్రీస్‌ను ఏర్పాటు చేయడంతో అక్కడి రైతులు, ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు, వాటిని అక్కడి నుంచి తరలించాలని ధర్నాలు చేస్తున్నారు. కావున వీటన్నింటినీ స్పెషల్/ఇండస్ట్రియల్ జోన్‌లోకి తరలించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పెద్దింటి రామచంద్రారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, తప్పనిసరిగా వారం లోపల సమాధానం పంపిస్తాం .

శ్రీ కె. వెంకట్రామిరెడ్డి (ధర్మవరం): సార్, సభలో మొట్టమొదటిసారిగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఎలాగైనా వెంకట్రామిరెడ్డి అసెంబ్లీలో వుండి మాట్లాడాలని, ఎన్ని అడ్డంకులు వచ్చినా సరే నన్ను ముందుకు తీసుకొచ్చిన గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా తమ రెండు కళ్లలాగా భావిస్తున్న రైతన్నలు,

చేనేత వారికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పథకంలో కూడా అన్ని విధాలుగా లాభాలు వుండేలా చర్యలు తీసుకుంటోంది. రైతులకు రుణ మాఫీ విషయంలో గానీ, వారికి అందించే ప్రోత్సాహకాల విషయంలో గానీ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత చొరవ తీసుకుంటోందని తెలియజేస్తున్నాను. ఈరోజు చేనేత వారికి చాలా ఇబ్బంది కలిగే పరిస్థితి ఏర్పడింది. జూలై నుంచి అక్టోబర్ మాసాలలో సిల్క్ ధర విపరీతంగా పెరుగుతున్నందున వాళ్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీని నియంత్రణ కోసం నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా మనకు సిల్క్ సప్లై చేయబడుతోంది. కానీ దురదృష్టం ఏమంటే ఈ విధంగా సప్లై చేసే సిల్క్ మామూలుగా బయట దొరికే దాని కంటె చాలా ఎక్కువ రేటు వుంటోంది. దాంతో మగ్గం నేసేవాళ్లు చాలా మంది దాన్ని ఉపయోగించుకోలేకపోతున్నారు. సెకండ్ ఆల్టర్‌నేటివ్ క్రింద చైనా సిల్క్‌ను వాడుకుంటున్నాం . గతంలో అది పదకొండు వందల రూపాయలుంటే ఇప్పుడు పదిహేను వందల రూపాయలై కూర్చుంది. జూలై-అక్టోబర్ నెలల్లో చోటు చేసుకుంటున్న ఫ్లక్చువేషన్స్‌ను దృష్టిలో పెట్టుకుని చేనేతకు సమానమైన రేటు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. చేనేతకు సంబంధించి మంత్రులతో ఒక ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. రైతులకు ఏవిధంగానైతే ఇక్కడ ఉచిత కరెంటును ఇస్తున్నారో, అదే విధంగా తమిళనాడు ప్రభుత్వం చేనేత వారికి కూడా 100/200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్‌ను ఇస్తోంది. కానీ మన రాష్ట్రంలో పవర్‌లూమ్స్‌కు మాత్రమే దాన్ని వర్తింపజేస్తున్నారు. దాన్ని చేనేతకు కూడా వర్తింపజేయాలని కోరుతూ, సెపరేటుగా ఒక ప్రత్యేకమైన నిధిని ఏర్పాటు చేసి ఈ రేట్ల ఫ్లక్చువేషన్స్‌ను అరికట్టాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, సమాధానం పంపిస్తాం .

శ్రీ సిహెచ్. వెంకట్రామయ్య (గాజువాక): అధ్యక్షా, ఈ శాసనసభలో మొట్టమొదటిసారిగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు నేను కృతజ్ఞుడనై ఉంటాను. విశాఖపట్నం-గంగవరం పోర్టులో ఉపాధికోసం మత్స్యకారులు కొన్ని ఉద్యమాలు చేశారు. దాంట్లో భాగంగా గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు గంగవరం ప్రజలకు 300, దిబ్బపాలెం ప్రజలకు 300 ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. దాన్ని రెండు సంవత్సరాలుగా పెండింగులో పెట్టి నేను శాసనసభ్యున్ని అయిన నెల రోజుల్లోనే ఆ సమస్యను పరిష్కారం చేసి వారందరికీ కూడా ఉద్యోగావకాశాలు కల్పించారు. కానీ అక్కడ ఒక సమస్యేమంటే ఈ జీవనోపాధి కోసం పోరాడిన అమాయక ప్రజల మీద కొన్ని కేసులు పెట్టారు. రెండు సంవత్సరాలుగా సుమారు 150 మంది మీద కేసులు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రిగారు ఉద్యోగాలు ఇచ్చిన వారిలో సుమారుగా ఒక వంద మంది మీద కేసులున్నాయని వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా పెండింగులో పెట్టడం జరిగింది. 2008-09 లో గౌరవ మేయర్ జనార్ధన్‌గారు, కమిషనర్ సాంబశివరావుగారు, అత్తిలి అప్పారావుగారు, భారతిగారు, పోర్టు ప్రతినిధులు, ఐక్యవేదిక ప్రతినిధులు అందరూ కలిసి ఒక సుదీర్ఘమైన చర్చ జరిపిన తర్వాత 300 + 3000 = 600 ఉద్యోగాలే గాకుండా ఐక్యవేదిక వారికి 25 ఉద్యోగాలు అదనంగా ఇస్తామని పోర్టు వైస్‌ఛైర్మన్‌గారు ఒక అగ్రిమెంటు తయారుచేయడం జరిగింది. ఆ 25 ఉద్యోగాలు అదనంగా ఇవ్వక పోవడం, కేసులున్న వారికి ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో వాళ్లలో వాళ్లకే గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని గౌరవ కలెక్టర్‌గారి దృ ష్టికి తీసుకెళితే, ముఖ్యమంత్రిగారు 300 ఉద్యోగాలు మాత్రమే ఇమ్మన్నారు, నాకు అంతకు మించి చేయడానికి అవకాశం లేదని ఆయన తెలియజేయడం జరిగింది. ఐక్యవేదికకు 25, ఫిషర్‌మెన్‌కు 78, రైతులకు 21

ఉద్యోగాలు పోర్టులో ఇవ్వాలని, అగ్రిమెంటు ప్రకారం ఆరోజు పేర్లు కూడా పొందుపరచడం జరిగింది. ఆ ఉద్యోగాలు ఇచ్చినట్లయితే శాశ్వతంగా గంగవరం పోర్టు నిర్వాసితుల సమస్య పరిష్కారం అవుతుందని తెలియజేస్తూ, అమాయకులైన గంగవరం మత్స్యకారులు, ఐక్యవేదిక మీద అక్రమంగా పెట్టిన కేసులను తొలగించి వారికి న్యాయం చేయాలని ఈ సభాముఖంగా మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, సమాధానం పంపిస్తాం .

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి): అధ్యక్షా, మీద్వారా స్కూల్ ఎడ్యుకేషన్ మినిష్టర్‌ను అడుగుతున్నాను. ఏవైతే ఉపాధ్యాయుల బదిలీలు జరుగుతున్నాయో వాటి మూలంగా వెనుకబడిన మా ప్రాంతంలో కొన్ని గ్రామాలలో టీచర్స్ లేకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. గత 8 సంవత్సరాల నుంచి టీచర్స్ బదిలీలు జరుగలేదు కాబట్టి మా వెనకబడిన ప్రాంతంలో వున్న ఉపాధ్యాయులకు వెయిటేజీ మార్క్స్ ఎక్కువ వస్తాయి. దాంతో మొత్తం ఉపాధ్యాయులను ట్రాన్స్‌ఫర్ చేశారు. దాని వల్ల ఒక్క స్కూల్లో కూడా టీచర్ లేని పరిస్థితి ఏర్పడింది. నల్లమడుగు, షెట్‌పల్లి, గండిపేట, కోటాయిపల్లి గ్రామాలలో ఒక్క టీచర్ కూడా లేడు. దాంతో ఆ స్కూల్స్ మూతపడే ప్రమాదం ఏర్పడింది. నేను ఈ సందర్భంగా మంత్రిగారిని కోరేదేమంటే ట్రాన్స్‌ఫర్ అయిన టీచర్స్‌ను పంపించకుండా, డియస్సీ జరిగి ఆ టీచర్స్ వచ్చిన తర్వాత, ట్రాన్స్‌ఫర్ అయిన వాళ్లను పంపిస్తే బాగుంటుంది. లేకపోతే అకాడమిక్ ఇయర్ దెబ్బతినే అవకాశం వుంది. మంత్రిగారు సమాధానం పంపిస్తామని చెప్పకుండా దయచేసి ఇప్పుడే సభలో దీనిపై సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, వారికి తగిన సమాధానం పంపిస్తాం .

మ.12.10

جناب محمد معظم خاں: اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ سیٹون، جناب مرحوم صدر مجلس اتحاد المسلمین، عالی جناب سلطان صلاح الدین اویسی صاحب کی نمائندگی پر سابق چیف منسٹر آندھرا پردیش، ڈاکٹر ایم چنا ریڈی صاحب کے زمانے میں پرانے شہر کی ترقی کے لئے قائم کیا گیا تھا۔ اس سیٹون کے تحت خاصکر پرانے شہر کے بے روزگار نوجوانوں کو روزگار دلانے کے لئے کئی ٹیکنکل کورسس چلائے جاتے تھے۔ لیکن افسوس کی بات ہے کہ آج وہ کورسس نہیں چلائے جا رہے ہیں، اور جن مقاصد کے لئے سیٹون قائم کیا گیا ہے، ان میں سے کوئی مقصد بھی آج پورا نہیں ہو رہا ہے۔ اسپیکر صاحب! میں آپ کے ذریعہ یہ بھی کہنا چاہتا ہوں کہ چونکہ پرانے شہر کی تنگ گلیوں میں آر۔ٹی۔سی۔ کی بسیں نہیں چلائی جا سکتی ہیں، اس وجہ سے پرانے شہر کی گلیوں کے لئے سیٹون کی منی بسیں شروع کی گئی تھیں۔ لیکن آج سیٹون کی کوئی منی بس پرانے شہر میں نہیں چلائی جا رہی ہیں، اور ساری بسیں نئے شہر کی طرف ہی چلائی جا رہی ہیں۔ خاص طور سے آپ دیکھیں گے کہ میری constituency میں فاروخ نگر، فاطمہ نگر، فلک نماء، فرسٹ لانسر، سید نگر وغیرہ محلوں کی تنگ گلیوں میں آر ٹی سی کی بسیں نہیں چلائی جا سکتی ہیں، وہاں سیٹون کی چھوٹی بسوں کو چلایا جائے۔ میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ جتنے ٹیکنکل کورسس ہیں، وہ پرانے شہر میں سیٹون اور نیاک کے ذریعہ سے چلائے جا سکتے ہیں۔ اس سے پرانے شہر کے بے روزگار نوجوانوں کو فائدہ حاصل ہو سکتا ہے۔ لہذا میری گذارش ہے کہ آپ ہر بستی اور ہر محلّہ میں ٹیکنکل کورسس شروع کریں، اور سیٹون کی منی بسیں پرانے شہر میں خاص طور پر چلائیں۔ تو میری حکومت سے یہی گذارش ہے کہ وہ سیٹون کی ترقی کے لئے اقدامات کرے۔ شکریہ۔

جناب دانم ناگیندر: اسپیکر صاحب! جس طرح سے معزز رکنِ اسمبلی نے بتایا کہ سیٹون کا گریٹر حیدرآباد میں خاص طور سے پرانے شہر کی اقلیتوں کو مدنظر رکھتے ہوئے آغاز کیا گیا تھا، ضرور اس کی ترقی کے لئے اقدامات کئے جائیں گے۔ آپ نے جو point بتایا ہے، اس کو نوٹ کر لیا گیا ہے، انشاء اللہ جلد سے جلد اس کی ترقی کیلئے اقدامات کئے جائیں گے۔

Sri S. VIJAYARAMARAJU ; I have noted the points. I will take action within a week.

శ్రీ వి.యాదగిరి రావు(మునుగోడు)ః అధ్యక్షా, చిత్తూరు జిల్లా మదనపల్లిలో పది రోజు క్రితం సిపిఐ కార్యకర్తలు అక్రమ నిల్వలున్నాయని అక్కడ గోదాముల వద్ద ధర్నా చేస్తే , ఆ వ్యాపారులు కార్యకర్తలను కొట్టి కేసులు పెట్టారు. తిరిగి తెల్లవారి సరుకులు బయటకు తీసుకువెళుతుంటే ఆ కార్యకర్తలు వాటిని పట్టించారు. బియ్యం, కందిపప్పు మొదలైన సరుకులను పట్టుకున్నారు. వారిపై కేసులు అలాగే ఉన్నాయి. నిన్నటి రోజు కిరోసిన్ అక్రమంగా కొన్ని వేల లీటర్సు నిల్వ చేస్తే దానిని తిరిగి పట్టిస్తే డిఎస్పిగారు ఆ కార్యకర్తలపై బెదిరింపు చర్యలు, వేధింపు చర్యలు చేస్తున్నారు. ఆ విధంగా కార్యకర్తలను వేదిస్తున్న డిఎస్పి – రామకృష్ణారెడ్డిగారిని ట్రాన్స్‌ఫర్ చేసి, కార్యకర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబిత ః నోట్ చేసుకోవడం జరిగింది. సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీ ఇ. లక్ష్మీ నారాయణ(నిజమాబాద్-అర్బన్)ః అధ్యక్షా, 1952 పిఎఫ్ చట్టం ప్రకారం బీడీ కార్మికులకు అనుబంధంగా వచ్చిన 1971 ఫ్యామిలీ పెన్షన్ స్కీమ్ ఇడిసిఐఎస్ స్కీమ్ క్రింద కాని పది సంవత్సరాల సర్వీసు

ఉన్న వారికి రు.600 నుండి రు.900 వరకు పెన్షన్ వచ్చేది. కాని 1995లో ఫ్యామిలీ పెన్షన్ స్కీమ్‌ను ఎంప్లాయిస్ స్కీమ్‌లో మెర్జ్ చేయడం వల్ల 10 సంవత్సరాల సర్వీసు ఉన్న వారికి రు.150 ల నుండి రు.200లకు మించి రావడం లేదు. 20 సంవత్సరాల సర్వీసున్న వారికి కూడా రు.200లు మించి రావడం లేదు. బీడీ కార్మికుల వేదన, ఆవేదన ప్రభుత్వం దృష్టిలో ఉందా? ఈ విషయం గురించి కేంద్ర ప్రభుత్వంతో చర్చించే ప్రయత్నం చేస్తారా? పెన్షన్ 1/3 అమ్మే సౌకర్యం ఉంది. గత సెప్టెంబర్‌లో ఒక జిఒ వల్ల దానిని రద్దు చేయడం జరిగింది. దానిని మరల పునరుద్ధరించడానికి కేంద్ర ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వం ప్రతిపాదనలు చేస్తుందా? లక్షల మంది కార్మికుల సమస్య. వారి వెల్ఫేర్ మన బాధ్యత కదా.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డిః నోట్ చేసుకున్నాను. తప్పకుండా ఒక వారం లోపు సమాధానం పంపుతాము.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ)ః అధ్యక్షా, మా జిల్లాలో తత్కాల్ స్కీమ్ క్రింద సుమారు 400 ట్రాన్స్‌ఫార్మర్స్, 25 కె.వి.ట్రాన్స్‌ఫార్మర్స్ మంజూరు అయ్యాయి. మొన్న డిఆర్‌సి మీటింగులో కూడా గౌరవ సభ్యులు చెప్పారు. ఇన్‌ఛార్జ్ మంత్రిగారు, మా జిల్లా మంత్రిగారు ఒక వారం లేక పది రోజులలో ముఖ్యమంత్రిగారితో మాట్లాడి ఇవన్నీ ఇప్పించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. 400 ట్రాన్స్‌ఫార్మర్స్ మంజూరు చేసి ఇవ్వకపోవడం వల్ల 250 కిలోమీటర్సు కండక్టర్ వైర్, 2000 పోల్స్ కావాలని అడగడం జరిగింది. ఈ సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల లో ఓల్టేజి వల్ల రైతులు చాలా నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్స్, కండక్టర్ వైర్, 2వేల పోల్సు వెంటనే మంజూరు చేయించాలి. అదేవిధంగా తత్కాల్ క్రింద ఈ సంవత్సరం బడ్జెట్ కూడా లేదు. టిఅండ్‌డి బడ్జెట్ జిల్లాకు కేటాయించలేదు. అందువల్ల ఏ పని చేయించలేక పోయారు. ఇందిరమ్మ ఇళ్లకు కరెంటు సౌకర్య కల్పించలేకపోతున్నారు. టిఅండ్‌డి బడ్జెట్ కేటాయించాలి. రు.10 కోట్లు కేటాయిస్తే నల్గొండ జిల్లాలో లోఓల్టేజి సమస్య లేకుండా ఉంటుంది. ఇటువంటి పరిస్థితులలో రైతులు ఒకవైపు ఆత్మహత్యలు చేసుకుంటుంటే బాధ్యత గల ఎమ్‌పి ★★

MR.. SPEAKER : Leave it there. It will not go on record. సమస్య గురించి ప్రస్తావించండి. ఎలిగేషన్స్ చేయవద్దండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః త్వరగా ఇవ్వాలని కోరుతున్నాను.

డా.కె. రోశయ్యః అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకుంటాను.

MR. SPEAKER : Tea-break for 10 minutes.

Then the House adjourned for tea for ten minutes.

**(The House Re-assembled at 12-36 PM with Hon'ble Speaker in the Chair)**

* * *

MR. SPEAKER : Now, Minister's reply on the **Short Discussion**.

SRI AKBARUDDIN OWAISI : Sir, a statement of Swine Flu…

MR. SPEAKER : Statement is ready. We can take it up after Minister's reply.

## లఘు చర్చ

## నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి (కొనసాగింపు)

*శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, గత రెండు రోజుల్లో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి కొందరు సభ్యులు ఆందోళన, కొందరు ఆవేదన, కొందరు మాటల్లో కాకుండా పాటల ద్వారా వాళ్ల మనో భావాలను వ్యక్తం చేయడం జరిగింది. ఒకటయితే వాస్తవం. నిత్యావసర సరుకులలో కొన్నింటి ధరలు పెరిగిన టువంటిది వాస్తవం. ముఖ్యంగా కందిపప్పు గురించి. కంది పప్పు అట్లాగే సూపర్ ఫైన్ రైస్ వీటి ధర పెరిగిన మాట వాస్తవం. అట్లాగే ఒకసారి మనం ధరలను పరిశీలించినట్లయితే ఈ సూపర్ ఫైన్ రైస్ కంది పప్పుతోబా టుగా ఇవీ పెరిగాయి. గత సంవత్సరంతో పోల్చినట్లయితే శనగపప్పు గత సంవత్సరం రూ 36.75 పైసలు వుండగా ఈనాడు రూ 34లు వుంది. మంచి నూనె గ్రౌండ్‌నట్ ఆయిల్ గత సంవత్సరం రూ 74.38 పైసలు వుంది. ఇప్పుడు ప్రస్తుతం 63.87 పైసలు వుంది. సన్‌ఫ్లవర్ ఆయిల్ గత సంవత్సరం రూ 77 వుంటే ఈ సంవ త్సరం 54 రూపాయలు వుంది. పామోలిన్ ఆయిల్ గత సంవత్సరం రూ 55.54 పైసలు వుంటే ఈ సంవ త్సరం రూ 40.78 పైసలు వుంది. కొన్ని వస్తువుల ధరలు పెరిగాయి, కొన్ని వస్తువుల ధరలు తగ్గినవి, కొన్ని నిల కడగా వున్నాయి. ముఖ్యంగా ఈ సూపర్ ఫైన్ రైస్‌కు సంబంధించి ఏదైతే ధర పెరిగిందో అది వాస్తవమే. 29,30 రూపాయల దాకా ధర వుంది. దీనికి కారణం ఏమంటే ఒక వైపున భారతదేశంలో గాని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో గానీ ఈ వరి పంట, వరి ధాన్యం మనకు విపరీతంగా పండింది. రాష్ట్ర స్థాయిలో గానీ, దేశ స్థాయిలో గానీ గోడౌన్స్ అన్నీ కూడా ఓవర్ లోడ్ అయివున్నాయి. పండిన పంటను ఎక్కడ దాచిపెట్టాలో, ఎక్కడ తీసిపెట్టా లో అనేటటుంటి పరిస్థితి లేదు. అలాగే ఇతర రాష్ట్రాలలో కూడా అమ్మడానికి వీలులేని పరిస్థితి వుంది ఒక వైపున. మరి ఇదే సూపర్ ఫైన్ రైస్‌కు సంబంధించి అందరూ ఏమనుకుంటున్నారంటే ఒక వైపున వరి ధాన్యం విపరీ తంగా పండింది, గోడౌన్స్ ఫుల్‌గా వున్నాయి, కానీ ఇంకొకవైపున మాత్రం ధర 30 రూపాయలు అయింది, 35 రూపాయలు అయిందని మాట్లాడుతున్నారు.

మ.12.40

అధ్యక్షా, ప్రధానంగా ఇందులో వ్యత్యాసం ఉంది. సూపర్ ఫైన్ వెరైటీ అంటే సన్న బియ్యం. వాస్తవంగా మన రాష్ట్రంలో 142 లక్షల టన్నుల బియ్యం పంట పండితే అందులో 39 లక్షల టన్నులు మాత్రమే సూపర్ ఫైన్ వైరైటీ బియ్యం. అంటే 25 శాతమే. మామూలుగా పి.డి.ఎస్ ద్వారా ఇచ్చే రైస్‌ని కాకుండా మనం సూపర్ ఫైన్ వైరైటీని ప్రిఫర్ చేస్తున్నాము. దాని రిక్వైర్‌మెంట్ సప్లై కంటే తక్కువ ఉంది. మనకి డిమాండ్‌ని బట్టి అరవై లక్షల టన్నుల బియ్యం కావాలి. మనకు 28 లక్షల టన్నుల బియ్యం మాత్రమే అందుబాటులో ఉంది. ఈ సూపర్ ఫైన్ వెరెటీ కేవలం ఖరీఫ్‌లోనే పండుతుంది. రబీలో ఈ పంటను వేయరు. సూపర్ ఫైన్ అంటే బి.పి.టి, సోనా మసూరి ఏదైనా కావచ్చు. ఇది లాంగ్ టర్మ్ క్రాప్. మిగతా వెరైటీలు 110 లేక 120 రోజులలో పండుతాయి. రబీలో సూపర్ ఫైన్ వెరైటీకి సంబంధించిన పంటను వేయరు. ఈల్డింగ్ విషయానికి వస్తే ఇతర వైరైటీలకు సంబంధించి ఎకరానికి ముప్పై, ముప్పై అయిదు క్వింటాళ్లు వస్తే, ఈ రకానికి సంబంధించి 25 క్వింటాళ్లు వస్తుంది. రైతులు లాభసాటి కాదని ఈ రకం పంటను తక్కువగా పండిస్తున్నారు. ఇది ప్రధానమైన కారణం. మనకు డిమాండ్‌కి సరిపడా పంట అందుబాటులో లేని కారణంగా ఈ సూపర్ ఫైన్ వెరైటీ ధర పెరగడం జరిగింది. ఇంకొక కారణం ఇన్‌పుట్ కాస్ట్. పంటలు పండించడానికి రైతులకయ్యే పెట్టుబడి కారణంగా కూడా ధరలు పెరిగాయి.

---
* An aserisk before the name indicates confirmation by the Member.

అధ్యక్షా, గతంలో రైస్‌కి సంబంధించి మినిమమ్ సపోర్ట్ ప్రైస్ 500 రూపాయలున్నప్పుడు, మామూలు వెరైటీ బియ్యానికి సంబంధించి కేజీ ధర పదహారు రూపాయలుంది. రైతుకు గిట్టుబాటు ధర కావాలని చెప్పి , రైతు పెట్టుబడి పెరిగిన కారణంగా మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌ని తొమ్మిది వందల రూపాయలకు పెంచడం జరిగింది. ఒక వైపున రైతు పెట్టుబడి పెట్టిన కారణంగా, సపోర్ట్ ప్రైస్ పెరిగిన కారణంగా ఈ ధరలు పెరగడం జరిగింది. ఇక్కడ ఇంకొక విషయాన్ని గమనించాలి. సూపర్ ఫైన్ వెరైటీకి సంబంధించి మినిమమ్ సపోర్ట్ ప్రైస్ 930 రూపాయలిచ్చారు. గత సంవత్సరం, మినిమమ్ సపోర్ట్ ప్రైస్ తొమ్మిది వందల ముప్పై రూపాయలుంటే ఆనాడు రైతాంగం పంట రాగానే మార్కెట్‌యార్డ్స్‌లో అమ్ముకుంటున్నారు. పదకొండు, పన్నెండు, పదమూడు వందల రూపాయలకు ఈ సూపర్ ఫైన్ వైరైటీ ధాన్యం అమ్మకం జరిగింది.

(టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీకు క్లారిఫికేషన్స్ అప్పుడు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను. మినిస్టర్ గారిని పూర్తి చెయ్యనివ్వండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, వాస్తవాలను ఒప్పుకోవడం లేదు. మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌కి అదనంగా రైతాంగం అమ్ముకున్నారా లేదా అనే విషయం వారికి తెలుసు. అది వాస్తవం కానట్లయితే మేము అడిగే దానికి సమాధానం చెప్పమనండి. గతంలో ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా వారు మన ధాన్యాన్ని కొనుగోలు చేశారు. గత అయిదారు సంవత్సరాల క్రితం ఎఫ్.సి.ఐకి సూపర్ ఫైన్ వెరైటీ రైస్‌ని సేమ్ ఎం.ఎస్.పికి ఇచ్చారు. మనం రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని ఇచ్చాము. గతంలో ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా ద్వారా కొన్న బియ్యాన్ని, సివిల్ సప్లైస్ ద్వారా, మహిళా సమాఖ్యల ద్వారా కొన్నటువంటి బియ్యాన్ని ఈ రాష్ట్రంలో బహిరంగ మార్కెట్‌కు తరలించి డీలర్లకు అక్రమంగా ఆదాయం వచ్చింది కదా. ఈ సూపర్ ఫైన్ వెరైటీ ధర పెరిగింది. ఇది వాస్తవం. గతంలో కంటే ఈనాడు రైతాంగానికి పెట్టుబడి పెరిగింది. ఒకప్పుడు లేబర్‌కి సంబంధించిన, ఫెర్టిలైజర్స్, డీజిల్, నాట్లు, మొత్తం కలిపితే కూడా ఎకరానికి మూడు వేల రూపాయలు అయ్యేది కాదు. ఈనాడు పంట పండిన తరువాత కేవలం పంటను కోయడానికి, నూర్పిడికి ఎకరానికి రెండు వేల అయిదు వందల రూపాయల నుండి మూడు వేల రూపాయలు దాకా అవుతుంది. ఈ వాస్తవాన్ని సభ్యులందరూ గమనించాలి. ఈనాడు ధర పెరిగిందంటే దానికి కారణం ప్రభుత్వమో, ముఖ్యమంత్రో లేక మంత్రో కాదు. పెట్టుబడి పెరిగింది కాబట్టి ఈనాడు ధరలు విపరీతంగా పెరిగాయి. గతంలో కూలీలు వలస వెళ్లేవారు. ఈనాడు ఇతర వెల్ఫేర్ యాక్టివిటీస్ కారణంగా ఆ విధంగా వెళ్లడం లేదు. రైతు పెట్టుబడి పెరిగింది కాబట్టి, మినిమమ్ సపోర్ట్ ప్రైస్ పెరిగింది కాబట్టి ధరలు కూడా పెరిగాయి.

(టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారిని కంప్లీట్ చెయ్యనివ్వండి. He is a new Minister. Please take your seats. I will give you an opportunity.

శ్రీ జూపల్లి కృష్ణారావు : మీకు క్లారిఫికేషన్స్ అప్పుడు అవకాశం ఇస్తారు. అప్పుడు మాట్లాడండి.

Sir, these are the factors. ఈ సూపర్ ఫైన్ వెరైటీ రైస్ పెరగడానికి ఎన్నో కారణలు ఉన్నాయి. అదే విధంగా ఇన్‌పుట్ కాస్ట్ పెరగడం ఒకటి. డిమాండ్ పెరిగిన కారణంగా, పర్చేసింగ్ పవర్ పెరిగిన కారణంగా ధరలు పెరిగిన మాట వాస్తవం. ధరలు పెరగలేదనే మాటను చెప్పడం లేదు. ఎందుకు ధరలు పెరిగాయి అన్న

దానికి these are the reasons. These are the factors. మనం అర్థం చేసుకోవాలి. క్రమంగా ధరలు పెరిగిన మాట వాస్తవం. గతంలో ఎప్పుడూ లేనంతగా ఇతర రకాలకు సంబంధించి పంట దిగుబడి వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో నాలుగు వందల యాభై రూపాయలు లేక అయిదు వందల రూపాయల మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ఉన్నప్పుడు ఇతర రకాలకు సంబంధించి కేజీ బియ్యం ధర పదహారు రుపాయలుంది. ఈనాడు క్వింటాల్‌కు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ తొమ్మిది వందల ముప్పై రూపాయలు ఉన్నప్పటికీ మిగతా రకాలకు సంబంధించి ఈనాడు కేజీ ధర పదహారు రూపాయలుంది. రెండూ మిక్స్ చేసి చూడొద్దని మనవిచేస్తున్నాను. ఇంకొక వైపు ఈ మిగతా రకాల బియ్యం ఏవైతే ఉన్నాయో వాటిని ఎక్కడా కొనలేదు, అమ్మలేదు. బఫర్ స్టాక్ ఉంది. ఆల్ ఇండియా లెవల్‌లో గోడౌన్స్‌లోని బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు పంపించలేదు. ఖరీఫ్‌లో వచ్చే క్రాప్‌ని పర్చేస్ చేయాలంటే ఉన్నటువంటి స్టాక్‌ని డిమాండ్ ఉన్న ఇతర రాష్ట్రాలకు పంపించాలి. ఈ విషయాన్ని గమనించాలి.

అధ్యక్షా, అదే విధంగా కందిపప్పుకు సంబంధించి ధర పెరిగిన మాట వాస్తవం. రాష్ట్రంలో గత సంవత్సరంలో మూడు లక్షల టన్నుల కందిపప్పు పండితే ఈ సంవత్సరం రెండు లక్షల టన్నుల పంట పండడం జరుగుతుంది. అట్లాగే భారతదేశ స్థాయిలో కుడా దేశ అవసరాల మొత్తం కలిపి ముప్పై లక్షల టన్నుల కందిపప్పు అవసరం అయితే దిగుబడి కేవలం ఇరవై లక్షల టన్నులు మాత్రమే ఉంది.
మ.12.50

మన రాష్ట్ర అవసరాలకు 4,15,000 మెట్రిక్ టన్నుల కందిపప్పు అవసరముండగా మన రాష్ట్రంలో పండినది కేవలం రెండు లక్షల మెట్రిక్ టన్నులు. దాదాపు మనకు రెండు లక్షల టన్నుల కందిపప్పు ఇంకా అవసరముంది. మన రాష్ట్రంలో ఉన్న డిమాండ్‌ను తట్టుకోడానికి ఇతర రాష్ట్రాలనుంచి దిగుమతి చేసుకునే ప్రయత్నం చేస్తున్నాం . అదే కాకుండా విదేశాలనుంచి కూడా కందిపప్పును దిగుమతి చేసుకొంటున్నాం. దిగుమతి చేసుకొనే కందిపప్పులో అత్యధిక భాగాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థద్వారా పంపిణీకి చర్యలు తీసుకొంటున్నాం. ప్రజా పంపిణీ వ్యవస్థద్వారా లక్షా యాభై వేల టన్నులవరకు అందించడానికి ప్రయత్నం చేస్తున్నాం. గతంలో రేషన్ షాపులద్వారా కిలో కందిపప్పును ముప్పై రూపాయలకు ఇవ్వడం జరిగింది. బహిరంగ మార్కెట్లో ధరలు పెరిగిన కారణంగా కిలో కందిపప్పును నలభై అయిదు రూపాయలకు అందించే కార్యక్రమం చేస్తున్నాం.

కేంద్ర మంత్రిగారు కందిపప్పు ధరల పెరుగుదలపై ఒక స్టేట్‌మెంట్ చేశారు. "Pulses production could not meet the ever-increasing demand and resultantly we have to take the route of import to fill up the gap between demand and supply and decrease was also registered in the production of pulses during the year 2008-09." ఈనాడు రాష్ట్రానికి సంబంధించి కూడా ఎంఎంటీసీ ద్వారా మనం ఇగుమతి చేసుకొని వచ్చే నెలాఖరుకు రేషన్ షాపులద్వారా అందించే కందిపప్పు ధరను యాభై అయిదు రూపాయలకు అందించే పరిస్థితి ఉంది. బహిరంగ మార్కెట్లో కందిపప్పు అందుబాటులో లేని కారణంగా ధరలు కొంత పెరిగాయి. కంది పంట పండించడం తగ్గడంతో ధరలు పెరిగాయి. అటువంటి పరిస్థితి భవిష్యత్తులో రాకుండా ఉండడంకొరకు కందిపప్పును దిగుమతి చేసుకొనే ప్రయత్నం చేస్తున్నాం. అదొక మార్గం. వచ్చే ఖరీఫ్ కాలంలో కంది పంటను పెంచడంకోసం కంది విత్తనాలపై ఇచ్చే సబ్సిడీని మరింత పెంచి రైతులకు కంది విత్తనాలు విరివిగా అందించి, వారు పండించిన పంటకు కనీస మద్దతు ధరను పెంచే ప్రయత్నం చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం కందికి రెండు వేల రూపాయలను కనీస మద్దతు ధరగా ప్రకటించింది. రాష్ట్ర

ప్రభుత్వం మరొక వెయ్యి రూపాయలు అదనంగా ఇచ్చి మూడు వేల రూపాయలకు పెంచే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది. కంది ఉత్పత్తిని పెంచడానికే ఈ ప్రయత్నం చేస్తున్నాం. కందిపప్పు డిమాండ్ పెరగడం, ఇన్‌పుట్ కాస్ట్ పెరగడం, వేజెస్ పెరగడం, అభివృద్ధి కార్యక్రమాలు పెరగడం కూడా కందిపప్పు వినియోగం పెరగడంతో ధరలు పెరిగాయి.

గ్రామాలలో నివసించే ఎనభై శాతం ప్రజల జీవన ప్రమాణం పెరగడం కూడా ఒక కారణం . ప్రజలు వారి ఆదాయంలో పెరిగిన మొత్తంలో ఎక్కువ భాగాన్ని ఆహారంకోసం, గృహ నిర్మాణం కోసం, పిల్లల చదువుకోసం, కుటుంబ సభ్యుల ఆరోగ్యంకోసం ఖర్చుపెడతారు. అధికంగా వస్తున్న ఆదాయం వల్ల, ప్రభుత్వం చేపడుతున్న సోషల్ యాక్టివిటీస్‌వల్ల పెరిగిన ఆదాయంతో క్వాలిటీ లైఫ్ కొరకు, జీవన ప్రమాణాలను పెంచుకోవడం కొరకు, మంచి జీవనాన్ని గడపడానికి ఖర్చు చేస్తున్నారు. మనం దానిని స్వాగతించాలి, హర్షించాలి. నిత్యావసర వస్తువులు అనగా కూరగాయలు కావచ్చు, పప్పులు కావచ్చు, పెరిగిన ఆదాయాన్ని వారు ఈవిధమైన వాటికి వెచ్చిస్తున్నారు. డిమాండ్ పెరగడంతో పెరిగిన రేట్లు తగ్గించడంకోసం ఉత్పత్తిని అధికం చేసే ప్రయత్నం కూడా మేం చేస్తున్నాం. అక్రమనిల్వలకు సంబంధించి గతంలో లేనటువంటి కంట్రోల్ ఆర్డర్స్‌ను ఇపుడు ఇంప్లిమెంట్ చేసే కార్యక్రమం చేస్తున్నాం. ఇపుడు పెద్దలు జయప్రకాష్ నారాయణ్‌గారు మాట్లాడుతూ అక్రమ నిల్వలే ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని చెప్పారు. అక్రమ నిల్వల్ని అరికట్టడంకోసం కంట్రోల్ ఆర్డర్స్‌ను ఇంప్లిమెంట్ చేసే కార్యక్రమం మేం చేస్తున్నామని మరొకసారి తెలియజేస్తున్నాను. భారత ప్రభుత్వ అనుమతి తీసుకొని రైతాంగం ఉత్పత్తి చేస్తున్న పంటకు ఎంత రేటు వస్తుంది, మార్కెట్‌లో ఎంత రేటు ఉందని లెక్కించి, అందుకు అనువైన ధరను నిర్ణయించి, నిత్యావసర వస్తువుల చట్టాన్ని వినియోగించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నాం. అక్రమ నిల్వలు చేస్తున్న చోట్ల దాడులుచేసి నిల్వచేసిన వ్యాపారులపై ఇప్పటివరకు చట్టంలో 6ఏ సెక్షన్‌ద్వారా కేసులు నమోదు చేసి, ఆ ధాన్యాన్ని సీజ్ చేసే విధానం ఉండేది. 2007-08 సంవత్సరంలో మొత్తం రెండు వందల కోట్ల రూపాయల విలువగల ధాన్యం పట్టుకుంటే అనగా సూపర్ ఫైన్ బియ్యంగానీ, కందిపప్పు గానీ పట్టుకుంటే, ఈ సంవత్సరం గత నాలుగు నెలల కాలంలోనే సుమారుగా 230 కోట్ల రూపాయల విలువ గల ధాన్యాన్ని సీజ్ చేయడం జరిగింది. అక్రమ నిల్వల్ని బయటికి తీసుకరావడానికి ముఖ్యమంత్రిగారు ఎన్నోసార్లు మీటింగ్స్ పెట్టి, అధికారులతో చర్చించి వారికి స్పష్టమైన ఆదేశాలివ్వడం జరిగింది. ఆ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్లకు ప్రత్యేకంగా ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. ఆయా జిల్లాలోని వ్యాపారులను పిలిచి మాట్లాడి, వారిని కన్విన్స్ చేసి నిల్వలు బయటకు తీసుకువచ్చి ప్రజలకు సరసమైన ధరలకు పప్పు ధాన్యాలను అమ్మించే కార్యక్రమం చేపట్టాం. అందులో భాగంగా మెదక్ జిల్లాలో, రంగారెడ్డి జిల్లా తాండూరులో కందిపప్పును కిలో 55 రూపాయలకే అమ్మించే కార్యక్రమం జరుగుతున్నది. మిల్లర్లకు కూడా మేం స్పష్టంగా ఆదేశించడం జరిగింది. వారం రోజుల్లో కందిపప్పు ధరలు అందుబాటులోకి తీసుకరాకపోతే వారిపైన నిత్యావసర వస్తువుల చట్టంలోని 6ఏ సెక్షన్ ప్రకారమే కాకుండా అవసరమైతే సెక్షన్ 7ఏ, ఇంకా అవసరమనుకుంటే పి.డి. యాక్టును కూడా ప్రయోగించడానికి ఈ ప్రభుత్వం వెనుకంజ వేయదనే వాస్తవాన్ని తెలియజేస్తున్నాను. ఇప్పటినుంచి విజిలెన్స్ దాడులు కూడా అధికంగా చేసే కార్యక్రమం కూడా చేయడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అందుకోసం అవసరమైన అనుమతిని ముఖ్యమంత్రిగారు పౌర సరఫరాల శాఖకు ఇప్పటికే ఇవ్వడం జరిగింది. కింది స్థాయిలో, మధ్య స్థాయిలో అవసరమైన చర్యలు వెంటనే తీసుకోని కారణంగా ట్రాన్స్‌ఫర్ పాలసీలో రిజల్ట్ ఓరియెంటేషన్ ఉండే విధంగా లింక్ అప్ చేసేందుకు అనుమతిని తీసుకోవడం జరిగింది. రేట్లు తగ్గించడంకోసం నిల్వల్ని వెలికితీసే చర్యలు చేపడుతున్నాం.

కందిపప్పు ధర పెరగడానికి ఇంకొక కారణం కూడా ఉంది. కంది పంట పండించేవారు ఆ పంటను తగ్గించి మొక్కజొన్న తదితర వాణిజ్య పంటలకు మొగ్గుచూపుతున్నారు. ఎందుకంటే, అందులో రిటర్న్స్ ఎక్కువగా ఉండడం, కందిలో రిటర్న్స్ తక్కువగా ఉండడం ప్రధాన కారణం. సూపర్ ఫైన్ వెరైటీకి సంబంధించి ఆయా మిల్లులలో వారి మిల్లింగ్ కెపాసిటీ 25 టన్నులుంటే మిల్లులో వారు రిటైన్ చేసుకొనే కెపాసిటీ సుమారుగా అయిదు వేల మెట్రిక్ టన్నులు ఉంటుంది. ఆ స్థాయి వరకు వారు నిల్వ చేసుకోవచ్చు. గతంలో ఆ స్టాకు 10 శాతం వరకు నిల్వ చేసుకోవచ్చని ఉండగా, గత వారమే ప్రభుత్వం జీవో విడుదల చేసి ఆ స్థాయిని పది శాతం నుంచి అయిదు శాతానికి తగ్గించడం జరిగింది. మ్యాగ్జిమం లిమిట్‌గా 1800 మెట్రిక్ టన్నులకు తగ్గించడం జరిగింది.
మ.1.00

అక్రమ స్టాకులు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని బయటకు తేవడానికి టోల్ ఫ్రీ నెంబర్లను వాడుతున్నాం. టోల్‌ఫ్రీ నెంబర్ల ద్వారా సమాచారం తీసుకొని వాళ్లపైన రైడ్‌లు చేసే కార్యక్రమం చేస్తున్నాం. కందిపప్పు ధర ఈనాడే కాదు, గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా.....

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు : గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మద్దతు ధర రు.750, రు.800 ఉన్నప్పుడు కూడా కందిపప్పు ధర రు.35/-కి పెరిగింది. అంటే ఈనాడే కాదు గత ఏడు, ఎనిమిది సంవత్సరాల క్రితమే కందిపప్పు ధర ....1997లో రు.19.97 పైసలు ఉన్న కందిపప్పు ధర రు.35.83 పైసలకు పెరిగింది. దీనికి కారణం ఏమిటి? గతంలో ఈ పరిస్థితి ఉన్నప్పుడు గత ప్రభుత్వాలు కూడా 9, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి వాళ్లు ఉత్పత్తిని పెంచే కార్యక్రమాలు చేయని కారణంగానే ఈనాడు ఈ పరిస్థితి వచ్చింది. అంటే 79 శాతం పెరిగింది. 2008లో బహిరంగ మార్కెట్‌లో రు.75 నుంచి రు.80 దాకా ఈరేటు పెరిగింది. ముఖ్యంగా సూపర్ మార్కెట్లలో ఇంకా అధికంగా ధరలున్నాయి. అవసరమైతే అటువంటి వాటిని గుర్తించి వాటి పైన కేసులు పెట్టి అక్కడ కూడా ధరలు తగ్గించే కార్యక్రమం చేయటం జరుగుతుంది.

ఉల్లిగడ్డకు సంబంధించి నిన్న మాట్లాడిన సభ్యులు ఈనాడే కూరగాయల ధరలు పెరిగాయి, గతంలో ఎప్పుడూ పెరగలేదనే పద్ధతిలో మాట్లాడారు. రు.4.60 పైసలు ఉన్న ఉల్లిగడ్డ ధర అక్టోబర్, 1998లో రు.22.88 పైసలకు పోయింది. గతంలో ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉల్లిగడ్డ ధర కారణంగానే కొలాప్స్ అయ్యే పరిస్థితికి వచ్చింది.

మిస్టర్ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ టి.హరీష్‌రావు : ఇప్పుడు ఏమి చేద్దామో చెప్పండి. గత ప్రభుత్వం సంగతి ఇప్పుడు ఎందుకు? సార్, టైము వేస్టు చేస్తున్నారు. ఏమి చేయాలో కన్‌స్ట్రక్టివ్‌గా చెప్పమనండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు ః కంపారిజన్ అవసరం. ఈనాడే ధరలు ఎందుకు పెరిగాయి అన్నారు కాబట్టి comparison అవసరం. ధర ఎందుకు పెరిగిందనేది కూడా తెలియచేయవలసిన అవసరం ఉంది. పామోలిన్ ఆయిల్ 2003 వ సంవత్సరంలో రు.44.83 పైసలు ఉంది. గ్రౌండ్‌నట్ ఆయిల్ కేజీ ధర 2003లో రు.63.70 పైసలు ఉంటే ఈనాడు రు.50కి తగ్గించే కార్యక్రమం జరిగింది. పెట్రోల్ ధర, డీజిల్ ధర 18 సార్లు పెంచామని సభ్యులు చెప్పడం జరిగింది. గతంలో 1994 నుంచి 2004 సంవత్సరాల మధ్య కాలంలో గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు 46 సార్లు పెంచారు. 81 శాతం పెంచడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ, కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు ః ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం 32 శాతం మాత్రమే ధరలు పెరిగాయి. నిన్న మాట్లాడిన సభ్యులు వ్యాట్‌లో నాలుగు శాతం గురించి చాలా ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాట్ ద్వారా కందిపప్పు పైన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయం 2 లక్షల టన్నుల ప్రొడక్షన్ అనుకుంటే దాని పైన వచ్చే ఆదాయం కేవలం రు.15 కోట్ల నుంచి రు.20కోట్లు మాత్రమే. కందిపప్పు పైన గత సంవత్సర కాలం నుంచి సుమారుగా రు.400 కోట్లు కేవలం కందిపప్పు పైన సబ్సిడీ ఇచ్చే కార్యక్రమం జరిగింది. దేశంలో 23, 24 రాష్ట్రాలు ఉండగా ఏ రాష్ట్రంలో కూడా కందిపప్పును పిడిఎస్ ద్వారా సప్లై చేసే కార్యక్రమం చేయలేదు. అందుకనే ఈనాడు ఒకవైపున రైతాంగానికి సరియైన ధర చెల్లిస్తూ వాళ్లకు గిట్టుబాటు ధర వచ్చేట్లు చూస్తూ ఇంకొక వైపున పేదవాళ్లకు 2 కోట్ల రేషన్ కార్డుల ద్వారా సంవత్సరానికి సుమారుగా రు.4 వేల కోట్లు సబ్సిడీ ఇస్తున్నాం. బియ్యం గానీ పప్పులు గానీ, నూనెలు గానీ ఈ భారతదేశంలో ఏ ఇతర రాష్ట్రం గానీ ఇంత భారీయెత్తున సబ్సిడీ ఇచ్చిన రాష్ట్రం మరొక రాష్ట్రం ఉందేమో చెప్పండి. ఈ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం కాబట్టి ఈనాడు ఇంత పెద్దయెత్తున ఈ కార్యక్రమాలు చేస్తున్నది. కాబట్టి ఇందులో ఎస్సీలు, బీసీలు పేద వాళ్లందరి గురించి ఇంత పెద్దయెత్తున సబ్సిడీలు ఇచ్చే కార్యమ్రాలు చేస్తున్నది.

అధ్యక్షా, సభ్యులు మాట్లాడుతూ ఇది సమర్థ ప్రభుత్వమా? లేక అసమర్థ ప్రభుత్వమా? అని అడిగారు. గత 5 సంవత్సరాల కాలం నుంచి రైతాంగానికి అన్ని రకాల మేలు చేసే కార్యక్రమం చేస్తూ ఒకవైపున ఉచిత విద్యుత్ ఇస్తూ, ఒకవైపున ప్రాజెక్టులు కట్టించే కార్యక్రమం చేస్తూ, సబ్సిడీలు ఇస్తూ గతంలో ఎప్పుడూ లేని విధంగా మద్దతు ధరలు ఇస్తూ ఒకవైపున రైతాంగానికి మేలు చేస్తూ దానియొక్క ఇబ్బంది, బాధ పేదవారి మీద పడకూడదని రేషన్ షాపుల ద్వారా అధికంగా ఇవన్నీ ఇవ్వడానికి సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా రేషన్ షాపుల ద్వారా అన్నీ రకాల నిత్యావసర వస్తువులను ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ ః కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు ః అధ్యక్షా, ఈ ప్రభుత్వం పైన ఎవరు ఎన్ని మాట్లాడినా ధరలు పెరగడమనేది Global Phenomenon భారతదేశ స్థాయిలో, ప్రపంచ స్థాయిలో ఎకానమీ కారణంగా ఇన్‌ఫ్లేషన్ మొత్తం ప్రపంచ వ్యాప్తంగా ఉంది. మన రాష్ట్రానికి సంబంధించి ఈనాటికి కూడా ఇతర రకాల బియ్యం ధర రు.16/- ఉంది. కందిపప్పు ధర పెరిగినందుకే ఈనాడు రేషన్ షాపుల ద్వారా రు.45/-లకి ఒక కేజీ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం. వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే కార్యక్రమం చేస్తున్నాం. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి

రాకుండా ఉండాలని ఈనాడు పెద్దయెత్తున ప్రాజెక్టులు కట్టించి, ప్రాజెక్టులు పూర్తయితే, పొలానికి నీళ్లు వస్తే పంట ధాన్యాలు, కూరగాయలు ఇవన్నీ ధరలు పెరిగే పరిస్థితి రాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ, కన్‌క్లూడ్ చేయండి. మళ్లీ క్లారిఫికేషన్లు ఉంటాయి. Please conclude.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, కిషన్‌రెడ్డి గారు అడిగిన దానికి, జయప్రకాష్ నారాయణ్ గారు అడిగిన దానికి, ఈ ధరలు తగ్గించడానికి విజిలెన్స్ దాడులు ముమ్మరం చేసే కార్యక్రమం చేస్తాము. ధరలు తగ్గించే ప్రయత్నం చేస్తాం. వాళ్లు అడిగిన విధంగా విజిలెన్స్ రైడ్‌లు చేస్తూ మనకు చట్టాలు ఏవైతే ఉన్నాయో, ఎస్సెన్షియల్ కమాడిటీస్ యాక్టు ఏదైతే ఉందో, మనకున్న చట్టాలను ఉపయోగించుకొని వాటిని ఎవరూ అతిక్రమించకుండా చేసి ఈ ధరలను నియంత్రించే కార్యక్రమం చేస్తాము.

మిస్టర్ స్పీకర్ : శోభానాగిరెడ్డి గారూ షార్ట్ నోట్ క్వశ్చన్లు మాత్రమే అడగండి. లాంగ్ క్వశ్చన్లు అడగకండి. కేవలం రెండు, మూడు క్వశ్చన్లు మాత్రమే అడగండి.
మ.1.10

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ): అధ్యక్షా, మంత్రి గారు ధరలు పెరగడానికి కారణం చెప్పారు. ధరలు తగ్గిస్తామనే దానికి ఏ విధంగా తగ్గిస్తారనేటువంటి సమాధానం మాత్రం చెప్పలేదు. ముఖ్యంగా ధరలు పెరగడానికి మూడు కారణాలు చెప్పారు. డిమాండుకు తగినటువంటి ఉత్పత్తి లేదని, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగింది కాబట్టి డిమాండు పెరిగిందని, అదేవిధంగా పెట్టుబడి పెరిగింది కాబట్టి అని, ఈ కారణాలన్నీ చెబుతున్నారు. దీనితోబాటు ఈ రోజు ధరల పెరుగుదల అనేది కొనుగోలు శక్తి పెరిగి కాదు, ప్రజల్లో కొనుగోలు శక్తి క్షీణించిపోతూ వుంది. పెరిగినటువంటి నిత్యావసర వస్తువుల ధరలు చూస్తే, చాలా మంది పేద ప్రజలు భరించలేనటువంటి పరిస్థితి వుంది. ఇది ఒక్క సివిల్ సప్లైస్ వాళ్లే కాదు. అగ్రికల్చర్ వాళ్లు, సివిల్ సప్లైస్ వాళ్లు కలిసి ప్లాన్ చేసుకోవాల్సినటువంటి అవసరముంది. ఈ రోజు మంత్రి గారు చెప్పారు మన రాష్ట్రంలో కంది పంట గత సంవత్సరం 4 లక్షల 42 వేల హెక్టార్లు వుంటే, ఈ సంవత్సరం 1.39 వుందని చెప్పారు. అదేవిధంగా మిర్చి కూడా చూస్తే, గత సంవత్సరం70 వేలు వుంటే ఈ రోజు 40 వేలకు వుంది. వేరుశెనగ కూడా 15 లక్షల హెక్టార్లలో గత సంవత్సరం వుంటే, దాంట్లో 35 శాతం మాత్రమే ఈ సంవత్సరం సాగులోకి రావడం జరిగింది. అదేవిధంగా పొద్దుతిరుగుడు కూడా 1.16 వుంటే, దాంట్లో 20 శాతం కూడా లేదు. ఈ విధంగా ప్రభుత్వానికి ఖచ్చితంగా ఒక ప్లాన్ వుండాల్సిన అవసరముంది. మనకు వచ్చేటువంటి పంట ఎంత వస్తోంది? దాని డిమాండుకు తగినటువంటి పంట వస్తూ వుందా, లేదా? అనేటువంటి ఆలోచన ప్రభుత్వం చేసిందా, లేదా అని మీ ద్వారా నేను అడుగుతున్నాను...

మిస్టర్ స్పీకర్ : రాజేందర్ గారూ..

శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి : దానికి ఇద్దరూ కలిసి ప్లాన్ చేసుకోవాల్సిన అవసరముంది.

(ఈ సందర్భంలో ప్రజారాజ్యం పార్టీ గౌరవ సభ్యురాలు శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి గారికి తన ప్రసంగాన్ని కొనసాగించేందుకు అవకాశమివ్వాలని శ్రీ ఈటెల రాజేందర్, శ్రీ జి. మల్లేష్ మరియు శ్రీ జి. కిషన్‌రెడ్డి గార్లు గౌరవ సభాపతి గారికి విజ్ఞప్తి చేసారు)

మిస్టర్ స్పీకర్ : లేదూ.. There is an important Statement on drought situation. Rajender garu.. Shobha Nagi Reddy garu..

(ఈ సందర్భంలో తిరిగి శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి గారికి తమ ప్రసంగాన్ని కొనసాగించేందుకు అవకాశం ఇవ్వడం జరిగింది.)

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వానికి ముందు చూపు వుండవలసిన అవసరముంది. పంట దిగుబడి తగ్గుతున్నప్పుడు, డిమాండు ఉంటుందన్నప్పుడు, దానికి తగినటువంటి ప్లాన్ వేసుకోవాల్సినటువంటి అవసరం ప్రభుత్వానికి వుంది. దానితోబాటు మేము బడ్జెట్‌లో మాట్లాడినప్పుడు కూడా చెప్పడం జరిగింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం నిధిని కేటాయించాలని చెప్పడం జరిగింది. దానికి తగినటువంటి సమాధానం రోశయ్య గారు చెప్పలేదు. ఖచ్చితంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ చేయాల్సిన అవసరముంది అధ్యక్షా. మంత్రి గారు రేషన్ షాపుల్లో కందిపప్పు రు. 45 కు ఇస్తామని చెబుతున్నారు. కానీ, అది రు. 60 కు రేపటి నుంచి ఇస్తామని చెపుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయండమ్మా..

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి : అదేవిధంగా ఈ రోజు కందిపప్పు మీద కూడా 4 శాతం వ్యాట్ వుంది. దానివల్ల ప్రభుత్వానికి కేవలం రు. 20, 30 కోట్లు మాత్రమే వస్తుందని చెప్పినప్పుడు ఆ వ్యాట్‌ను తీసివేస్తే పేదప్రజలకు ఉపయోగపడుతుంది కాబట్టి కందిపప్పు మీద ఉన్నటువంటి వ్యాట్‌ను కూడా తీసివేయాలని మేము ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. ముఖ్యంగా ఈ నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి ప్రధాన కారణం – పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడం వల్లనే దాని ప్రభావం అన్నింటి మీద పడుతున్నది కాబట్టి, మరి ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో దాదాపుగా 33 శాతం వ్యాట్ దాని మీద ఉంది కాబట్టి దాన్ని తగ్గించాలని చెప్పి......

మిస్టర్ స్పీకర్ : రాజేందర్ గారూ...

శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి : మైకివ్వండి అధ్యక్షా..

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మళ్లా డిస్కషన్‌కి వెళితే కష్టమమ్మా! We have already finished the discussion. Only clarifications.

(ఈ సందర్భంలో తె.రా.స. గౌరవ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారు "సార్, ఇది ప్రజలకు సంబంధించిన సమస్య – అవకాశమివ్వండి" అని గౌరవ సభాపతికి విజ్ఞప్తి చేసారు.)

అవును.. ఆల్‌రెడీ డిస్కషన్ అయిపోయింది. మళ్లా క్లారిఫికేషన్ 15 మినిట్స్ అంటే ఎలా జరుగుతుంది? సరే, లాస్ట్ క్లారిఫికేషన్.

శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి : అధ్యక్షా, పెట్రోలు, డీజిల్ ధరల మీద వ్యాట్ తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ముఖ్యంగా మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం ప్రత్యేకంగా నిధిని కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ : రాజేందర్ గారూ...

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్): అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలోనే ఒక సత్యాన్ని అంగీకరించారు. ధరలు మాత్రం పెరిగిన మాట వాస్తవమే. కానీ వారు చెప్పిన సమాధానంలోనే అసంబద్ధమైనటువంటి ప్రశ్న లేవనెత్తారు. ఒకవైపు వారేమంటున్నారంటే విపరీతమైన పెట్టుబడులు పెరిగాయి కాబట్టి ధరలు పెరిగాయి అన్నారు. కానీ విపరీతమైన పెట్టుబడులు పెరిగిన మాట వాస్తవమే కానీ, ధరలు మాత్రం లేవనే విషయం అంగీకరించాలి. ఎందుకంటే ఇక్కడ అందరికీ తెలుసు. మన దగ్గర దొడ్డు ఒడ్లు రు.930/-రేటుంటే, రు.830/-కి అమ్ముకున్న మాట వాస్తవమా, కాదా? రెండవది సన్నబియ్యంకి సంబంధించి ఇవాళ వచ్చింది కాదు. గౌరవ మంత్రి గారు ఒక మాట చెప్పారు. ఇంటెన్సివ్ వ్యవసాయం చేశాను నేను అని అన్నారు. నేనడుగుతున్నాను.. నలభై ఏళ్ల క్రితం కూడా పొట్టి ఒడ్లకు, దొడ్డు ఒడ్లకు, కిచిడీ ఒడ్లకు తేడా ఉండేవి. రు.200/-, రు.300/- తేడా ఉండేవి. ఇవాల్టికి కూడా రు.930/- దొడ్డు ఒడ్లు ఉంటే రు.1150/- వరకు పడుతున్నాయి. కానీ వీరు చెబుతున్నట్లుగా ఇప్పటి బియ్యం ధర పలుకుతున్నట్లుగా రైతాంగానికి గిట్టుబాటు ధర రానటువంటి మాట వాస్తవం. ఇవాల్టికి కూడా రైతాంగం దగ్గర సన్న ఒడ్లు బోల్డంత స్టాక్సు ఉన్న మాట వాస్తవం. అయితే ఒకటే ఒకటి అధ్యక్షా.. ఇవాళ నిజంగా సన్న ఒడ్లు స్టాకు లేక కాదు కాబట్టి, మీరు గనుక నిజంగా దాడులు చేయించి బయటకు తీయిస్తే తప్పకుండా ఈ ధరలు తగ్గేందుకు ఆస్కారం ఉంది.

రెండవది ఇవాళ మీరు బియ్యం కేంద్రాలు పెడతామని చెబుతున్నారు. ఎక్కడ కూడా అది అమలు జరగడం లేదు. వాటిని మండలం, మండలానికి పెడతామని చెబుతున్నారు. కనీసం అవన్నా పెట్టి రు.20, రు.22 లకు బియ్యం ఇచ్చే కార్యక్రమాలు చేయాలనేది ఒక సూచన. రెండవది, ఇంకొక మాట మంత్రి గారు ఏ చెబుతున్నారంటే ఉపాధి హామీ పనులు పెరిగిన తరువాత డబ్బులు బాగా జనం దగ్గర జమయ్యాయి కాబట్టి, బాగా తింటున్నారు కాబట్టి పెరుగుతున్నాయనేది. ఇదేమైనా శాస్త్రీయమైన ఆర్గ్యుమెంటా? పైసలు ఎక్కువున్నా, తక్కువున్నా తినేది అదే అనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. కాకపోతే స్కేర్సిటీ ఉందని చెప్పండి. దానిని ఎట్లా నియంత్రిస్తారో చెప్పండి. అంతేగాని, అసంబద్ధమైన సమాధానం చెప్పడం భావ్యంకాదు. మూడవది, దీనివల్లనే సన్నబియ్యం తినేవారి సంఖ్య పెరిగింది అంటున్నారు, ఇది అవాస్తవం. నేను సూటిగా మంత్రిగారిని ఒకటే అడుగుతున్నాను. ఇవ్వాళ వంద శాతం నుండి రెండు వందల శాతం వరకు ధరలు పెరిగిన మాట వాస్తవం. ఈ వంద నుండి రెండు వందల శాతం జీతభత్యాలు పెరిగే ఆస్కారం లేదు. వాళ్లు ఈరోజు ఒకేసారి నియంత్రించుకోవడం కష్టమవుతుంది కాబట్టి, స్ట్రెయిట్‌గా ఒక రూ.500 కోట్ల నిధిని ఏర్పాటుచేసి, ఈ ధరలను నియంత్రించే కార్యక్రమం చేయాలనేది ఒకటవ డిమాండ్.

రెండవది, సోషల్ వెల్ఫేర్ మరియు అన్ని రకాల హాస్టల్స్, విశ్వవిద్యాలయాల నుంచి మొదలుపెట్టి సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ వరకు కూడా ఈ వంద శాతం ధరలు పెరగడం వల్ల టెండర్లు పిలిస్తే ఎవ్వరూ రాని పరిస్థితి ఉంది

కాబట్టి, దయచేసి మనం ప్రభుత్వ పరంగా బియ్యం ఏదైతే ఇస్తున్నామో, దానితోబాటుగా మిగతా పప్పులు, ఉప్పులు కూడా ప్రభుత్వమే సివిల్ సప్లైస్ ద్వారా సరఫరా చేయాలనేది రెండవ డిమాండ్. మూడవ డిమాండ్ ఏమంటే, ఇవ్వాళ రేషన్ కార్డు మీద అర కేజి కందిపప్పు ఇస్తున్నాం. దానిని కనీసం రెండు కిలోలకన్నా పెంచేటువంటి ఏర్పాట్లు చేయాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా, చివరిగా మేమేమైనా ఆర్గ్యుమెంట్ పెడితేనేమో వ్యాట్ తగ్గించడానికి వీల్లేదు, డీజిల్‌పై ఉన్నటువంటి ట్యాక్స్ తగ్గించడానికి వీల్లేదని చెబుతున్నారు. మరి ఏ మెకానిజాన్ని ఏర్పాటుచేసి, ఎందుకంటే ఇది చాలా సీరియస్ ఇష్యూ కాబట్టి, ఇంత సీరియస్‌గా ఉన్న సందర్భంలో.. రెండవది ఏమంటే అధ్యక్షా.. కరువు కూడా తరుముకొస్తుంది. ఇవ్వాళ ఎక్కడ కూడా రెసిషన్ వచ్చి డబ్బులు లేవు. అందుకనే కనీసం ఈ ఆహారధాన్యాలనైనా ప్రొవైడ్ చేయాల్సిన ధర్మం ప్రభుత్వానికి ఉంటుంది కాబట్టి, తక్షణమే దీని మీద ఒక ప్రణాళికాబద్ధమైనటువంటి ఆచరణాత్మకమైన ప్రోగ్రాం ప్రకటించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీ జి. మల్లేష్ గారు.

శ్రీ జి.మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలోనే కొంత అంగీకరించినారు. ధరలు పెరిగిన మాట వాస్తవమని. గౌరవ సభ్యులందరికీ కూడా తెలుసు.. మంత్రిగారికి ఇంట్లో అడిగితే ఇంకా ఎక్కువ విషయం తెలుస్తుంది. ఎందుకంటే, ఈ ధరల సమస్య అనేటువంటిది యావత్ రాష్ట్ర ప్రజలంతా ఎదుర్కొంటున్న సమస్య. ధరలు పెరిగిన విషయం ముమ్మాటికి నిజం అధ్యక్షా. దాంట్లో ఏమి వివాదాస్పదమైనటువంటిది లేదు. ఐతే, అది కొంత ప్రకృతి కారణమైనటువంటిది వాస్తవమే. అయితే, కొంత బ్లాక్ మార్కెటర్లు, స్మగ్లర్లు, దొంగ వర్తకులు చేస్తున్న అక్రమాల వల్ల కూడా, కృత్రిమ కొరత సృష్టించడం వల్ల కూడా ఈ ధరల పెరుగులకు కారణమవుతున్నది. మీకు ఉదాహరణకు చెబుతాను. విజయవాడలో, గుంటూరులో, రాజమండ్రిలో, మదనపల్లిలో ఈ సమస్యలపైన కొద్దిగా ఆందోళన జరిగిన తరువాత స్వయంగా ముఖ్యమంత్రిగారు ఆదేశాలు జారీచేస్తే, రైడ్ చేస్తే చాలా విషయాలు బయటకొచ్చాయి, కొంతమంది మీద యాక్షన్ జరిగిన మాట ముమ్మాటికీ వాస్తవం. అయితే పెద్ద తిమింగళాలున్నాయి. మనం గతంలో చూస్తే, వర్షాలు బాగా పడ్డాయి, మన రాష్ట్ర ప్రజల అవసరాలకు సరిపడేటువంటి ధాన్యం ఉత్పత్తి అయ్యింది. కాని, మన ఉత్పత్తి అంతా బ్లాక్ మార్కెటర్లు దాచిపెట్టడం వల్ల కొంత పోతే, ఇతర ఎగుమతులను ప్రోత్సహించడానికి కొంతపోతే, కృత్రిమ కొరతకు కొంతపోతే, దీనివల్ల చాలా ఇబ్బందైపోయింది. ఈ రేట్ల పెరుగుదల వల్ల ఆఖరుకు హాస్టళ్లల్లో, ముఖ్యమంత్రిగారు కూడా ఈ సమస్యపై సీరియస్‌గా స్పందించాల్సిన అవసరముంది. ఇవ్వాళ్ల హాస్టళ్లల్లో నీళ్లు పాత రేట్లతో ఇస్తే, పసుపు నీళ్లు పోస్తున్నారు, రేట్లు పెరిగిపోయినాయి ఎక్కడా వస్తువులు దొరకడం లేదు. ఇటువంటి పరిస్థితులున్నాయి. ధరల పెరుగుదల దానికొక కారణం. అందువల్ల ఈ ధరల మీద రూ.500 కోట్లు ప్రభుత్వం ఏదైనా చేసి కేటాయించాల్సిన అవసరమున్నది, దీనిని పరిష్కారం చేయవలసిన అవసరమున్నది.

MR.SPEAKER : That is enough.. Kishan Reddy garu..

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చెప్పినదాంట్లో, ధరల పెరుగుదలకి రెండు కారణాలు చూపించారు. ఒకటి మన్మోహన్ సింగ్‌గారు, రెండు రఘువీరా రెడ్డిగారు. ఎందుకంటే అధ్యక్షా.. ఒకటి కేంద్రప్రభుత్వం మాకు చక్కెర కోటా తగ్గించింది, అదేవిధంగా, పామోలిన్ ఆయిల్ తగ్గించింది, కిరోసిన్

తగ్గించింది, వంటగ్యాస్ తగ్గించిందని మంత్రిగారు నోట్ లో చెప్పారు. అంటే, వారు తగ్గించారు కాబట్టే, రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం నుండి రావాల్సిన కోటా రాలేదు కాబట్టే ధరల పెరుగుదల జరిగిందని నోట్ లో చెప్పారు. రెండవది ఏం చెప్పారంటే.. వ్యవసాయ శాఖామంత్రి రఘువీరా రెడ్డిగారు కారణమని చెప్పారు.
మ. 1.20

ఎందుకంటే ఈరోజు వేరు శెనగ ఉత్పత్తి 60 శాతం పడిపోయింది. దానికి నేను కాదు రఘువీరా రెడ్డి కారణమని చెప్పేశారు. చక్కెర కూడా.. నేను కాదు కారణం రఘువీరా రెడ్డి గారు కారణం, అది కూడా ఉత్పత్తి తగ్గిపోయింది. వంట నూనెలు ఎందుకు పెరిగాయంటే, ఉత్పత్తి తగ్గిపోయింది నేను కాదు కారణం రఘువీరా రెడ్డిగారు. కూరగాయల ధరలు ఎందుకు పెరిగాయంటే, నేను కాదు కారణం రఘువీరా రెడ్డిగారు. ఈ రకంగా కంది విత్తనాలు కూడా అధ్యక్షా. కందిపప్పు కూడా ఉత్పత్తి తగ్గింది, అది నాకు సంబంధం లేదు అది రఘువీరా రెడ్డిగారికి సంబంధం అంటున్నారు. మరి సివిల్ సప్లైస్ మినిస్టర్ ఏం చేస్తున్నారు? అసలు వీళ్లలో వీళ్లకు కో-ఆర్డినేషన్ లేదా? ఈ రాష్ట్రంలో ఎంత ఉత్పత్తులు అవసరముంటుంది? ఎంత ఉత్పత్తి చేయాలి? " చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్లు " ఇప్పుడు కంది విత్తనాలు సబ్సిడీ మీద మేం సరఫరా చేస్తున్నామని చెబుతున్నది ఈ ప్రభుత్వం. అదేవిధంగా, ఈరోజు వ్యవసాయ శాఖ మంత్రికి సంబంధించిన అనేక విషయాలలో కూడా ఈరోజు సమయం లేని కారణంగా.. ఒక దిక్కు ప్రభుత్వం చెబుతున్నది. "మాది రైతు ప్రభుత్వం, వ్యవసాయ రంగానికి అత్యధికమైన ప్రాధాతనిస్తున్నటువంటి ప్రభుత్వము" అని చెబుతున్నటువంటి మీరు.. ఈ రోజున ఇంత పెద్దఎత్తున అధిక ధరలు పెరగడానికి, వ్యవసాయ ఉత్పత్తులు తగ్గుతున్నాయంటే, మీ రైతు రాజ్యం ఎక్కడికిపోయింది? మీరు వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రోత్సాహం ఎక్కడికి పోయిందని అడుగుతున్నాను? అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే చక్కెర కూడా మన రాష్ట్రానికి కేటాయించిన కోటాలో చాలా తగ్గించిందని చెప్పారు. మరి కిలో చెక్కెర కూడా ఒక తెల్ల కార్డు మీద ఇవ్వలేనట్లయితే, ఏ రకంగా ఈ కొరతను తీర్చుతారు?

మిస్టర్ స్పీకర్: రసూల్ ఖాన్ గారు..

శ్రీ జి.కిషన్ రెడ్డి: రెండు మూడు విషయాలు అధ్యక్షా. ఒకటి, ఇప్పటికైనా పెట్రోల్ మీద మీరు వేసిన ట్యాక్స్ తగ్గించుకుంటారా? రెండవది, కందిపప్పు మీద ఏదైతే వ్యాట్ వేస్తున్నారో, తాత్కాలికంగా కందిపప్పు మీద వ్యాట్‌ను తగ్గించుకుంటారా? మార్కెట్‌కు సంబంధించిన ఇంటర్వెన్షన్ చేయడం కోసమేమైనా మీరు నిధిని కేటాయింపు చేసి తగ్గించుకుంటారా? అనే వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రసూల్ ఖాన్ గారు.

SRI MOHD.VIRASAT RASOOL KHAN: The Minister for Civil Supplies is a new person. The other day, he has given a Statement:

جناب محمد وراثت رسول خاں: محترم اسپیکر صاحب! سیول سپلائز منسٹر صاحب نے حال ہی میں یہ بیان دیا:- ''اگر باریک چاول کھائیں گے تو شوگر ہو جائے گا موٹا چاول کھاؤ''۔

This is the Statement he has already given. Today, because the Hon'ble Chief Minister is here, he has come fully prepared. But that Statement has nothing to do with the

curbing of the prices. Prices have gone up sky high. Leave alone the lower class people, even the middle class people and the higher class people are also not able to purchase the essential commodities. Sugar which was available at Rs.14/- has gone up to Rs.35/- and the dal which was available at Rs.23/- has touched Rs.98/-. He says that last year, production was not there. Now, what happened this year? What action they are going to take? Why they are giving free supply of power? I do not understand. There are rythu bazars where middlemen or agents are taking commission. Farmers are bringing vegetables, and other things. Middlemen are selling the vegetables at exorbitant prices. I want to know from the Hon'ble Minister as to what drastic action he is going to take against them.

(INTERRUPTIONS FROM SRI D.NAGENDER)

If you speak like that, I will lose my concentration. Let me speak.

جناب محمد وراثت رسول خاں: اسپیکر صاحب! یہ سوال صرف غریبوں کا نہیں ہے، lower class, middle class, یہاں تک کہ high class لوگ بھی اس میں suffer ہو رہے ہیں۔ لوگوں کی تکلیفیں اور مشکلات کافی بڑھ گئی ہیں۔ آپ لوگوں نے رائس ملوں والوں کو چاول export کرنے کی اجازت دے دی ہے۔ (جناب دانم ناگیندر سے مخاطب ہوتے ہوئے): ناگیندر صاحب! ذرا ٹھہرئے۔

جناب اسپیکر: (جناب محمد وراثت رسول خاں سے مخاطب ہوتے ہوئے): رسول خاں صاحب! ادھر اسپیکر کی طرف دیکھئے۔

SRI MOHD.VIRASAT RASOOL KHAN: Sir, please ask Nagender to stop running commentary. He wants to please the Hon'ble Minister. That is why is goes on giving commentary. Sir, the problem here is ...

جناب محمد وراثت رسول خاں: اسپیکر صاحب! حکومت نے رائس مل والوں کو چاول export کرنے کی اجازت دے دی ہے۔ آپ رائس مل والوں پر کوئی raids نہیں کر رہے ہیں۔ آپ کو جتنا چاول دینا ہے، وہ دے رہے ہیں، اور باقی چاول export کر رہے ہیں۔ آپ کو ان ساری چیزوں کے export کی اجازت جو دی گئی ہے، اس کو ban کر دینا چاہئے۔

SRI MOHD.VIRASAT RASOOL KHAN: Sir, no vegetables, rice, wheat, nothing should be exported.

جناب محمد وراثت رسول خاں: اسپیکر صاحب! آپ سیول سپلائز کے عہدیداروں کو دوکانوں پر raids کرنے کے لئے احکام جاری کرتے ہوئے drastic action لیجئے۔ ترکاریوں کی قیمتیں کم کرنے کے لئے احکامات جاری کیجئے۔ نئے منسٹر صاحب نے جو کچھ ان کے عہدیداروں نے لکھ کر دیا، اس کو انہوں نے جلدی جلدی پڑھ دیا۔ صاحب! صرف جلدی جلدی پڑھ دینے سے کچھ نہیں ہوتا، مہنگائی کو کم کرنے کے اقدامات کیجئے۔ اسپیکر صاحب! آپ مہنگائی کو کم کرنے کے لئے نئے منسٹر صاحب کو action میں آتے ہوئے مارکٹوں، ملوں اور گوداموں پر raids کرنے کے احکامات جاری کیجئے۔ اگر آپ مہنگائی کو کم نہیں کریں گے، تو ہم آپ کے دروازے کے پاس آکر بیٹھ جائیں گے۔ صاحب! جب تک آپ سخت اقدامات نہیں کریں گے، ضروری چیزوں کی قیمتیں کم نہیں ہوں گی۔ صاحب! منسٹر صاحب نے ایک اسٹیٹمنٹ دے دیا کہ ''اگر باریک چاول کھائے تو شوگر ہو جائے گا، لہذا موٹا چاول کھاؤ''۔ یہ کیا بات ہے صاحب؟ یہ کوئی طریقہ ہے؟ اسپیکر صاحب! میں نے آپ سے اتنا کہا، لیکن آپ کچھ بھی جواب نہیں دے رہے ہیں۔

جناب اسپیکر: رسول خاں صاحب! اسپیکر جواب نہیں دیا کرتے، منسٹر صاحب جواب دیں گے۔

ఉ.9.00/జిఆర్ఎన్/ఎంఎంజి

శ్రీ దానం నాగేందర్: (కం) ఇప్పుడు రంగారెడ్డిగారు మాట్లాడుతూ అదిలాబాదు జిల్లాలో వందలాదిమంది చనిపోతున్నారు. మొన్న 15 రోజుల క్రితమే జూడేకు నేను వెళ్లడం జరిగింది. దాని తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారిని కూడా తీసుకొని వెళ్లడం జరిగింది. ఏజన్సీ ఏరియాలో మేము విజిట్ చేయడం జరిగింది. అక్కడి ప్రజలు వాటర్ ప్లాంట్ విషయం చెప్పారు. ఏజన్సీ ఏరియాలో వాటర్ ప్లాంట్ పెట్టినట్లయితే మంచినీరు వస్తుందని ఒక ఆలోచనతో ఈ ప్రభుత్వం ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుంది. కొన్ని ప్రాంతాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద మేము మొదలు పెట్టడం జరిగింది. మొన్న నేను పర్యటించిన సందర్భంలో కనీసం 8 ప్లాంట్లు ప్రారంభించడం జరిగింది. అలాంటి మంచినీరు త్రాగినప్పుడు ఇలాంటి రోగాలకు గురికాకుండా వుంటారు. ఆంత్రాక్స్ విషయంలో వారు చెప్పడం జరిగింది. 104 ఫిక్స్‌డే హెల్త్ సర్వీస్ విషయం వారు చెప్పడం జరిగింది. దానికి సంబంధించిన చర్యలు కూడా మేము తీసుకోవడం జరుగుతోంది. దానికి కావలసినటువంటి సదుపాయాలు 104 సర్వీస్‌లో కూడా ప్రవేశపట్టడం జరిగిందని నేను ఈసందర్భంగా తెలియచేస్తున్నాను. అదే విధంగా రాజేందర్‌గారు ఫ్లోర్ లీడర్సు విషయం చెప్పారు. ఫ్లోర్ లీడర్సు విషయంలో మీరు నిర్ణయం తీసుకోండి. ఎన్ఆర్ఎస్ఎం, డిఎఫ్ఐడి, వారు చెప్పారు, అన్ని రాష్ట్రంలోనే ఖర్చు పెట్టడం జరుగుతుంది. దానిని డైవర్టు చేయడంలేదు. మనకు వచ్చినటువంటి నిధులు ఆరోగ్యశ్రీ విషయంలో రాష్ట్రప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలు ఎవరికి తెలియం ది కాదు. రాజకీయంగా మనం ఎన్ని అయినా మాట్లాడవచ్చు కాని ప్రాక్టికల్‌గా ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి భారతదేశ చరిత్రలో ఏ ప్రభుత్వం తీసుకోని విధంగా ఈ ప్రభుత్వం తీసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. మల్లేషం గారు సర్వేలెన్సు అప్రవత్తం గురించి అడిగారు మేము దానిని దృష్టిలో ఉంచుకొని ప్రతి నెల మీటింగ్ డిపార్టుమెంటు వారిగా పెట్టడం జరుగుతుందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. సోదరిమణి రాథోడ్‌గారు హిందీలో అడగడం జరిగింది. వారు హిందీలో అడిగారు కాబట్టి హిందీలో చెప్పడం నా బాధ్యత .

جناب دانم ناگیندر: اسپیکر صاحب! چونکہ شریمتی سمن راٹھوڑ نے ہندی زبان میں سوال کیا، اس لئے ہندی میں ان کو جواب دینا میری ذمہ داری ہے۔ بہن جی! میں اسمبلی کے ذریعہ سے یہ کہنا چاہوں گا کہ آپ نے میرے ساتھ دو چار میٹنگوں میں بھی شرکت کی۔ میں آپ کے دھیان میں یہ بات لانا چاہوں گا کہ جب سے ہمارے ہردلعزیز چیف منسٹر، ڈاکٹر وائی ایس راج شیکھر ریڈی صاحب نے حکومت کی ذمہ داری سنبھالی ہے، آندھرا پردیش کے عوام کو اچھی صحت دینے کیلئے ہماری ریاست آندھرا پردیش سارے ہندوستان کے لئے ایک ماڈل، مثال اور نمونہ بن کر سامنے آئی ہے۔ خاصکر یہاں جن جن لوگوں نے اس سلسلہ میں سوال اٹھایا ہے، بہن جی، میں ان سے گذارش کرنا چاہتا ہوں، جونکہ ان کو ہندی نہیں آتی، اور آپ کے لیڈر کو بھی ہندی نہیں آتی لیکن آپ تو کم سے کم سمجھ جائیں گی، میں آپ سے اس بات کی گذارش کرنا چاہوں گا کہ ہماری گورنمنٹ نے جب سے حکومت کی ذمہ داری سنبھالی ہے، اس نے آندھرا پردیش کے ایجنسی علاقوں میں رہنے والے قبائلی، شیڈولڈ کاسٹ، شڈیولڈ ٹرائب وغیرہ سبھی کو ایک ہی نظر سے، انسانیت کی رو سے دیکھا ہے۔ اسپیکر صاحب! ہماری حکومت بلالحاظ مذہب وملت سب عوام کی خدمت کے لئے وقف ہے۔ یہاں پر سیاسی فائدے حاصل کرنے کے لئے نہیں بلکہ عوامی مسائل کو حل کرنے کی رو سے بات پیش کریں تاکہ عوام کی پریشانیاں دور ہو سکیں۔

SRI MOHD.VIRASAT KHAN: Sir, I want some assurance from you please for the sake of 80 lakh people of the twin cities who are suffering like anything.

MR.SPEAKER: The Minister will answer. O.K. Speaker does not answer.

(పాలకపక్షం సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, పశ్చిమ బెంగాల్, కేరళ గురించి ఇక్కడ ఎందుకు? పశ్చిమ బెంగాల్, కేరళలో మీ వాళ్లు (కాంగ్రెస్ పార్టీ) ఉన్నారు అక్కడ అడుగుతారు, వాళ్లక్కడ చెప్పుకుంటారు. సరే, పశ్చిమబెంగాల్ కేరళ గురించి ఇక్కడ అక్కర్లేదు. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ప్రజలు బాగా వస్తువులు ఖరీదు చేస్తున్నారు, ఎక్కువ తింటున్నారు కాబట్టి, రేట్లు పెరిగాయి అన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యు బుష్‌గారు కూడా ఈ ప్రపంచంలో ధరలు పెరగడానికి, ఈ పరిస్థితి రావడానికి భారతదేశపు ప్రజలు ఎక్కువగా తింటున్నారు, పెట్రోలు వాడుకుంటున్నారు, తిండిబోతులు అన్నారు. మరి అందుకనే మీరు కూడా అట్లాగే అంటున్నట్లు అనిపిస్తున్నది.

(ఈ సందర్భంలో "ఆ విధంగా మంత్రిగారు అనలేదు" అని అధికార పక్ష సభ్యులు గుర్తు చేసారు)

సార్ చెప్పారు.. అన్నారు సార్.. మంత్రి గారు అన్నారు సార్...

మిస్టర్ స్పీకర్ః రంగారెడ్డిగారు కంక్లూడ్ చేయండి.

(అంతరాయం)

శ్రీ జూలకంటి రంగారెడ్డిః ఏంది సార్! మేము ఒక్కరం ఉన్నామని, ఇంత మంది వెంటబడితే మేం ఎట్లా బ్రతకాలి?

మిస్టర్ స్పీకర్ః మీరు బుష్ గురించి చెప్పారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ధాన్యం మనకు పుష్కలంగా పండుతుంది, మనకు సరిపోయే ధాన్యంకంటే ఇంకా అదనంగా మిగులు ధాన్యం మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్నది. ధాన్యం మనకు సరిపోయే విధంగా లేదనేది తప్పు. పప్పులు కూడా మనకు సరిపోయే విధంగా ఇక్కడ దిగుబడి అవుతున్నది. అయితే వాటిని సరైన పద్ధతిలో పంపిణీ జరిగే విషయంలో చాలా లోపాలున్నాయి. రెండవది, ఒక వాస్తవం గమనించాలి. పండించిన రైతుకి గిట్టుబాటు ధర రావడం లేదు, తరువాత వినియోగదారులకు భారం పడుతున్నది. వీళ్లకేమో మద్ధతుధర రావడం లేదు, వాళ్లమీదేమో భారం పడుతున్నది. మధ్యలో మధ్యదళారీలు పెద్దఎత్తున లక్షల కోట్ల రూపాయలు లాభాలు సంపాదించడం జరుగుతున్నది, దీనిని కంట్రోల్ చేయాలి. దీనిని కంట్రోల్ చేస్తే ప్రభుత్వానికే మంచి పేరు వస్తుంది. అందుకనే ప్రత్యేకంగా ప్రభుత్వం వైపు నుంచి, ఈ పప్పుల మీద ఉన్న వ్యాట్‌ను రద్దు చేసుకోవడానికి ఒక ఆలోచన చేయండి. ప్రతి దుకాణంలో కూడా రేట్ల పట్టికలు తప్పకుండా ఉండాలి. అవసరం అనుకుంటే కేజి, హాఫ్ కేజీ, ప్యాకేజ్ సిస్టం మీద, ప్యాక్‌చేసి వాటి మీద స్టికర్స్ అంటించి కూడా దుకాణాలలో అమ్మేటువంటి ఏర్పాట్లు కూడా చేయాలి. మీరు చౌకడిపోల ద్వారా 14 రకాల వస్తువులను అమ్మించే ఏర్పాట్లను చేయండి. చౌకడిపోలను కూడా అదనంగా పెంచడానికి ప్రయత్నం చేయండి. అదేవిధంగా, గ్రామ స్థాయినుంచి ఫుడ్ కమిటీ సమావేశాలు జరగాలి. ఫుడ్ కమిటీ సమావేశాలు జరగకపోవడం

వలన కూడా వ్యాపారస్థులు ఇష్టమొచ్చినట్లుగా అదనపు రేట్లకు అమ్ముకుంటున్నారు. దీని మీద భారంపడుతున్నది. ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టితోటి, ఈ ధరలను నియంత్రించడానికి కావలసిన చర్యలు తీసుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను.

మ. 1.30

శ్రీ ఎస్. సత్యనారాయణ(రామగుండం):- అధ్యక్షా, ఒక్కరు రిప్రజెంట్ చేస్తున్న పార్టీకి అవకాశమిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- అవన్నీ వద్దండి. మీరు క్వశ్చన్‌కు రండి.

శ్రీ ఎస్. సత్యనారాయణ:- మేం ఇండిపెండెంట్లం కనుక మాకు కూడా సభలో మాట్లాడటానికి అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీరు నాకు స్లిప్ పంపిస్తే తప్పకుండా మీకు అవకాశమిస్తాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ:-అధ్యక్షా, చరిత్రలోకి వెళితే మనం సైంటిఫిక్‌గా అగ్రికల్చర్ మరియు మార్కెటింగ్ చేస్తున్నాం. కాని ఏ రైతైనా ఏ రకమైన ధాన్యానికి లాభం వస్తుందో ఆ పంటను మాత్రమే పండిస్తాడు. అంతే కాకుండా ధాన్యాన్ని మార్కెట్ చేసేటప్పుడు కూడా ఏ ధాన్యానికి ఎక్కువ ధర వస్తుందో దాన్నే మార్కెటింగ్ చేస్తారు. మంత్రి గారు ఈ విషయంలో చాలా కరెక్టుగా సమాధానం చెప్పారు. మన రాష్ట్రంలోని ప్రజలు సన్న బియ్యం తింటున్నారు. సన్న బియ్యానికి డిమాండ్ పెరగడానికి గల కారణాలు కూడా చాలా ఖచ్చితంగా చెప్పారు. సన్న బియ్యం పండించాలంటే పంట కాలం చాలా ఎక్కువ తీసుకుంటుంది, దిగుబడి తక్కువ వస్తుంది, ఖర్చు కూడా చాలా ఎక్కువగా వుంటుంది కనుక సన్న బియ్యాన్ని పండించడానికి రైతులు ముందుకు రావడం లేదు. సన్న బియ్యాన్ని మనం ఎక్కువ పండించాలి, ఎందుకంటే సన్న బియ్యం మన రాష్ట్రంలో వాడకం ఎక్కువగా వున్నది. సన్న బియ్యాన్ని ఎక్కువగా పండించే రైతులకు ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరమున్నది. ఈరోజు సన్న బియ్యానికి గిట్టుబాటు ధర రూ.930/-లుగా నిర్ణయించారు. ఆ ధర కేవలం దొడ్డు వరి ధాన్యం పండించడానికే అనువుగా వున్నది. అందువల్ల సన్న బియ్యానికి కనీస గిట్టుబాటు ధర రూ.1200/-, 1300/- ఇస్తే తప్పకుండా రైతులకు ప్రోత్సాహం కల్గుతుంది. రూ.1200 గిట్టుబాటు ధరను ఇచ్చినప్పటికి కూడా సన్న బియ్యం రూ.2500/- లకే మనకు దొరుకుతున్నాయి. మిల్లర్స్ మిల్లింగ్ చార్జీలు వేసుకుని లాభాలు గడిస్తున్నా కూడా ఈరోజు మార్కెట్‌లో సన్న బియ్యం కేజీ ధర రూ.25 కంటే తక్కువ దొరికే పరిస్థితి లేదు.

మిస్టర్ స్పీకర్:- సత్యనారాయణ గారూ, తొందరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ ఎస్. సత్యనారాయణ:-అధ్యక్షా, ఈరోజు కందిపప్పు ధర పెరగడానికి కూడా అనేక కారణాలున్నాయి. కంది పప్పుకిచ్చే మద్ధతు ధర సరిపోవడం లేదు. అందువల్ల రైతులు కంది పంట

పండించడానికి సుముఖత చూపడం లేదు. ఎందుకంటే కందిపప్పు ధర ఎక్కువగా ఉన్నప్పటికీ సరైన పంట దిగుబడి లేనందున కందికి మద్ధతు ధరను పెంచాల్సిన అవసరమున్నది.

అదే విధంగా కూరగాయలు పండించే రైతులకు కూడా సరైన ప్రోత్సాహం లేదు కనుకనే చాలా మంది రైతులు కూరగాయలు పండించడం లేదు. వీటి ధరలు తగ్గాలంటే రైతులు కూరగాయలు ఎక్కువగా సాగు చేయాల్సిన అవసరమున్నది కనుక వీరికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీ చెరుకు ముత్యం రెడ్డి(దుబ్బాక):- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ధరల పెరుగులదలపై ఈ హౌస్‌లో ప్రకటించడం జరిగింది. ఇప్పుడు మన గౌరవ సభ్యులు చెప్పింది కూడా కరెక్టు . వరి లోని దొడ్డు వంగడాలకు యాభై శాతం దిగుబడి వస్తుంది. సన్న వంగడాలకు కేవలం ఇరవై అయిదు శాతమే దిగుబడి వస్తుంది. వ్యవసాయ మంత్రిగారు ఈ రంగంలో చాలా మేధావి. సన్న ధాన్యానికి ప్రస్తుతం "B" గ్రేడ్ ఉన్నది, "B" గ్రేడ్‌ను తీసి "A" గ్రేడ్‌గా పెట్టి స్పెషల్ గ్రేడ్ ఇచ్చినట్లైతే రైతులు ఎక్కువ పంటను పండించే అవకాశం వుంటుంది. వారు పండించిన పంటను కూడా పౌరసరఫరాల శాఖ కొనుగోలు చేసి ధరలు అదుపులో ఉంచాలి. విజిలెన్స్ విభాగం దాడులు చేయడం ముఖ్యం కాదు. కందికి కనీస మద్ధతు ధర రూ.2000/-లకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.1000/-లు ఇస్తుందన్నారు. ఆ విధంగా పెంచినపుడు పప్పు ధాన్యాలను ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవలసిన అవసరం లేదు. నాకు తెలిసినంత వరకు సెప్టెంబర్ నెలాఖరుకు గూడా పప్పు ధాన్యాలకు సంబంధించిన పంటలు వేస్తే చలి బాగా వుంటుంది కనుక ఎక్కువ పంట పండే అవకాశం వుంటుంది. ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి మన ముఖ్యమంత్రి గారిని, వ్యవసాయశాఖ మంత్రి గారిని అభినందిస్తున్నాను.

ఇక కూరగాయల విషయానికొస్తే రైతులు పండించిన కూరగాయలను రైతు బజార్లకు పంపించే అవకాశం కలిగింది. ఒకటి రెండు రకాల కూరగాయలు తప్ప అన్ని రకాల కూరగాయలు కేజీ రూ.20/-ల లోపే ఉన్నాయి. వ్యవసాయ కూలీల కూలీ పెరగింది. దానితో కూరగాయల ధరలు కూడా కొంత పెరిగాయి. ఇతర అన్ని రకాలైన వస్తువులకు ధరలు పెరగడంతో ప్రజలందరు గగ్గోలు పెడుతున్నారు. ఇవ్వాళ పది, పదిహేను రూపాయల ధర ఉన్న కూరగాయలు లేవని అధ్యక్షుల వారికి నేను మనవి చేస్తున్నాను. దీనికి సంబంధించి అధ్యక్షుల వారికి ఒక లెటర్ కూడా పంపించాను. మన వ్యవసాయ మంత్రిగారు కూరగాయలకు కూడా డెబ్బై శాతం సబ్సిడీతో సీడ్‌ను ఇవ్వడం జరిగింది. అందువల్ల వ్యవసాయ రంగాన్ని బాగా అభివృద్ధి చేస్తే కూరగాయలు కూడా బ్రహ్మాండంగా పండించడానికి వీలవుతుంది. వ్యవసాయ శాఖ మంత్రిగారు ఇచ్చే స్కీమ్స్ హార్టీకల్చర్‌కు మాత్రమే ఎక్కువగా ఇస్తున్నారు కనుక వాటితోబాటు కూరగాయల విత్తనాలకు కూడా మరింత ఎక్కువ సబ్సిడీ ఇవ్వమని నేను చిన్న సలహా ఇస్తున్నాను.

శ్రీ ఎన్.జయప్రకాష్ నారాయణ్:- అధ్యక్షా, మొట్ట మొదటిది పౌర సరఫరా శాఖా మంత్రి గారు వారి ప్రకటనలో ఒక ఆందోళనకరమైన విషయం చెప్పారు. రాష్ట్రంలో గిడ్డంగుల సామర్థ్యం పూర్తిగా నిండిపోయింది, అవి ఖాళీ అయ్యే వరకు కొత్తగా మేం ధాన్యం సేకరించలేమని చెప్పారు. ఇది చాలా ఆందోళనకరమైన అంశం. ఎందుకంటే ఈ సీజన్‌లో మనం ధాన్యాన్ని సేకరించకపోతే, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోలేకపోతే ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది, కాని తగ్గవు. కాబట్టి గిడ్డంగుల సామర్థ్యాన్ని పెంచడానికి గాని లేదా

ఉన్న సరుకును ఖాళీ చేయడానికి గాని ఎంత నిర్దుష్టంగా మీరు ప్రణాళిక చేస్తున్నారు? గిడ్డంగులలో ప్రస్తుతం ఎంత సామర్థ్యమున్నది అనే దానికి చాలా స్పష్టమైన వివరణ కావాలి.

రెండవది గౌరవ సభ్యురాలు శోభా నాగిరెడ్డి గారు చెప్పినట్లుగా ఇవ్వాళ వర్షం పడుతుంది, వర్షం ఇదే విధంగా కొనసాగాలని, ఋతు పవనాలు కనీసం ఆలస్యంగానైనా రావాలని కోరుకుందామన్నారు. కాని, ఒకవేళ ప్రకృతి అనుకూలించకపోతే ఈ సంవత్సరం ముఖ్యంగా పప్పు దినుసులు, సన్న బియ్యం గురించి మరింత గడ్డు సమస్యను ఎదుర్కోబోతున్నాం. అలాంటప్పుడు వాటిని ఇతర రాష్ట్రాల నుండి లేక ప్రపంచం మొత్తం నుండి దిగుమతి చేసుకోవడానికి మీరు ఏం ఏర్పాట్లు చేయబోతున్నారు? అలాగే వ్యవసాయ రంగంలో కనీసం పంట పండినంత మేరకు మనకు ఎక్కడైతే ఆహార ధాన్యాల కొరత వుందో అక్కడ ఉత్పత్తి పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు?

మూడవది నిత్యావసర వస్తువుల చట్టంలో సవరణకు భారత ప్రభుత్వ అనుమతి ప్రత్యేకంగా తీసుకున్నాం. ఆ చట్టంలో కొన్ని అంశాలను వినియోగించడం కోసమన్నారు. మరి నాకైతే అర్థం కాలేదు. భారత ప్రభుత్వం కాంకరెన్స్ ఏ విషయంలో వచ్చింది, నిర్దుష్టంగా ఆ చట్టంలో ఏ రకంగా వినియోగిస్తున్నారు?

నాల్గవది కమోడిటీస్ ట్రేడింగ్ కార్పోరేషన్ పేరుతో లేకపోతే ఇంకొక పేరుతో ఒక ప్రభుత్వ సంస్థ నిరంతరం జాగరూకతతో విదేశాల నుంచి అవసరమైతే దిగుమతి చేసుకుని నిత్యావసర వస్తువుల సరఫరా కోసమని మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేయకపోతే మనం చాలా చిక్కుల్లో పడతాం. మరి అలాంటి సంస్థ ఏర్పాటుకోసం ప్రతిపాదన ఏమైనా వున్నదా?

చివరి అంశం ఇప్పటికి కూడా చాలా చౌక ధరల దుకాణాలలో మన హైదరాబాదు నగరంలోనే కొన్ని చోట్ల అయిదు వేల కార్డులు, కొన్ని చోట్ల పదహారు వందల కార్డులు ఉన్నాయి. కనీసం వాటిని రేషనలైజ్ చేసి ఒక్కొక్క చౌక ధరల దుకాణానికి 700, 800 లకు మించకుండా కార్డులను ఏర్పాటు చేసి నిత్యావసర వస్తువుల పంపిణీ పేదలకు సరిగా అందజేసే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా?

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, ప్రభుత్వం నుంచి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కావాలి, దానికి రూ.500 కోట్ల డిపాజిట్ కావాలన్నారు. రేషన్ షాపుల ద్వారా ఈనాడు నాలుగు వేల కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం, కందిపప్పు, ఆయిల్స్ మొదలైన వాటికి ప్రభుత్వం సబ్సిడీనిచ్చి పేదవారికి సరఫరా చేస్తున్నది. ఇంకా అవసరమైతే మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంకో అయిదు వందల కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చే ఏర్పాటు కూడా చేస్తారు.

కందిపప్పుకు సంబంధించి రాష్ట్రంలో రెండు లక్షల టన్నుల కంది మాత్రమే పండితే, ఇతర రాష్ట్రాల నుంచి విదేశాల నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్థ ద్వారా లక్షా యాభై వేల టన్నులు దిగుమతి చేసుకుని భారత దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్ద యెత్తున చేయని విధంగా మా ప్రభుత్వం చేసింది. అంటే ఇది ఇంటర్‌వెన్షన్ కాదా? అందువల్లనే అదనంగా వెయ్యి రూపాయల అదనపు మద్ధతు ధరను ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. That is also part of intervention. ఇవన్నీ కూడా స్వల్పకాలిక చర్యలు, దీర్ఘకాలిక చర్యలకు

సంబంధించి చేసే కార్యక్రమాలు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంటు ద్వారా కానివ్వండి, ఇరిగేషన్ డిపార్ట్‌మెంటు ద్వారా కానివ్వండి చేయగలిగినంతవరకు చేస్తున్నారు.

అధ్యక్షా, సభ్యులు సన్న బియ్యం, దొడ్డు బియ్యం అనే దాని గురించి మసి పూరి మారేడు కాయ చేస్తున్నారు. నేను కేవలం మూడు రకాలైన సన్న బియ్యం, దొడ్డు బియ్యం, బాస్మతి బియ్యం గురించి మాట్లాడాను. ఈ మూడు రకాల బియ్యాలలో ఒకే రకమైన పోషక విలువలు ఉంటాయి. కాని పాలిషింగ్ విధానంలో ఎంత ఎక్కువ పాలిష్ చేస్తే అంత పోషకాలు లోపిస్తాయనే మాట మాత్రమే చెప్పాను. జపాన్ దేశంలో అయితే పది శాతం, పదిహేను శాతం మాత్రమే పాలిష్ చేస్తారు. మన దేశంలో చేస్తున్న విధంగా ఎక్కువ పాలిష్ జపాన్ దేశంలో చేస్తే అక్కడ రైస్ మిల్లులను సీజ్ చేసి, వారి బ్యాంకు అకౌంటును ఫ్రీజ్ చేసి, వాళ్ల డ్రైవింగ్ లైసెన్సును కూడా రద్దు చేస్తారు.

మ. 1.40

నేను స్పష్టంగా చెప్పాను. హై పాలిష్ అనేది మంచిది కాదు. జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పినాను. దాన్ని ''మసిబూసి మారెడు కాయ చేసి'' సన్న బియ్యం, లావు బియ్యం అని చెప్పి కొంత మంది సభ్యులు మాట్లాడితే, ఏమని చెప్పాలి నేను. వాళ్లు అర్థం పర్థం లేకుండా మాట్లాడుతున్నారు. నేను చెప్పింది వాస్తవం కాకపోతే, you prove it. ఈ విషయం నేను చెప్పింది కాదు. National Institute of Nutrition (నేషనల్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషన్) వాళ్లు సంవత్సరాల తరబడి (years together) రిసెర్చ్ చేసి చెప్పినటువంటి అంశం. మన మందరం కూడా బాధ్యతాయుతమైన పదవుల్లో వున్న వాళ్లం. మేము చెప్పేది ఏమిటి? మీరు ప్రజలకు క్యారీ చేసేదేమిటి? దయచేసి అర్థం చేసుకోవాలి. I said, high polishing is not advisable. Everybody has to take care అని చెప్పాను. నేను ఏమి తప్పు చెప్పలేదు కదా! అధ్యక్షా. దాన్ని ఏదో నేను తప్పు చెప్పినట్టుగా వక్రీకరించి మాట్లాడుతున్నారు. అలా మాట్లాడడం వారికి సభ్యత కాదు, సంస్కారం కాదు.

అధ్యక్షా, వ్యాట్ విషయాన్ని మళ్లీ మాట్లాడుతున్నారు. నేను వ్యాట్ గురించి స్పష్టంగా చెప్పాను. వ్యాట్ వల్లే రూ.400.00 కోట్ల సబ్సిడి కేవలం కందిపప్పుపై ఇచ్చింది ప్రభుత్వం. ఇవాళ రాష్ట్రంలోని పేద విద్యార్థులకు సంబంధించిన హాస్టళ్లల్లో గానీ, యస్.సి., యస్.టి. మరియు ఇతర వెనుకబడిన నిరుపేద ప్రజలకు గానీ నష్టం జరుగకూడదని, వారికి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరలకు పంపిణి చేయాలనేటటు వంటి ఉద్దేశంతో, ఇంత పెద్దయెత్తున కేవలం ఒక్క కందిపప్పుపైననే రూ.400.00 కోట్ల సబ్సిడిని రాష్ట్రం మరియు కేంద్రం కలిపి ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, ఇంకో విషయం విజిలెన్స్ దాడుల గురించి గౌరవ సభ్యులు ప్రస్తావించారు. విజిలెన్స్ దాడుల విషయంలో, గతంలో వున్నదాని కంటే కేవలం నాలుగు మాసాల కాలంలో రూ. 230.00 కోట్ల విలువైనటువంటి సూపర్ ఫైన్ రైస్ (Superfine Rice) కానివ్వండి, దాల్స్ (పప్పు దినుసులు) గానీ సీజ్ చేయడం జరిగింది. అందుకు బాధ్యులైన వారిపై 6 (a) కేసులు పెట్టడం జరిగింది. అందుకనే, 6 (a) కేసులు పెట్టడమే గాకుండా, సెక్షన్ 7 కూడా వున్నది. సెక్షన్ 7ను కూడా ఖచ్చితంగా ఇంప్లిమెంట్ చేసేటటువంటి కార్యక్రమం అమలుజరిపి, ఖచ్చితంగా అందుకు బాధ్యులైన వారిపై అవసరమైతే జైళ్‌కు కూడా పంపేటటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం తప్పకుండా చేస్తుందిని చెప్పి సభకు తెలియజేయడమైనది. ఇంకా అవసరమైతే పి.డి. యాక్ట్‌ను కూడా ప్రభుత్వం ప్రయోగించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఇదే కాకుండా, డా.జయప్రకాష్ నారాయణ్

గారు మాట్లాడినట్టు, కేంద్ర ప్రభుత్వం నుండి ఏమి కావాలని చెప్పి, అధ్యక్షా, రైతు పండించినటువంటి ధాన్యానికి సంబంధించి, సపోర్ట్ ప్రైస్ ఏదైతే ఇస్తున్నామో, మినిమమ్ అంటే నార్మల్‌గా ఆల్ కాస్ట్ లెక్క వేసిన తరువాత, what should be the price అనే దాని క్రింద that should be determined by the Government of India. కాబట్టి ఆ విధంగా ప్రైస్ ఫిక్స్ చేసి, ఆ ప్రైస్‌కు లోబడే వ్యాపారస్థులు అమ్మాలనేదాన్ని మనం ఇంపోజ్ చేయవచ్చు. ఆ విషయం గురించే, we are seeking the permission from the Government of India. ఆ విషయం గురించే కేంద్రానికి లిఖిత పూర్వకంగా వ్రాస్తామని చెప్పడం జరిగింది. దాన్ని కూడా ఇంపోజ్ చేసి, ఈ ధరకంటే ఎక్కువగా ఎవరూ కూడా అమ్మడానికి వీలు లేదనేటటువంటి పద్ధతిలో, we are putting our efforts.

మిస్టర్ స్పీకర్: రైట్, మినిస్టర్ గారు కంక్లూడ్ చేయండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, సభ్యులు ఎక్స్‌పోర్ట్ విషయం ప్రస్తావించారు. ఎక్స్‌పోర్ట్ ఎక్కడ కూడా చేయడం లేదు. ఎక్స్‌పోర్ట్ చేయడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్‌ను గతంలో ఇచ్చేడిది. కానీ లైసెన్స్‌లు క్యాన్సిల్ చేసి, వాటిని రద్దు చేసేటటువంటి కార్యక్రమం జరిగింది. గతంలో ఎక్స్‌పోర్ట్ జరిగేది. ఇప్పుడు ఎక్స్‌పోర్ట్ చేయడం లేదు.

అధ్యక్షా, ఇంకా సభ్యులు, శ్రీ జి. మల్లేష్ గారు అడిగారు, ఏమిటంటే, బ్లాక్ మార్కెటింగ్‌ను కంట్రోల్ చేయాలని చెప్పి, ప్రభుత్వం బ్లాక్ మార్కెటింగ్‌ను కంట్రోల్ చేస్తుంది. హాస్టళ్లకు సంబంధించి వారికి సబ్సిడీ రేట్లకే బియ్యం, పప్పు వగైరా పంపిణీ చేసేటటువంటి ఏర్పాట్లు చేస్తున్నాం. అట్లాగే, కిషన్ రెడ్డి గారు మాట్లాడినట్టు, కిరోసిన్‌కు సంబంధించి మాత్రం, జంటనగరాల్లో, ఇక్కడ ఎక్కడైతే గ్యాస్ సిలెండర్స్ ఇస్తున్నామో, అక్కడ మాత్రం కిరోసిన్ కోటాను తగ్గించడం జరిగింది. ఆ ప్రపోర్షన్‌లో కేంద్ర ప్రభుత్వం కిరోసిన్ కోటాను తగ్గించింది గానీ, మిగితా ఏది కూడా ప్రభుత్వం తగ్గించిందని మేము చెప్పలేదు. రేషన్ కార్డుల జారీ విషయాన్ని కూడా సభ్యులు ప్రస్తావించారు. రేషన్ కార్డ్స్‌ను కూడా తప్పకుండా రేషనలైజేషన్ చేసేటటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తుంది. వారన్నట్టుగా, ఒక రేషన్ షాపుకు ఐదు వందల రేషన్ కార్డ్స్, మరో రేషన్ షాపుకు నాలుగు వేల రేషన్ కార్డ్స్ అనేది గాకుండా, తప్పకుండా, throughout the State, we will streamline the system. We will rationalize the system in a uniform way. Thank you Sir.

MR. SPEAKER : Hon'ble Chief Minister.

DR.Y.S.RAJASEKHARA REDDY: I just want to add one or two points. మంత్రి గారు చెప్పిన విషయాలకు రెండు, మూడు మరో చిన్న విషయాలను కలిపి చెబుతున్నాను.

అధ్యక్షా, మంత్రి గారు చాలా విశదంగా చెప్పారు. మొత్తం మీద, ఈ డిమాండ్ సప్లై పరిస్థితులను బట్టి కొంత ధరలకు సంబంధించిన వెరియేషన్స్ వుంటాయి.

అధ్యక్షా, in spite of many problems, మన రాష్ట్రానికి సంబంధించి, at very reasonable levelsలో మనం బాగానే కంట్రోల్ చేసుకోగల్గుతున్నాం. Impact, మిగిలిన రాష్ట్రాల కంటే, మన రాష్ట్రంలో పరిస్థితులు మెరుగ్గా వున్నాయ్. మిగిలిన రాష్ట్రాల్లో మన రాష్ట్రాని కంటే ధరలు ఎక్కువగా వున్నాయని చెప్పి అనడానికి

ప్రబలమైన ఉదాహరణ ఏమిటంటే, మన రాష్ట్రం నుంచి ఎంతో కొంత ఇతర రాష్ట్రాలకు నిత్యావసర వస్తువుల స్మగ్లింగ్ జరుగుతూ వుంది. ఎంతో కొంత స్మగ్లింగ్ జరుగుతూ వుంది.

అధ్యక్షా, ఇక్కడ ఒక్క విషయం ఆలోచించాలి. ఏమిటంటే, మనకంటే ఇతర రాష్ట్రాల్లో ఎక్కువ ధరలుంటే ఇక్కడి నుండి స్మగ్లింగ్ జరుగుతుందా? లేకపోతే మనకంటే తక్కువ ధరలుంటే ఇక్కడి నుండి స్మగ్లింగ్ జరుగుతుందా? ఒక్కసారి మీరే ఆలోచన చేసుకొండి. నేనేమి దేశంలోని కేరళ రాష్ట్రాన్ని కంపేర్ చేయడం లేదు, వెస్ట్ బెంగాల్‌ను కంపేర్ చేయడం లేదు. ఇది ఎట్లా వుంటుందంటే, రైతుకేమో మంచి ధరలు కావాలి. కానీ కంజూమర్‌కేమో ధరలు తక్కువగా వుండాలి. This is a dichotomy. అందుకే, మనమందరం కూడా రైతుకు, వరి ధాన్యానికి సంబంధించిన గిట్టుబాటు ధరలు బాగాలేవని చెప్పి, గడచిన ఐదు సంవత్సరాల కాలం నుండి ముఖ్యంగా కేంద్రంలో యు.పి.ఏ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, బాగా కష్టపడి, కేంద్రంపై వత్తిడి తెచ్చి, అంతకు ముందు రూ.560/-లు, రూ. 590/-లు వున్న వరి ధాన్యానికి సంబంధించిన మద్ధతు ధరను రూ.900/-లు, రూ.930/-లకు చేసుకోగలిగాం. మనం అందరం ఆ విషయంలో కేంద్రాన్ని చాలాసార్లు అడిగాం. కేంద్ర ప్రభుత్వం was kind enough to do that. దానివల్ల, ఇంతకు ముందు సాధారణంగా అన్ని వర్గాల ప్రజలు తినేటటువంటి కోర్స్ వరి ధాన్యం, బియ్యం, కోర్స్ రైస్ పది, పదకొండు, లేదా పన్నెండు రూపాయలు కిలో బియ్యం వుండేవి. ఇప్పుడు, రూ.560/-లు రూ.590/-లు ఆ ప్రాంతంలో ఎఫ్.సి.ఐ. ప్రొక్యూర్‌మెంట్ రేట్ వున్నప్పుడు, మార్కెట్‌లో అదే రకం కిలో బియ్యం పది నుండి పన్నెండు రూపాయలు వుండేది. ఇవాళ మరి, రూ.930/-లు, రూ.900/-లు అయిన తరువాత కూడా, అదే పది, పన్నెండు రూపాయలకు కిలో బియ్యం వుండాలని చెప్పి అనడం మీనింగ్ లెస్ కదా! ఇవాళ మార్కెట్‌లో కిలో బియ్యం ధర, పద్నాలుగు నుండి పదహారు రూపాయల దాకా వుంది. పద్నాలుగు, పదహారు రూపాయలకు కిలో బియ్యం అయినా కూడా పేద వర్గాల ప్రజలకు ఇబ్బందిగా వుంటుందేమో అని ప్రభుత్వం ఆలోచనచేసి, రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని ఏర్పాటు చేయడంలోని ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అదే. రెండు రూపాయలకు కిలో బియ్యం ఏర్పాటు చేసింది ఆ ప్రిఫర్డ్ వెరైటీస్, ఏ ఇరవై ఐదో, ముప్ఫై రూపాయలకు కిలో బియ్యం. అప్పుడప్పుడు కిలో బియ్యం ధర ముప్ఫై రూపాయలు కూడా పలుకుతుంది. అటువంటి బియ్యం తినేటటువంటి వాళ్లకోసం కాదు, రెండు రూపాయలకు కిలో బియ్యం ఏర్పాటు చేసింది. మామూలుగా నూటికి తొంభై శాతం ప్రజలు కూడా ఈ ముతక బియ్యానికి సంబంధించిన బియ్యమే తింటున్నారు కాబట్టి, కామన్ వెరైటీ కాబట్టి, వాళ్లకోసమనే రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని ఏర్పాటు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి నాలుగువేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతోంది.

(సభలో అధికారపార్టీ సభ్యులచే చప్పట్లు)

సామాన్య మానవుడంటే, ప్రభుత్వానికి ఒక ఆలోచన వుండబట్టే ఈ విధంగా చేస్తున్నదా, లేదా అనేది దయచేసి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. మొత్తం మీద చూస్తే, ఒక వైపు రైతుకు సంబంధించిన ఇంట్రెస్ట్ ప్రొటెక్ట్ చేస్తూ, మరోవైపు కంజూమర్‌కు సంబంధించిన ఇంట్రెస్ట్, సామాన్య ప్రజలకు సంబంధించిన ఇంట్రెస్ట్ అన్నీ కూడా ప్రొటెక్ట్ చేస్తూ, ఇవాళ ఐదేళ్ల క్రితం వున్న పరిస్థితికి, అంటే 2004వ సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో వున్న పరిస్థితికి, ఈ ఐదు సంవత్సరాల్లో వున్నటువంటి పరిస్థితిని చూస్తే, విజిటబుల్స్ ఆల్‌మోస్ట్ ఏమి పెరగలేదు. అధ్యక్షా, నా దగ్గర ఒక స్టేట్‌మెంట్ వుంది. రైతు బజార్, కూకట్‌పల్లిలో 2003వ సంవత్సరానికి సంబంధించిన యావరేజ్ రేట్లు, ఈ నెలకు సంబంధించిన యావరేజ్ రేట్లు లెక్క చూసుకుంటే, టొమెటో గానీ, వంకాయలు గానీ, బెండకాయలు గానీ, మిరపకాయలుగానీ, కాకరకాయలు గానీ, దొండకా

యలు గానీ, వగైరా వాటి ధర ఏ కూరగాయల ధరను చూసుకున్నా కూడా 2003వ సంవత్సరం కంటే కూడా తక్కువగా వున్నాయి. So, by and large, every one has to agree that prices of vegetables are O.K. ధరలు అందుబాటులోనే వున్నాయి. విజిటబుల్స్‌కు సంబంధించి ఎవరికి ఏమి పెద్ద సమస్య లేదు. విజిటబుల్స్‌కు సంబంధించిన కొంత ఏరియా కూడా పెంచే ఏర్పాటు కాన్సియస్‌గా ఎఫర్ట్ చేసినాం. విజిటబుల్‌కు సంబంధించిన సీడ్స్‌లో సబ్సిడిని పెంచినాం. So, vegetables are by and large O.K. బియ్యానికి సంబంధించి, రైతుకు అంతో ఇంతో, రైతుకు almost 50%, 60% మేరకు గిట్టుబాటు ధర, M.S.P. ధర పెంచినా కూడా, మార్కెట్‌లో అంతో ఇంతో, నాలుగైదు రూపాయల రేటు పెరిగినా కూడా, దాన్ని కాంపెన్‌సేట్ చేయడానికి రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని ఇచ్చాం కాబట్టి సమస్యే లేదు.

(అధికారపార్టీ సభ్యులచే చప్పట్లు)

అట్లాగే, పామోలిన్ ఆయిల్ విషయంలో, ఇంతకు ముందు ధరలు పెరిగినప్పుడు కూడా మేము బాగానే కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీని గాని, ఇంకొకటి గానీ చేసి ఏదో ఒక రకంగా పామోలిన్ ఆయిల్‌ను కూడా రిజనబుల్ లెవల్‌లో నలభై, యాభై రూపాయలుగా, ఆ లెవల్‌లో వుండేటట్టు చూసుకుంటున్నాం.

అధ్యక్షా, సమస్యల్లా వచ్చింది కందిలో సమస్య వచ్చింది. కందిపప్పులో సమస్య వచ్చింది కరెక్టె. కందిపప్పు తినే వాళ్లను శెనగపప్పు తినమంటే, మళ్లీ దాని గురించి మాట్లాడితే రకరకాలుగా మాట్లాడతారు. మొన్న కర్నూలు జిల్లాకు సంబంధించిన కొంత మంది రైతులు నా వద్దకు వచ్చారు. వాళ్లు వచ్చి, శెనగ పంటకు సంబంధించిన ధర సరిగ్గా రావడం లేదు, శెనగకు సంబంధించిన ధరను పెంచమని అడిగారు. నేనప్పుడు వాళ్లను అడగాను, ఏమిటంటే, మీరు శెనగ పంటగాకుండా కంది పంటను ఎందుకు పండించరని అంటే, వాళ్లు కంది సమస్య వేరు, శెనగ పంటకు సంబంధించిన సమస్య వేరని అన్నారు. అంటే వాళ్ల ఉద్దేశం, ప్రొడక్టివిటి చాలా తక్కువ. మామూలుగా కంది పంటను వేసేది చేలల్లో.

మ.1.50

కందికి సంబంధించి ప్రొడక్టివిటి చాలా తక్కువ. కంది జనరల్‌గా రెయిన్ ఫెడ్ పొలాల్లో వేస్తారు. జొన్న పంటలో ఇంటర్‌మీడియట్ క్రాపుగా లేకపోతే వేరుశనగలో ఇంటర్‌మీడియట్ క్రాపుగా వేస్తారు. కొన్ని చోట్ల రెండు చాళ్లు కొన్ని చోట్ల మూడు చాళ్లలో వేస్తారు. వట్టి కంది వేసిన చోట కూడా రెండు బస్తాలు కంటే పెద్దగా రాదు ప్రొడక్టవిటి చాలా తక్కువ. కందికి సంబంధించి there is not much of research కందిలో ఇంతవరకు హైబ్రీడ్ రాలేదు. శనగలో వచ్చినట్లు కందిలో కూడా వచ్చి వుండి వుంటే ఈ సమస్య చాలా తక్కువగా వుండేది. అందుకే మేము గడచిన సంవత్సరంలో మద్దతు ధర పెంచే ప్రయత్నం చేశాము. మనకు అవసరమైన కంది మనకు పండదు. మామూలుగా ట్రెడిషనల్‌గా ప్రక్క రాష్ట్రాలు అయిన కర్నాటక, మహారాష్ట్ర నుంచి ఎక్కువ వస్తుంది. ఈసారి అక్కడ కూడా క్రాపు తగ్గింది. ఒక్కటి గమనించండి మిగిలిన అన్ని కూడా రీజనబుల్‌గా బాగానే వున్నాయి. వరల్డ్‌వైడ్ ఫినామినా ఎంతొ కొంత రేట్లు పెరిగాయి, అవి పెరిగినాయి, ఇవి పెరిగినాయి, ఎవరు ఎన్ని మాట్లాడినా కూడా మిగిలిన రాష్ట్రాలతో పోల్చి చూసినా కూడా we are reasonably O.K. ఒక్క కంది మటుకే ఎబ్‌నార్మల్‌గా రేట్లు పెరిగాయి. కందిలో కూడా మిగిలిన రాష్ట్రాల కంటే మనం తక్కువ గానే వున్నాము. కందికి సంబంధించి కనీసం ఫ్యూచర్లో అయినా కూడా స్ట్రాంగ్ మెజర్సు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఏమేమి చేస్తున్నాము అంటే ఈ సారి సెప్టెంబరు 15, అక్టోబర్ ఫస్టు నుంచి వచ్చే రబీ

క్రాపులో బావుల క్రింద లేకపోతే ఇరిగేటెడ్ పొలాల్లో కూడా కందిని ప్రోత్సహించి దానికి ప్రత్యేకమైన ప్రయత్నం చేస్తున్నాము. దానికి కావలసిన సీడ్సు ప్రొక్యూర్ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం కందికి సంబంధించి ఎంఎస్‌పి కేవలం రెండు వేల రూపాయలు ఇస్తుంది. మేము మూడు మాసాల క్రితమే ఈ ఖరీఫ్ కోసం వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని అన్నాము. ఈ వెయ్యి రూపాయలు చాలటం లేదని చెప్పి అనుకొని 1500 రూపాయలు I am right now announcing an MSP of 3,500 రూపాయలు Including Rs.2000 of Government of India దానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఇంకా 1500 పెంచి 3,500 రూపాయలు ఎంఎస్‌పి ఇచ్చేటట్లు చేస్తున్నాము. అట్లా ఇచ్చి and rainfed కాకుండా ఇది under irrigation facilities మామూలుగా వచ్చే 200 కెజిలు ఒక ఎకరానికి కాకుండా 400, 500 కెజిలు కూడా రావడానికి అవకాశం బాగా వుంటుంది. దాదాపు 2.5 లక్షల హెక్టార్లలో ప్రత్యేకంగా పంట పండించడానికి ఏర్పాటు చేస్తున్నాము. అగ్రికల్చర్ దానికి సంబంధించి.. Agriculture Ministry is seriously contemplating. అసిస్టెంటు డైరక్టర్సు, అగ్రికల్చర్, మీటింగ్ కూడా ఆర్గనైజ్ చేసుకుంటున్నారు. వచ్చే మాసంలో additional crop జనరల్‌గా జొన్నలో వేసే క్రాపుకు అంతా కంది వేసుకోవచ్చు , అది కూడా తక్కువే వీలువున్నంతవరకు వస్తుంది. కాని ఖరీఫ్ మీద ఎక్కువ నమ్మకం పెట్టుకోకుండా మేము రబీకి కూడా చాలా పెద్దఎత్తున 2.5 లక్షల హెక్టార్లలో అదనంగా వేయించే ప్రయత్నాలు చేస్తున్నాము. మద్దతు ధర కూడా బాగా పెంచే ఏర్పాటు చేశాము. This is only a transitory period అప్పుడప్పుడు చిన్నచిన్న ప్రాబ్లమ్స్ వస్తాయి. మీ ప్రక్కనే మదనపల్లిలో టమోటోస్ రోడ్ల మీద పోసిన రోజులను చూశాము. కాని అదే టమోట ఇంకోసారి అయితే 10,15, 25,30 రూపాయలకు అమ్మిన పరిస్థితి చూశాము. దీనికి అంతా సమస్య ఏమంటే దురదృష్టవశాత్తు మన దేశంలో కోల్డు స్టోరేజి మార్కెట్ సిస్టమ్స్ చాలా తక్కువగా వున్నాయి. ప్రతి రోజు మెయిన్ మార్కెట్‌లో మధ్యదళారి ఆ రోజు ఇది ఇంత రేటు అంటే, అంతే రేటు Unless టమోటో లాంటివి కూడా కోల్డు స్టోరేజిలో పెట్టుకొని 15 రోజులకో నెల రోజులకో అమ్ముకొనే పరిస్థితులు వుంటే తప్ప ఓవర్‌నైట్ ఛేంజెస్ కావు. దీని గురించి గవర్నమెంటు ఆఫ్ ఇండియా కూడా బాగా కోల్డు స్టోరేజి చైన్సు పెంచాలని ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లు అంతా సబ్సిడీలు ఇస్తున్నారు. నిజానికి పోయిన సంవత్సరం ఎకనమిక్ స్లోడౌన్ కాకుండా అదే విధంగా మంచి ఎకనమిక్ బ్యాలెన్స్ వుంటే ఎకనమిక్‌గా చాలా ముందుకుపోయేది. 9 శాతం, 10 శాతం ఉన్న ఎకనమిక్ గ్రోత్ అల్లా దురదృష్టవశాత్తు 5 శాతం,6 శాతానికి వచ్చింది. లాస్టు ఇయర్‌లో ఇంకా సమస్యలు వస్తూనే వుంటాయి. We have got to sit together and put our heads together and try to overcome it. ఈ రాష్ట్రంలో ఒక్క కందికి సంబంధించి సమస్య మేజర్‌గా వుంది. We are trying to overcome that. I only request all the Members to understand us.

MR. SPEAKER: Now, the Statement by Hon'ble Chief Minster.

డా. వై.యస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నిన్నటికి క్యాబినెట్‌కు సంబంధించిన డెసిషన్సు అసెంబ్లీ సమావేశంలో వుంది కాబట్టి మేము బయట మాట్లాడడానికి వీలులేదు. అధికారులకు కూడా బాగా మెసేజి కమ్యునికేట్ కావాలంటే అసెంబ్లీలో స్టేట్‌మెంటు చేయడమే కరెక్టు అనే ఉద్దేశ్యంతో We request all the Members to understand us. మామూలుగా అయితే కరువుకు సంబంధించిన సమస్య డిస్‌కషన్ అప్పుడు రిప్లయి చెప్పే వాళ్లం కాని Earlier the message goes across the state especially to the officials అనే ఉద్దేశ్యంతో స్టేట్‌మెంటు ఇవ్వడం జరిగింది. నిన్నటి క్యాబినెట్‌లో చాలా విస్తృతంగా మాట్లాడడం జరిగింది. కొంతమంది క్రిటిసైజ్ ఏమి చేస్తున్నారు అంటే కరువుకు సంబంధించి ఎందుకు మీరు ఇంకా డిక్లేర్ చేయకుండా వున్నారు? ఎందుకు లేట్ చేస్తున్నారు అన్నారు. కరువుకు సంబంధించి డిక్లేర్ చేయాలని

ఆలోచన మేము  జులై నెల చివర నుంచి ఆలోచన చేశాము.   యాక్చువల్‌గా నాదగ్గర జరిగిన రెవ్యూలోనే ఆలోచన . కరువు చాలా మండలాలలో డిక్లేర్ చేద్దామని అనుకున్నాము. కాని ఒకే ఒక కారణంతో డిక్లరేషన్ పోస్టుపోను  చేసుకున్నాము. కారణం ఏమంటే బ్యాంకర్సు రైతులకు ఇచ్చే పంట  రుణాలు క్రాపు వేసిన తరువాత ఇస్తారు. కాని ఈ సారి వర్షాలు తక్కువగా ఉండడంవల్ల  సోయింగ్ చాలా తక్కువ జరగడంవల్ల క్రాపు వేయడం కూడా తక్కువ జరిగింది. కాబట్టి రైతులకు బ్యాంకర్సు ఇచ్చే రుణాలు కూడా తక్కువగానే వున్నాయి. కాబట్టి అగష్టు ఎండింగ్ దాకా చూసి అగష్టు మిడిల్‌లో తప్పనిసరిగా వర్షాలు పడతాయని నమ్మకం మాకు బాగానే వుంది.  జనరల్‌గా  ఈ సెంకడ్ స్పెల్ ఎప్పుడు కూడా అగష్టులో బాగుంటాయి.  ఫష్టు స్పెల్ జూన్, జులైలో వుంటాయి. సెకండ్ స్పెల్ అగష్టు, సెప్టెంబరులో వుంటాయి.   కాబట్టి అగష్టులో తప్పకుండా సౌత్ ఈస్టు మాన్‌సూన్ సెకండ్ స్పెల్ అయినా  బాగా వస్తుందనే నమ్మకంతో అగష్టు ఎండింగ్ వరకు చూసి అగష్టు ఎండింగ్‌లో పరిస్థితిని గమనించి ఆ రోజు డిక్లేర్ చేయవలసిన పరిస్థితి ఎలావుంటుందో ఆ రోజు చేద్దాము.  కాని ఇంత లోపల కరువు కోసం ఏమేమి చేయాలో ప్రతి పని చేస్తున్నాము.   ఏ ఒక్కటి కూడా తక్కువ చేయలేదు. కంటెన్‌జెన్సీ ప్లాన్‌కు  సంబంధించి ఆల్టర్‌నేటివ్ సీడ్‌కు సంబంధించి పూర్తి స్థాయి కార్యక్రమాలు చేస్తున్నాము. మంచినీటికి సంబంధించి ఏవైతే పనులు చేయాలనో అన్ని చేస్తున్నాము. ఒకటి రెగ్యులర్‌గా కరువు అనేది డిక్లేర్ చేయలేదు తప్ప మిగిలిన అన్నీ  కరువు వస్తే ఏమేమి చేస్తారో అట్లా  ప్రతిది చేస్తున్నాము.  నిన్న ఒకటి, రెండు టి.వి. చానల్సు కరువుకు సంబంధించి డిస్‌కషన్ వస్తావుంటే ఒక ప్రతిపక్షపార్టీకి సంబంధించిన సభ్యుడు ఇది చేసి వుంటే బాగుండేది, మీరు ఆల్టర్‌నేటివ్ ప్లానింగ్ సరిగా లేదని అన్నారు.  కాని ఆల్టర్‌నేటివ్ ప్లాన్ ఏమి మేము తక్కువ చేశాము,అంటే ఎవరు చెప్పలేకున్నారు. EVERYTHING  చేస్తున్నాము కాబట్టి దానికి అనవసరంగా ఏ ఒక్కరు కూడా ఇబ్బంది పడకండి. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, ఈ రాష్ట్రంలోఅధికారంలో వున్న మంత్రులకు కాని మీకు అందరికి కూడా బేసిక్‌గా our background itself is farming. వ్యవసాయానికి సంబంధించి కరువు వస్తే ఎట్లా వుండాలి కరువు ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లం మేము. కరువు వస్తే ఆయా ప్రాంతాలల్లో ఏమేమి చేయాలనేది హరీశ్వరరావు దగ్గర నేర్చుకోవలసిన పరిస్థితి నాకు అయితే లేదు అనుకుంటా?

మ.2.00

అధ్యక్షా, నిన్న క్యాబినెట్‌లో రెగ్యులర్ ఎజెండా కంటే ముందు కరువు గురించి డిస్కషన్ చేశాం. దాదాపు గంటన్నర సేపు కరువు మీద డిస్‌కస్ చేశాం.  అల్టిమేట్‌గా అందరు సభ్యులు  కూడా దీని మీద ఒప్పుకుంటారు.  ఈవాళ రైతులకు సంబంధించిన సమస్యలు వున్నాయి.  మంచినీటికి సంబంధించిన సమస్యలు వున్నాయి.  గాని, దాదాపు ఎక్కడ కూడా రైతు కూలీలకు సంబంధించిన సమస్యలు లేవు.  దానికి ముఖ్యమైన కారణం జాతీయ ఉపాధి హామీ పథకం.  దాని మీద డబ్బు ఖర్చు పెట్టడమే కాదు.  ఆ డబ్బు ఎలాగు ఖర్చుపెడుతున్నాము?   ఎంత పారదర్శకంగా ఖర్చు పెడుతున్నాము?  ఎంత ఎఫిషియంట్‌గా ఆ కార్యక్రమము నడుస్తున్నదనే విషయాన్ని కూడా ఇంకా డిటేల్డ్‌గా మాట్లాడుకుందాం.   ఇంకా ఎఫిషియంట్‌గా ఎట్లా చేయాలని డిటేల్డ్‌గా నిన్న చాలా మార్గదర్శకాలు క్యాబినెట్‌లో డిస్‌కస్ చేసుకోవడం జరిగింది.  ఇది ఆఫీసర్లకు లేకపోతే across the state పోయే విషయంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి.  కాబట్టి నేను బయట మాట్లాడడం కంటే మీ ద్వారా అసెంబ్లీలో మాట్లాడుదామనే ఉద్యేశంతో మిమ్మల్ని పర్మిషన్ అడిగి ఈ స్టేట్‌మెంట్ చేయడానికి అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ స్టేట్‌మెంట్ చేయడానికి నాకు అవకాశం ఇవ్వమని కోరుతున్నాను.

## వివరణ

## (రాష్ట్రంలో ప్రతికూల రుతుపవనాల పరిస్థితిపై గౌ.ముఖ్యమంత్రిగారి వివరణ)

రాష్ట్రంలో వార్షిక సాధారణ వర్షపాతం 940 మి.మీ. దీనిలో 624 మి.మీ. (66 శాతం ) నైరుతి రుతుపవనాల వల్ల (జూన్ – సెప్టెంబరు ) కురుస్తుంది. 224 మి.మీ. (24 శాతం ) ఈశాన్య రుతుపవనాల వల్ల (అక్టోబరు – డిసెంబరు ) కురుస్తుంది. మిగిలిన 10 శాతం వర్షం ఇతర నెలలలో కురుస్తుంది. ప్రస్తుత నైరుతి రుతు పవనాల కాలంలో సాధారణ వర్షపాతం 352.8 మి.మీ. కాగా 10-08-2009 నాటికి రాష్ట్రంలో 155.8 మి.మీ. ల సగటు వర్షపాతం నమోదయింది. లోటు వర్షపాతం 56 శాతం.

2009 ఆగస్టు 10వ తేదీ నాటికి నమోదైన వర్షపాతం, సాధారణ వర్షపాతం కంటే తగ్గిన వర్షపాత శాతం ఆధారంగా జిల్లా / మండలాలలో నమోదయిన వర్షపాతాన్ని సాధారణం, లోటు, అత్యల్పంగా వర్గీకరించడమయింది. ఆ విధంగా (2) రెండు ఉత్తర కోస్తా జిల్లాలు అంటే శ్రీకాకుళం, విజయనగరం లో సాధారణ వర్షపాతం నమోదయినది. 11 జిల్లాలు అంటే విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్ లో లోటు వర్షపాతం (సాధారణ వర్షపాతంలో – 20 నుండి – 59 శాతం వరకు ), 10 జిల్లాలు అంటే కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఎస్‌పిఎస్ నెల్లూరు, హైదరాబాదు, మెదక్, వరంగల్, ఖమ్మం, నల్గొండ కడప జిల్లాలో అత్యల్ప వర్షపాతం (సాధారణ వర్షపాతంలో – 60 నుండి – 99 శాతం వరకు ) నమోదయింది.

అదేవిధంగా, రాష్ట్రంలో 1128 మండలాలకు గాను 573 మండలాలలో (50.8 శాతం) అత్యల్ప వర్షపాతం, 455 మండలాలలో (40.3 శాతం ) లోటు వర్షపాతం నమోదయింది. 100 మండలాలలో (8.9 శాతం ) సాధారణ, అధిక వర్షపాతం నమోదయింది.

రాష్ట్రంలో ఖరీఫ్ కాలంలో సాధారణ వ్యవసాయ పంటలు వేసే విస్తీర్ణం 79.07 లక్షల హెక్టార్లుగా వుంది. 2009,ఆగష్టు 6వ తేదీ నాటికి, 38.06 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు వేయడమయింది. ఇది సాధారణ పంటలు వేసే విస్తీర్ణంలో 48 శాతం మాత్రమే.

ప్రతికూల రుతుపవనాల పరిస్థితులను దృష్టిలో వుంచుకొని 15-08-2009 తేది నాటికి వర్షాలు పడనట్లయితే, 3.71 లక్షల క్వింటాళ్ల విత్తనాన్ని సరఫరా చేయడానికి, వ్యవసాయ శాఖ ఒక అగంతుక ప్రణాళికను రూపొందించింది. వివిధ పంటలు అంటే మొక్కజొన్న, జొన్న, ఆముదం, ప్రొద్దుతిరుగుడు లేదా కందులు వంటి పంటలను 10.93 లక్షల హెక్టార్లు విస్తీర్ణంలో వర్తింప చేయాలని ఈ ప్రణాళికలో ఉద్దేశించడమైంది. అగంతుక ప్రణాళిక క్రింద ఇప్పటికే 1.12 లక్షల క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో వుంచడమైంది.

మొదట, ప్రత్యామ్నాయ పంటల కోసం అగంతుక ప్రణాళికల నిమిత్తం వ్యవసాయ శాఖకు రు.35.00 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమవుతున్నది. విత్తన సబ్సిడీ కోసం రాష్ట్రీయ కృషి విజ్ఞాన యోజన నుండి రు. 93.00 కోట్ల మొత్తాన్ని విడుదల చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

2009, ఖరీఫ్ కోసం సాగు నీటి సౌకర్యాల హామీ క్రింద కాయగూరల కోసం 50,000 హెక్టార్ల విస్తీర్ణానికి వర్తించే విధంగా, రు.10.87 కోట్ల కేటాయింపుతో ఒక అగంతుక ప్రణాళికను రూపొందించడమయింది.

సాగునీటి సౌకర్యాల క్రింద, కాయగూరల సాగును చేపట్టడం కోసం రు.5.00 కోట్ల మొత్తాన్ని ఉద్యానవన శాఖకు విడుదల చేయడమవుతున్నది. ఆర్‌కెవిపై నుండి కూరగాయల విత్తనాల సబ్సిడీ కోసం 10.88 కోట్లను విడుదల చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్రంలో ఇదే పరిస్థితులు కొనసాగినట్లైతే, రాబోవు 3 నెలల్లో పశుగ్రాస అవసరాలో 50 శాతం కొరత వుండవచ్చు. పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, పశుగ్రాస విత్తనం, సరఫరాకు ఆరోగ్య పరిరక్షణకు రు. 795.00 లక్షల మొత్తంతో అగంతుక ప్రణాళికను పశు సంవర్థక శాఖ రూపొందించింది.

కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, మెదక్, నల్గొండ, వరంగల్, గుంటూరు, ప్రకాశం, ఎస్‌పిఎస్ నెల్లూరు జిల్లాలో పశువుల క్యాంప్‌లు, పశుగ్రాస విత్తన సరఫరా కోసం, వ్యూహరచనను రూపొందించడం కోసం రు.3.50 కోట్ల మొత్తాన్ని పశు సంవర్థక శాఖకు విడుదల చేయడమవుతున్నది.

తీవ్రమైన త్రాగునీటి కొరత ఉన్నట్లు గుర్తించిన జనావాసాలకు సమీపంలోని వనరుల నుండి నీటిని పంపు చేయడం లేదా రవాణా చేయడం ద్వారా మంచి నీటి కొరతను తీర్చడమయింది. ఈ సీజనులో 6,28,594 మంది జనాభాకు నీటిని అందిస్తూ 22 జిల్లాలకు వర్తింపు చేస్తూ, 588 జనావాసాలకు నీటి రవాణాను చేపట్టడమయింది.

అవసరమైన చోట సమీపంలో వున్న ప్రయివేటు వనరులను అద్దెకు తీసుకోవడమవుతున్నది. ఆ విధంగా 9,38,374 మంది జనాభాకు నీటిని అందిస్తూ, రాష్ట్రంలోని 768 జనావాసాలకు వర్తింపు చేయడానికి 832 ప్రైవేటు వనరులను అద్దెకు తీసుకోవడమయింది. అంతేకాకుండా బోరుబావుల ఫ్లషింగ్, చేతి పంపులకు మరమత్తులను, పథకాలు / చేతి పంపులకు మరమత్తులను చేపట్టడమవుతున్నది.

త్రాగునీటిని సమకూర్చడానికి మాత్రమే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి క్రింద అధిక మొత్తాలను ఉపయోగించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలను జారీ చేయడమయింది.

వేసవి కాలంలో రు.15.50 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది. ఈ పరిస్థితిని తట్టుకోవడానికి ఆర్‌డబ్ల్యుఎస్ ఇఎన్‌సి కి రు.10.00 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

ప్రస్తుతం 121 యుఎల్‌బి లో 42,806 బోరుబావులు వున్నాయి. ఇందులో 33.509 యుఎల్‌బి లు పనిచేస్తున్నాయి. 88 యుఎల్‌బిలలోని నీరు సరఫరా చేయని, నీరు సరిగా అందని ప్రాంతాలకు నీటిని రవాణా చేయడం కోసం రోజుకి 3,998 ట్రిప్పుల చొప్పున ప్రతిరోజూ 643 ట్యాంకర్లను వినియోగించడమవుతున్నది. రాష్ట్రంలో ఉన్న అనావృష్టి పరిస్థితుల వల్ల ముఖ్యంగా భూగర్భ జలాలపై ఆధారపడి వున్న 12 పట్టణాలు, సాధారణ నీటి సరఫరాను నిర్వహించడంలో సమస్యలను ఎదుర్కొనవచ్చును.

నీటిని రవాణా చేయడం, కొత్త బోరుబావులను అద్దెకు తీసుకోవడం, ప్రస్తుతమున్న బోరు బావులను మరింత లోతుకు త్రవ్వడం / మరమత్తులు చేయడం ద్వారా మంచి నీటిని సరఫరా చేయడానికి గాను ఇఎన్‌సి (పిహెచ్ ) కి రు.13.12 కోట్లను విడుదల చేయడమవుతున్నది. ఈ కార్యక్రమం కోసం మరో రు.10.00 కోట్ల మొత్తాని విడుదల చేయడమవుతున్నది.

మ.2.10

విద్యుత్ ఉత్పత్తిలో లోటును కొంతమేరకు తగ్గించడానికి వీలుగా సెంట్రల్ జనరేషన్ స్టేషన్ల నుండి కేటాయించిన కోటా నుండి 24 గంటలూ 500 మెగావాట్ల విద్యుత్‌ను సరఫరా చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

అధ్యక్షా, వేతన ఉపాధి కల్పన చాలా ముఖ్యమైన అంశం. వేతన ఉపాధి కల్పన అనేది ముఖ్యమైన కరవు ఉపశమన చర్య. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద గ్రామీణ ప్రాంతాలలోని వేతన కూలీలందరికీ వేతన ఉపాధిని కల్పించడానికి ప్రభుత్వం పూర్తిగా సన్నద్ధమయి ఉంది. ఈ తేదీ నాటికి ఎన్‌ఆర్ఇజీఎస్ క్రింద సుమారు 50 లక్షల మంది కూలీలు వర్కు సైటులో పనిచేస్తున్నారు. ప్రతికూల ఋతు పరిస్థితులు ఇదే విధంగా కొనసాగినట్లయితే, కూలీల సంఖ్య 60 నుంచి 75 లక్షలకు పెరగవచ్చని అంచనా వేయడమయింది. రూ. 2000 కోట్ల అదనపు మొత్తాన్ని సమకూర్చవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ సంవత్సరం బడ్జెట్‌లో 4,800 కోట్ల రూపాయలను దీనికై కేటాయించాం. కరవు కారణంగా రూ. 2000 కోట్లను అదనంగా పెట్టుకున్నాం. ఎన్‌ఆర్ఇజీఎస్ క్రింద మొత్తం 6,800 కోట్ల రూపాయలకు తగ్గకుండా ఖర్చు పెట్టాలనే ప్రయత్నం చేస్తున్నాం. దీనివల్ల, ఎన్‌ఆర్ఇజీఎస్ క్రింద సమర్థవంతంగా కరవును తట్టుకోవడానికి, అలాగే కరవును తగ్గించడానికి వీలవుతుంది. ఇందువల్ల ఎన్‌ఆర్ఇజీఎస్ క్రింద భారీ స్థాయిలో వ్యయం మరింతగా పెరుగుతుంది. పెరిగిన ఈ పనిభారాన్ని అధిగమించడానికి, దుర్వినియోగానికి అవకాశం లేకుండా పారదర్శక విధానంలో ఎన్‌ఆర్ఇజీఎస్ అమలు అయ్యేలా చూడడానికి ప్రభుత్వం అమలు ఏర్పాట్లను రూపొందించింది. అమలు ఏర్పాట్లలో ఎన్‌ఆర్ఇజీఎస్ అమలులో సాంకేతిక పర్యవేక్షక మద్దతును సమకూర్చడానికి రెవిన్యూ శాఖ, చిన్న తరహా సాగునీటి శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, పి.ఆర్.ఇంజనీరింగ్ శాఖ, చిన్నతరహా సాగునీటి శాఖ, వ్యవసాయ శాఖ వంటి వివిధ శాఖల ఫంక్షనరీల సేవలను వినియోగించుకోవడానికి జిల్లా కలెక్టర్లకు అధికారం ఇవ్వడం చేరి వున్నాయి. రెవిన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ప్రతిరోజూ మస్టర్ రోళ్లను తనిఖీ చేయడానికి ఏర్పాట్లను చేయడమవుతున్నది. ఎన్‌ఆర్ఇజీఎస్ క్రింద కొనసాగుతున్న పనులను చిన్నతరహా సాగునీరు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు చెక్ మెజర్‌మెంటు కోసం క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం చేస్తున్నప్పుడు, రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లోనే సంవత్సరానికి దాదాపు 7,000 కోట్ల రూపాయలకు ప్రోగ్రామ్ చేయడానికి కావలసినంత స్టాఫ్, కావలసినంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వారికి లేదు. కాబట్టి, కావలసిన డిపార్ట్‌మెంట్ల నుండి లివరేజ్ చేసుకొని కలెక్టర్లు సినర్‌జైజ్ చేసుకొని, మొత్తం మీద ఈ స్కీములో ఎక్కడా కూడా చిన్న పొరపాటు కూడా జరగకూడదని మా ఉద్దేశ్యం. గౌరవ సభ్యులను నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. This is a very very important programme for the drought. చాలా పేదవారికి చెందవలసిన డబ్బు ఇది. పేదవారి ఆకలి తీర్చే ప్రోగ్రామ్ ఇది. ఎంత కరవు వచ్చినా కూడా అందరూ కావలసినంత ఎంప్లాయ్‌మెంట్ పొందేట్లు, అందరూ రెండు పూటలు కాకుండా మూడు పూటలూ కడుపు నిండా భోజనం చేసేట్లు, ప్రతి ఒక్కరూ గంజి తాగే అవసరం లేకుండా ఉండేట్లు....

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరుస్తూ, సూప్ గురించి చెప్పమన్నారు)

రోడ్ల మీద సూప్‌లు తాగే అవసరం లేకుండా ఉండేట్లు, ప్రతి ఒక్కరికి కూడా, ప్రతి జిల్లాలో రెండు, మూడు లక్షల మంది లేబర్ పనిచేస్తున్నారంటే, వారికి సంబంధించిన ఒక్క రూపాయి అయినా అన్యాక్రాంతమైతే, వారి పేరు చెప్పి బ్రోకర్లు కాని, కాంట్రాక్టర్లు కాని తీసుకొని పోతే అది క్షమించరాని నేరం. మనకు తెలిసి ఏ ఒక్కరి వల్ల అయినా, ఏ ఒక్క చిన్న పొరపాటు జరిగిందని మన దృష్టికి వచ్చినా, తప్పు చేసిన వాడిని పాపం అని వదిలేస్తే మనం పేదవారికి పాపం చేసిన వాళ్లమవుతామని ప్రతి ఒక్క సభ్యుడు కూడా ఈ కార్యక్రమంలో చాలా సీరియస్‌గా పాలుపంచుకోండి. అసెంబ్లీ అయిన వెనువెంటనే, శని, ఆదివారాల్లో కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొనండి. ఏ మాత్రం ఆలస్యం లేకుండా, ఈ కార్యక్రమంలో ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా, చేతనైన సహాయం చేయమని, ప్రతి సభ్యుని నేను కోరుతున్నాను.

ఆర్‌డిఓ లు తపాలా శాఖలతో సన్నిహిత సమన్వయంతో తపాలా కార్యాలయాల ద్వారా వేతనాల చెల్లింపులను నిశితంగా పర్యవేక్షిస్తారు. కొన్ని చోట్ల పోస్టాఫీసుల్లో చేరటం కాని, డిస్బర్స్‌మెంట్ కూడా ఆలస్యమవుతోంది. అందుకు ఆర్‌డిఓలను ప్రత్యేకంగా ................ నిన్న మా క్యాబినెట్‌లోనే గౌరవ మంత్రిగారు ఇక్కడ లేట్ అవుతోంది కదా, డైరెక్ట్‌గా పేమెంట్ చేసే ఏర్పాటు ఏమైనా చేస్తారా అంటే, పనికి ఆహార పథకంలో జరిగిన తప్పులు ఇక్కడ జరగకూడదనే ఉద్దేశ్యంతో నేను వెంటనే వద్దు అన్నాను............ ఆర్‌డిఓలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, పోస్టాఫీసుల ద్వారా లేబర్‌కు వారి వారి అకౌంట్లకు నేరుగా చేరేట్లుగా జాగ్రత్తలు తీసుకుందామని చెప్పాను. అధ్యక్షా, ఒక్కొక్కసారి మంచి చేయాలనుకొని అందులో తప్పులు కూడా చేస్తాం. అటువంటి తప్పులు జరగకుండా చూడాలనేదే నా ఆలోచన.

ఎన్‌ఆర్‌ఇజిఎస్ అమలులో ప్రమేయం వున్న అధికారులందరూ ప్రత్యేకించి ఎండిఓ లు, ఎంఆర్‌ఓ లు, మండల ప్రధాన కార్యస్థానంలోనే వుండి, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి క్రమం తప్పకుండా గ్రామ సందర్శనలను చేపట్టవలసిన ఆవశ్యకత వుంది. కరవు ఉపశమన చర్యలను పర్యవేక్షించడానికి ప్రతి మండలం కోసం కరవు సహాయక ప్రత్యేక అధికారిగా జిల్లా స్థాయి అధికారిని జిల్లా కలెక్టరు నియమిస్తారు. జిల్లా స్థాయి అధికారులను ఒక్కొక్క మండలానికి, ఒక్కొక్క ఇన్‌ఛార్జిని పెట్టి ఆయా మండలాలకు కావలసిన అధికారులను, ఆయా కార్యక్రమాలలో భాగస్వాములను చేసి, ప్రతి రోజూ మస్టర్ రోల్ చెక్ చేయాలి. గవర్నమెంట్ పర్మినెంట్ ఎంప్లాయికి మస్టర్ రోల్ చెక్ చేసే కార్యక్రమం పెడితే ఎక్కడా కూడా తప్పులు జరగకుండా ఉంటాయనేదే మా ఉద్దేశ్యం.

జిల్లా ప్రధాన కార్యస్థానాలలో కంట్రోలు రూమ్‌లను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నది. వర్షాభావ పరిస్థితుల వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలను నివారించడానికి అవసరమయిన అన్ని చర్యలను చేపడుతున్నది.

Mr Speaker : Matters under rule 344 are postponed.. The House is adjourned to meet again tomorrow at 08.30 AM.

(The House then adjourned at 2.18 PM to meet again at 08.30 AM on wednesday, the $12^{th}$ August, 2009)